ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ : fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA,HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

21-6-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 141 పేజీలు : 10+4 వెల : 6.50



కాంగ్రెస్‌లో వైఎస్సార్ తెలంగాణ పార్టీ విలీనం? 3లో
ఎపి పిసిసి చీఫ్‌గా వైఎస్ షర్మిల?

మార్గదర్శిలో అక్రమాలు నిజమే
ఎపి సిఐడి అదనపు డిజి 6లో




మంగళవారం పూరీ జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న లక్షలాది భక్తజనం

## వైభవంగా పూరీజగన్నాథ రథయాత్ర

10 లక్షల మంది భక్తులు రాక 5లో

# అమెరికా పర్యటనకు ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జూన్20:** నాలుగు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ మంగళవారం ఉదయం ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో వెళ్లారు. ప్రధాని బుధవారం నుంచి అమెరికాలో అధికారిక పర్యటన చేయనున్నారు. ఈ పర్యటన ఇండో, అమెరికా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు దోహదపడుతుందని ప్రధాని తెలిపారు. ఈ పర్యటనలో మోడీ తీరిక లేకుండా గడపనున్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో భేటీ కానున్నారు. ఈ నాలుగు రోజుల పర్యటనలో ట్విటర్ అధినేత ఎలాన్‌మస్క్ సహా దాదాపు రెండు డజన్ల మందితో సమావేశం కానున్నారు. అమెరికా పర్యటనలో భాగంగా తొలుత మోడీ న్యూయార్క్ నగరంలో పర్యటించనున్నారు. 21 బుధవారం ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ యోగా వేడుకల్లో ప్రధాని పాలొననున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించాలన్న భారత ప్రతిపాదనకు ఆమోదం లభించిన చోట యోగా వేడుకల్లో పాల్గొనే అవకాశం రావడం సంతోషంగా ఉందని మోడీ వెల్లడించారు. న్యూయార్క్ తర్వాత నేరుగా ప్రధాని వాషింగ్టన్ వెళ్లనున్నారు. వాణిజ్యం, ≫2

నేడు యుఎన్ అంతర్జాతీయ యోగా వేడుకల్లో పాల్గొననున్న ప్రధాని.. తర్వాత అధ్యక్షుడు బైడెన్‌తో భేటీ

అమెరికా కాంగ్రెస్, ఉభయసభల్లో ప్రసంగం



మంగళవారం అమెరికా వెళ్లిన ప్రధాని మోడీ

## నేడు ఆధ్యాత్మిక దినోత్సవం

**కొత్తగా 2,043 దేవాలయాలకు ధూప దీప నైవేద్యం పథకం అమలుకు శ్రీకారం**

**హైదరాబాద్, జూన్ 20 ప్రభాతవార్త:** రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆలయాల్లో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. మామిడి తోరణాలు, పూలు, విద్యుత్ దీపాలతో ఆలయాలకు అలంకరించడంతో పాటు వేద పారాయణ, అభిషేకాలు, హోమాలు, హరికథలు, కవి సమ్మెళనం,సత్కారాలు,శాస్త్రీయసంగీతం- నృత్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కొత్తగా 2043 ఆలయాలకు దూపదీప నైవేద్య పథకం అమలుకు శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3645 దేవాలయాలకు ఈ పథకం వర్తిస్తుండగా కొత్త వాటితో కలుపుకుని మొత్తం 6661 దేవాలయాలకు దూప దీప నైవేద్య అర్చకుల వేతనాలను రూ.6000 నుంచి రూ.10,000లకు పెంచుతామని సిఎం కెసిఆర్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. త్వరలోనే దీన్ని అమలు చేస్తామన్నారు. ఆధ్యాత్మిక ≫2



ఎల్లారెడ్డిపేటలో మంగళవారం మంత్రి కెటిఆర్


# విద్యకు కొత్త కళ

### తొమ్మిదేళ్లక్రితం విద్య, వైద్యం, విద్యుత్ ఎలా ఉండేవి? ఇప్పుడెలా ఉన్నాయి!

### దివ్యాంగుల సంక్షేమానికి యేటా 1800 కోట్ల ఖర్చు

### పెంచిన పింఛన్ జూలై నుంచి: మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 20, ప్రభాతవార్త:** విద్యతోనే వికాసం.. విజ్ఞానం లబిస్తుందని తరగతి గది నాలుగు గోడలు భారతదేశ భవిష్యత్తుకు మూల స్తంబాలని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో 8.5 కోట్లతో అభివృద్ధి చేసిన విద్యా క్యాంపస్‌ను మంత్రి కెటిఆర్ ప్రారంబించారు. సిరిసిల్ల పట్టణంలో పద్మనాయక పంక్షన్ హాల్‌లో వెయ్యి మంది దివ్యాంగులకు ఉపకరణాలను మంత్రి కెటిఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ విద్య ఉంటేనే ఆత్మవిశ్వాసం ఉంటుందని అది ఒక తరగతి కాదని ఒక విజ్ఞానపు గని అన్నారు. మారుమూల ప్రాంతాల పిల్లలు మంచి కంపనీల్లో ఉద్యోగాలు చేస్తున్నారంటే సంతోషంగా ఉందన్నారు. ఒక్కతరం చదువుతూ ముందుకు వెళితే అందరు ముందుకు వెళుతారని తెలిపారు. విదేశాలకు వెళినపుడు తెలంగాణ ప్రాంతానికి చెందిన పిల్లలు తనకు కలుస్తున్నపుడు గర్వంగా ఉంటుందని మంత్రి తెలిపారు. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడుతున్నారు. అమెరికాలోను నిరుపేదలు ఉన్నారని అక్కడ కూడ తిండికి తిప్పలు ఉన్నాయన్నారు. వ్యవస్థలో లోపాలు వెతకాలనుకుంటే ఎప్పటికి ఉంటాయని కానీ ఉన్నంతలో ఎంత మంచిగా చేశామో ఆలోచించాలని.. ఆగంకావద్దని కోరారు. తెలంగాణ భూతల స్వర్గం అయిందని తాను అనడం లేదని చేయాల్సింది ఇంకా చాల ఉంది, ప్రభుత్వం నిబద్దత, చిత్తశుద్ది గురించి ఆలోచించాలన్నారు. గతంలో తండాలను ఎవరు పట్టించుకోలేదని నేడు కెసిఆర్ నాయకత్వంలో తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చుకోవడం జరిగిందన్నారు. 9ఏండ్ల కిందట విద్యా, వైద్యం, విద్యుత్, వ్యవసాయ రంగాలు ఎట్లుండే...ఇప్పుడు ఎట్లుంది బేరీజు వేసుకోవలన్నారు. ఎవడో వచ్చి ఉదరగొట్టే ఉపన్యాసాలు ఇవ్వగానే మనం ఆగం కావద్దన్నారు. కేంద్రంలో బిజెపి అదికారంలో ఉన్నప్పటికి కరీంనగర్ ఎంపి బండి సంజయ్ నియోజకవర్గానికి అరపైసా సాయం కూడ చేయలేదని ఆరోపించారు. ఎంపికి చాతనయితే నవోదయ, ట్రిబుల్‌ఐటి, సిరిసిల్లకు మెగా పవర్‌లూం క్లస్టర్ తేవాలని విద్యాతో పోటీ పడాలని కెటిఆర్ సవాల్ చేశారు. ప్రతి ఏటా రాష్ట్రంలో ఉండే దివ్యాంగులకు 1800 కోట్ల రూపాయలను సంక్షేమం కోసం ఖర్చు చేస్తున్నట్లు మంత్రి కెటిఆర్ తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు 9 ఏండ్లలో 10 వేల 310 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింద న్నారు. దివ్యాంగులు అడుగకున్న మనమనసున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ≫2



# సమాచార కమిషనర్ల నియామకంలో ఇంత జాప్యమా?

### ఏ చర్యలు తీసుకొన్నారు?

### జూలై 7లోగా తెలపాలని సర్కార్‌కు హైకోర్టుకు ఆదేశం

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్ర సమాచార హక్కు చట్టం, కమిషనర్ల నియామకంలో జాప్యంపై ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ దాఖలు చేసిన పిటిషన్‌పై హై కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రధాన కమిషనర్ సహా కమిషనర్ల నియామకం విషయం పరిశీలనలో ఉందని చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి అందజేసిన అఫిడవిట్‌పై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు ఎప్పుడు ఎవరికి ఇచ్చారనే వివరాలు ఇందులో లేవని, చీఫ్ సెక్రటరీ నివేదిక మొక్కుబడిగా వుందని హైకోర్టు వ్యాఖ్యానించింది. సమాచార కమిషనర్ల నియామకానికి సంబంధించి తీసుకున్న చర్యల గురి ంచి జూలై ఏడవ తేదీలోగా తెలపాలని సర్కారుకు హైకోర్టు ఆదేశించింది. ఇదిలావుండగా సమాచార కమిషన్ నిర్వహణ, పనితీరు గురించి సర్కారు ఏకంగా హైకోర్టుకే తప్పుడు నివేదిక ఇచ్చిందని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ మండి పడింది. ఈ మేరకు సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి మంగళవారం ఒక లేఖ విడుదల చేశారు. రాష్ట్రంలో సమాచార కమిషన్ వున్నా ఇందులో చీఫ్ కమిషనర్ సహా కమిషనర్లు ఎవరూ లేకపోవడంతో కమిషన్‌లో 9200 అప్పీళ్లు పెండింగ్‌లో వున్నాయని ఆయన తెలిపారు. దీంతో పాటు ప్రతీనెల కమిషన్‌కు 650 అప్పీళ్లు వస్తున్నాయని ఆయన వివరించారు. దీనిపై తమ సంస్థ హైకోర్టులో రిట్ దాఖలు చేసిందని, ఈ రిట్‌కు సర్కారు నుంచి వచ్చిన సమాధానం వింతగా వుందని పద్మనాభ రెడ్డి తెలిపారు. సమా చార కమిషన్‌లో అంతా సవ్యంగానే వుందని, సిబ్బంది వున్నారని చీఫ్ సెక్రటరీ హైకోర్టుకు తప్పుడు అఫిడవిడ్ ఇచ్చారని ఆయన తెలిపారు. సమాచార కమిషన్‌లో చీఫ్ కమిషనర్ సహా కమిషనర్లు లేకున్నా అంతా సవ్యంగా వుందని, ఈ నేపథ్యంలో ≫2






మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ దంపతులు

# ఢిల్లీలో సంజయ్ బిజీబిజీ

## పార్టీ అగ్రనేతలతో భేటీలు

**హైదరాబాద్, జూన్ 20 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ఢిల్లీలో బిజీబిజీగా ఉన్నారు. దేశ రాజధానిలో పార్టీ అగ్రనేతలతో సమావేశం అయ్యారు. తెలంగాణాలో తాజా రాజకీయ పరిస్థితులు, పరిణామాలపై పార్టీ అగ్రనేతలతో చర్చలు జరుపుతున్నారు. అదే సమయంలో తెలంగాణలో పార్టీ అగ్రనేతల పర్యటనలపై కూడా చర్చించినట్లు తెలిపారు.
బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా ఈనెల 25వ తేదిన రాష్ట్రానికి రానున్నారు. అదేవిధంగా నెలాఖరున కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా రానున్నారు. ఈ నేపథ్యంలో భారీ బహిరంగ సభలకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించినట్లు తెలిసింది. అదేవిధంగా విదేశీ పర్యటన అనంతరం దేశానికి చేరుకున్న తరువాత రాష్ట్రంలో ప్రధాని పర్యటన తేదీలను ఖరారు చేసే అవకాశం ఉంది. వీటన్నింటిపై బండి సంజయ్ అగ్రనేతలతో సమావేశంలో చర్చించినట్లు తెలిసింది.

**విద్యార్థి మృతిపై తీవ్రంగా స్పందించిన బండి సంజయ్**

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో కమలాపూర్ మండలం మర్పెల్లిగూడెంలో ఆరోతరగతి విద్యార్థి మృతి చెందిన ఘటనపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. విద్యార్థి ధనూష్ దుర్మరణం దిగ్భ్రాంతికరం అన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. ప్రజల ఉసురు పోసుకునేందుకు బిఆర్ఎస్ సర్కార్ దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తుందన్నారు. బాధిత కుటుంబానికి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# నియామకంలో ఇంత జాప్యమా?

≫ ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పిటిషన్‌ను డిస్మిస్ చేయాలని చీఫ్ సెక్రటరీ ఎలా చెబుతార ని ఆయన ప్రశ్నించారు. దీనిపై హైకోర్టులో మంగళవారం జరిగిన విచారణలో న్యాయమూర్తులు అసంతృప్తి వ్యక్తం చేశారని, దీనిపై పూర్తి వివరాలు ఇవ్వాలని హైకోర్టు కోరిందని ఆయన తెలిపారు. వాస్తవానికి సమాచార కమిషన్ సవ్యంగా పనిచేయడం సర్కారుకు ఇష్టం లేనట్లుగా వుందని, అందుకే ఇలాంటి డొంక తిరుగుడు వ్యవహా రాలు నడుపుతోందని పద్మనాభ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే సమాచార కమిషన్‌ను సర్కారు వెంటనే పునర్ వ్యవస్థీకరించి, చీఫ్ కమిషనర్ సహా ఇతర కమిషనర్లను నియమించాలని, తద్వారా సర్కారీ విభాగాల్లో అవినీతికి అడ్డుకట్ట వేయాలని ఆయన కోరారు.

## వారం - వర్జ్యం

**21-6-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి మృగశిర
తదియ మ.12-39; పుష్యమి రా.11-32
వర్జ్యం ఉ.05-54 ల 07-39
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** విశేష వస్తువులు లభిస్తాయి. క్రయ-విక్రయాలు యథాతథం.

**వృషభం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. ప్రయాణ సూచన.

**కర్కాటకం:** ప్రశాంతత కరువవుతుంది. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**సింహం:** కుటుంబ సమస్యలు తీరుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**కన్య:** శారీరక శ్రమ అధికం. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**తుల:** ఉన్నతాధికారం లభిస్తుంది. శక్తి సామర్థ్యాలకు గుర్తింపు పొందుతారు.

**వృశ్చికం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. మొండి బకాయిలు వసూలవుతాయి.

**ధనస్సు:** ఖర్చులు అధికం. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**మకరం:** కోర్టు విషయాలు సానుకూలం. వ్యాపారులకు పోటీ అధికంగా ఉంటుంది.

**కుంభం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. వృత్తి రంగాల్లోనివారికి లాభం.

**మీనం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కుటుంబ సమస్యలు తీరుతాయి.

-పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్




మంగళవారం ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను అధిరోహించిన అయిదున్నరేళ్ల ప్రషా లోకేష్ నికజూ

# విద్యకు కొత్త కళ

≫ 4016 రూపాయలకు పించన్‌ను పెంచడం జరిగిందన్నారు. దేశంలో చత్తీస్‌ఘడ్‌లో 200 రూపాయలు, కర్నాటకలో 1100, కేరళలో 1300, మద్యప్రదేశ్‌లో 300, మహారాష్ట్రలో 300 రూపాయల పించన్‌ను మన పొరుగున రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్నాయని కానీ రాష్ట్రంలో అడగకున్న వెయ్యి రూపాయలు పెంచిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఇలాంటి మంచి పనులు చేయాలంటే సిఎంలకు మంచి మనసుండాలన్నారు. రాష్ట్రంలో లక్షా 17 వేల విలువ గల వాహనాలను దివ్యాంగులకు ఉచితంగా ఇస్తున్నామని వారి కోసం రెండు కోట్ల మూల నిధిని కూడ ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి వివరించారు. అంగన్‌వాడి, ఆశాలు, సపాయి తదితర చిన్నచిన్న ఉద్యోగులను మన ప్రభుత్వం కడుపులో పెట్టుకుని చూసుకుంటుందని మంత్రి తెలిపారు. చిన్న ఉద్యోగులకు ఇంకా జీతాలు పెంచాలని కోరిక ఉన్నప్పటికి కరోనా మూలంగా ఆర్థిక వ్యవస్థ దెబ్బ తిందన్నారు. కరోనాతో లక్ష కోట్లు ఆర్థికంగా నష్టం జరిగినప్పటికి సంక్షేమ పథకాలు ఎక్కడ ఆగలేదన్నారు. మంచి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను దివ్యాంగులు కడుపులో పెట్టుకొని చూసుకోవాల్సిన బాద్యత మీపై ఉందన్నారు. తిరిగి మూడవసారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిగా చేయాలని మంత్రి కెటిఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలలకు టిఫైబర్‌తో అనుసందానం చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎంఎల్‌సి రఘోత్తంరెడ్డి, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా పర్యటనకు ప్రధాని మోడీ

≫ సాంకేతికత, సృజనాత్మకత వంటి పలు రంగాల్లో ఇరు దేశాల బంధాన్ని మరింత బలోపేతాన్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. రక్షణ రంగంలో ఇరు దేశాలు పరస్పరం సహకారం కోసం ఈ పర్యటన చేపట్టినట్లు తెలుస్తోంది. బైడెన్‌తో చర్చల్లో భాగంగా ఉమ్మడిగా రక్షణ ఉత్పత్తుల తయారీ, అభివృద్ధికి రోడ్డు మ్యాప్ రూపొందించాలని భారత్ భావిస్తోంది. ఈ పర్యటనలోనే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దంపతులు శ్వేతసౌధంలో మోడీకి విందు ఇవ్వనున్నారు. తర్వాత అమెరికా కాంగ్రెస్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తారు. గతంలో ట్రంప్ హయాంలో అమెరికన్ కాంగ్రెస్‌ను ఉద్దేశించి మాట్లాడిన మోడీ ఈ ఘనత సాధించిన తొలి భారత ప్రధానిగా రికార్డు సృష్టించారు.
ఈ పర్యటన అనంతరం మోడీ ఈజిప్టులో పర్యటించనున్నారు. జూన్ 25న భారత్ చేరుకోనున్నారు. ప్రపంచంలోనే అపర కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌తో ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ భేటీ కానున్నారు. ట్విటర్‌ను హస్తగతం చేసుకున్న తర్వాత తొలిసారి వీరు ఇద్దరు సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. తర్వాత ఖగోళ భౌతిక శాస్త్రవేత్త, రచయిత, సైన్స్ కమ్యూనికేటర్ నీల్ డి గ్రాస్సే టైసన్‌తో ప్రధాని సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. వరల్డ్ బ్యాంక్ మాజీ చీఫ్ ఎకనమిస్ట్ పాల్ మైకెల్ రోమర్‌తోనూ మోడీ భేటీ కానున్నారు. ఇదే పర్యటనలో భారత మూలాలున్న సింగర్, 2022 గ్రామీ అవార్డు విన్నర్ ఫాలూ షాతో మోడీ సమావేశం కానున్నారు. వీరితో పాటు చాలా మంది అమెరికాలోని రక్షణ శాఖలో పనిచేసిన మాజీ అధికారులను కలవనున్నారు.



మంగళవారం జమ్మూలోని ఓ బ్రిడ్జిపై యోగా సాధన చేస్తున్న భారత్ జవాన్లు

## నా సవాల్ స్వీకరించకపోతే

# తోక ముడిచినట్టే

## పవన్‌కు ద్వారంపూడి రెండో సవాల్

**కాకినాడ సిటీ/ రూరల్, జూన్ 20, ప్రభాతవార్త:** నన్ను డెకాయిట్, అక్రమార్కుడు అంటూ సంభోదించి నన్ను ఓడిస్తానని బీరాలు పలికిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తనపై పోటీకు సిద్ధమా.. పోటీ చేస్తావా లేదా క్లారిటీ ఇచ్చి జిల్లా దాటి పోవాలని , లేని పక్షంలో నాపై చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకున్నట్టు తాను భావిస్తానని, కాకినాడ నగర ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు రెండవసారి సవాల్ విసిరారు. మంగళవారం మద్యాహ్నం కాకినాడ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. ఈనెల 18న వారాహి సభలో నాపై చేసిన వ్యక్తిగత దూషణలు, ఆరోపణలను నిరూపించి, కాకినాడ నగరంలో తనపై పోటీ చేసి గెలవమని సవాల్ విసిరారు. నా సవాల్ స్వీకరించకపోతే, నీ సభలో నువ్వు మాట్లాడిన మాటలు, ఆరోపణలు అబద్ధం అని ప్రజలు గ్రహిస్తారని ఆయన తెలిపారు. ఎక్కడ నీ సభ జరిగితే అక్కడ స్థానిక శాసనసభ్యుడిని దూషించడం అలవాటు అని నీ పార్టీకి చంద్రబాబు నాయుడు స్క్రిప్ట్ తప్ప జెండా, అజెండాలు లేవని ఎద్దేవా చేశారు. కొన్ని సంవత్సరాలుగా కాపులు, రెడ్డిలు కలిసి ఉంటున్నారని, వారిని విడదీసి పబ్బం గడుపుకోవాలనే దుష్ట ఆలోచన నీ ద్వారా చంద్రబాబు తీర్చుకుంటున్నాడని దుయ్యబట్టారు. నువ్వు నాపై చేసిన వ్యక్తిగత ఆరోపణలకు నేను, నా మద్దతు దారులు వలన అనుకోని అలజడి జరిగితే, దాన్ని రాజకీయానికి వాడుకోవాలని చంద్రబాబు నాయుడి గుంటనక్క బుద్ధి అని విమర్శించారు. తనకు తన కుటుంబానికి అండగా నిలిచిన ముద్రగడ పద్మనాభానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత మాట్లాడారు. గతం వారం రోజులుగా వారాహి యాత్రలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్న మాటలు అభ్యంతరకరంగా , జుగుప్సాకరంగా ఉన్నాయని తెలిపారు. ప్రజా సమస్యలపై యువతకు దిశానిర్దేశం ఇస్తారని చాలామంది ఆశించారని కానీ అందుకు భిన్నంగా ఈ యాత్ర జరుగుతోందన్నారు. ప్రజాక్షేత్రంలో పోరాడి గెలిచిన సీఎం జగన్, ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డిని విమర్శించడం అనైతికం అని గీత దుయ్యబట్టారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు మాట్లాడారు. రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు చేయడం పరిపాటిగా మారిందని దాన్ని సమాజం అనేక సమస్యలను ఎదుర్కొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ సస్పెన్షన్

## దశాబ్ది ఉత్సవాలలో వైద్య సిబ్బంది నుంచి డబ్బులు వసూలు

### విచారణ అనంతరం సస్పెన్షన్ వేటు వేసిన డిహెచ్ గడల శ్రీనివాస్

**ఖమ్మం, జూన్ 20, ప్రభాతవార్త:** డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ రాంబాబు సస్పెన్షన్ వేటుకు గురయ్యారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైరా నియోజకవర్గంకు ఇంచార్జిగా వ్యవహారించిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ రాంబాబు పలు మండలాలకు చెందిన వైద్య సిబ్బంది నుండి డబ్బులు వసూల్లు చేశారన్న అభియోగం రావడంతో అతనిపై విచారణ చేపట్టారు. తమ వద్ద నుంచి డబ్బులు వసూలు చేసింది నిజమేనని బాధితులు తెలపడంతో విచారణ అనంతరం డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ బి.మాలతి నివేధిక ఆధారంగా డిహెచ్ గడల శ్రీనివాసరావు తక్షన చర్యలు చేపట్టి డాక్టర్ రాంబాబును సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# నేడు ఆధ్యాత్మిక దినోత్సవం

≫ దినోత్సవం సందర్భంగా ప్రముఖ పుణ్య క్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నిర్వహించే పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొననున్నారు. బుధవారం నుంచి భక్తులకు మిల్లెట్ ప్రసాద సేవలను ప్రారంభించడం, ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా భక్తులకు ఉచితంగా మిల్లెట్ ప్రసాదాన్ని అందజేయడంతో పాటు యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బంగారం, వెండి నాణేల అమ్మకం, ఆన్‌లైన్ టికెట్ ప్రారంభం, రాయగిరి వేదపాఠశాల నిర్మాణానికి భూమిపూజ, అన్నదాన సత్రం, ప్రెసిడెన్షియల్ సూట్ సమీపంలో కళ్యాణమండపాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

# తెలంగాణలో రాగల 3 రోజుల్లో వర్షాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 20:** తీవ్రమైన ఎండలు,వడగాల్పులతో అల్లాడిపోతున్న ప్రజలు,పత్తి,ఇతర వర్షాధార పంట విత్తనాలు విత్తి వర్షం కోసం ఎదురు చూస్తున్న రైతులకు శుభవార్త. మరో 48 గంటల్లో తెలంగాణలోకి నైరుతి పవనాలు ప్రవేశించనున్నాయి. ఈ మేరకు భారత వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. గురువారం దక్షిణ తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపింది. రుతుపవనాలు ముందుగా దక్షిణ తెలంగాణలోని మహబూబ్‌నగర్,గద్వాల,నల్లగొండ,సూర్యపేట ప్రాంతాల్లోకి ప్రవేశిస్తాయని పేర్కొంది. ఈనెల 22న రాష్ట్రంలోకి ప్రవేశించే నైరుతి రుతుపవనాలు ఈనెల 26 కల్లా తెలంగాణ మొత్తం విస్తరించనున్నాయని తెలిపింది. నైరుతి రుతు పవనాలు ఆంధ్రప్రదేశ్‌లో విస్తరించాయని హైదరాబాద్ వాతావరణకేంద్రం ఇప్పటికే వెల్లడించింది. తెలంగాణలో రాగల మూడురోజుల్లో ఉరుములు,మెరుపులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం డైరెక్టర్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఆదిలాబాద్,కుమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్,పెద్దపల్లి,భద్రాద్రి కొత్తగూడెం,ఖమ్మం,నల్లగొండ,సూర్యపేట,మహబూబాబాద్,హనుమకొండ,వరంగల్,జనగాం జిల్లాల్లో అక్కడక్కడ వడగాల్పులు వీచాయి. రెండు వారాలు ఆలస్యమైనప్పటికీ ఈనెల 26 కల్లా తెలంగాణ వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించి సాధారణం కంటే అధిక వర్షాలే కురిపిస్తాయని స్కైమేట్ వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అయితే గత నాలుగేళ్లలో వానాకాలంలో కురిసినంత వర్షపాతం ఈసారి కురవకపోచ్చని అంచనా వేసింది. ఎల్‌నినో పరిస్థితులు నెలకొనడమే ఇందుకు కారణంగా స్కైమేట్ స్పష్టం చేసింది.

# తెలంగాణలో టిడిపి బలంగా ఉంది: కాసాని

## మెదక్, వరంగల్ పార్లమెంట్ ఏరియా నేతలతో కాసాని భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్ 20:** గ్రామ స్థాయి వరకు సంస్థాగత నిర్మాణం పూర్తి చేసి వచ్చే ఎన్నికలకు పార్టీ యంత్రాంగాన్ని సన్నద్ధం చేయాలని ఆ పార్టీ తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలుగుదేశం నాయకులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మెదక్,వరంగల్ పార్లమెంట్ టిడిపి ముఖ్యనేతలతో కాసాని సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నాయకులతో పార్టీ సంస్థాగత నిర్మాణం, కార్యక్రమాల అమలు తీరుపై చర్చించారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశ పార్టీ బలంగా ఉందని పేర్కొన్నారు. పార్టీ ద్వారా పదవులు పొంది రాజకీయంగా ఉన్నత స్థితికి చేరిన నాయకులు పార్టీ ఫిరాయించినా కేడర్ మాత్రం పార్టీని వీడలేదన్నారు. రాష్ట్ర విభజన కారణంగా తెలంగాణలో టిడిపిని నష్టపరిచే కుట్రలు జరిగినా పార్టీ శ్రేణులు చెక్కు చెదరలేదన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:20/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 129976
2nd Prize Rs.7000/- 47555
3rd Prize Rs.3500/-
00157 01218 43518 53732 55346
66931 67764 78742 87932 93262
4th Prize Rs.200/-
2133 2379 5229 5537 6391 7319 7793
8205 8813 9038
5th Prize Rs.100/-
1551 1728 2978 3962 3976 4779 6974
8013 8876 9211
6th Prize Rs.50/-
0036 1472 3191 5158 6711 8259 9236
0131 1621 3209 5210 6775 8260 9398
0335 1646 3255 5266 6890 8295 9467
0551 1798 3815 5294 7029 8419 9556
0677 1843 4088 5400 7152 8679 9659
0679 1901 4118 5647 7205 8693 9724
0804 1915 4194 5718 7414 8744 9752
0815 1960 4242 5820 7435 8788 9843
0935 2048 4245 6043 7463 8858 9901
0975 2128 4260 6130 7600 8930 9965
0985 2305 4278 6157 7751 8945
0991 2549 4570 6430 7901 9043
1066 2800 4611 6489 7955 9057
1208 3072 4718 6527 8177 9066
1365 3082 4900 6588 8223 9093

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 259423
2nd Prize Rs.7000/- 22087
3rd Prize Rs.3500/-
12007 23932 29065 29527 31137
33962 54343 66627 73140 97412
4th Prize Rs.200/-
0089 0453 0627 2200 2512 2583 2970
3576 7324 9477
5th Prize Rs.100/-
0295 1770 3398 5469 5851 5854 5993
7548 8198 8904
6th Prize Rs.50/-
0202 1784 3232 4787 6868 7906 9219
0252 1867 3290 4876 7070 7934 9238
0263 1900 3523 4994 7097 7989 9345
0458 1967 3532 5003 7200 8017 9361
0502 2045 3560 5126 7211 8135 9682
0583 2079 3651 5368 7327 8336 9805
0847 2172 3660 5386 7340 8363 9900
0986 2193 3682 5415 7352 8505 9927
0997 2292 3739 5670 7455 8511 9971
1023 2587 3837 5697 7489 8565 9996
1070 2636 4052 5860 7649 8710
1204 2867 4217 6160 7716 8908
1329 2902 4225 6327 7819 9019
1369 2903 4251 6568 7829 9074
1383 3022 4262 6709 7839 9218

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:20/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 871284
2nd Prize Rs.7000/- 90744
3rd Prize Rs.3500/-
04149 07107 14433 16435 27876
34561 86486 89240 90716 95637
4th Prize Rs.200/-
0113 0227 0682 1657 2893 3423 5883
6896 8082 9206
5th Prize Rs.100/-
0768 1443 1530 3099 4066 5682 7231
7539 8499 9309
6th Prize Rs.50/-
0003 2368 4376 5041 6869 8036 9218
0008 2564 4379 5193 6974 8171 9356
0093 2630 4408 5202 7087 8186 9498
0140 3077 4438 5482 7145 8218 9531
0200 3132 4484 5513 7164 8269 9652
0237 3291 4516 5847 7224 8295 9704
0377 3338 4528 5916 7391 8376 9737
0853 3447 4542 5961 7530 8417 9751
0885 3585 4597 6086 7537 8523 9874
0977 3679 4617 6163 7624 8710 9920
1004 3710 4644 6180 7636 8957
1702 4100 4753 6188 7771 9012
1736 4118 4920 6411 7787 9056
2248 4224 5006 6572 7840 9063
2359 4316 5013 6659 7885 9093

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 329841
2nd Prize Rs.7000/- 13432
3rd Prize Rs.3500/-
07645 35309 54690 68172 72730
74064 78070 87666 90128 91855
4th Prize Rs.200/-
1117 2564 3420 5975 6639 7021 7124
8505 8762 9884
5th Prize Rs.100/-
0520 1341 1371 2829 3159 3780 4597
4992 5926 7473
6th Prize Rs.50/-
0025 1639 2930 4141 5633 7500 8851
0095 2030 3007 4154 5709 7538 8914
0102 2192 3055 4469 5843 7543 9014
0133 2272 3120 4484 6065 7661 9078
0397 2278 3160 4559 6371 7662 9335
0448 2314 3195 4802 6376 7748 9431
0540 2380 3257 4815 6418 7773 9707
0553 2434 3387 4820 6698 7799 9734
0580 2441 3474 4871 6886 8187 9863
0617 2534 3607 5081 7091 8190 9885
0863 2634 3790 5179 7197 8346
1015 2713 3816 5268 7255 8467
1269 2742 3900 5406 7327 8555
1370 2804 4026 5494 7370 8589
1524 2874 4074 5566 7421 8712

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:20/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 473859
2nd Prize Rs.7000/- 85314
3rd Prize Rs.3500/-
07264 19386 20492 29991 37399
42677 53475 54633 66180 94862
4th Prize Rs.200/-
0107 2412 2798 2966 3183 5394 5675
5824 6574 7582
5th Prize Rs.100/-
2907 4401 4781 4996 5407 5780 7165
7357 7686 8009
6th Prize Rs.50/-
0144 1706 3140 4534 5851 7719 9192
0435 1727 3259 4570 6257 7768 9505
0713 1877 3260 4640 6287 7779 9529
0745 2081 3277 4657 6442 7791 9625
0793 2224 3371 4767 6511 7879 9637
0965 2399 3427 4772 6743 7994 9684
1043 2447 3601 4795 6883 8053 9853
1068 2467 3795 4921 6908 8259 9859
1192 2536 3922 5114 6922 8440 9898
1269 2555 4153 5127 6990 8659 9918
1396 2709 4189 5135 7003 8775
1431 2717 4323 5478 7208 8842
1610 2721 4348 5747 7538 8876
1618 2924 4369 5834 7639 9084
1670 2972 4496 5837 7646 9085

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 148437
2nd Prize Rs.7000/- 97029
3rd Prize Rs.3500/-
13865 33496 35683 41374 59817
70731 70985 85200 97247 98266
4th Prize Rs.200/-
0561 0650 1279 3009 3627 3803 4695
4875 8301 9763
5th Prize Rs.100/-
0176 0591 1118 3262 5066 5151 6276
7805 9232 9967
6th Prize Rs.50/-
0044 1520 3149 4944 6319 7489 9077
0148 1752 3336 4950 6353 7574 9125
0238 1832 3338 5092 6361 7619 9153
0296 1833 3715 5099 6442 8097 9401
0513 1993 3725 5125 6486 8321 9454
0526 1996 3775 5224 6535 8378 9538
0545 2411 4013 5537 6545 8385 9600
0598 2414 4158 5568 6854 8417 9651
0666 2465 4185 5708 6901 8498 9669
0700 2474 4384 5766 6932 8522 9776
1105 2539 4584 5899 6952 8588
1436 2844 4748 6201 7004 8711
1441 2974 4824 6218 7062 8734
1462 3001 4837 6221 7160 8773
1497 3005 4925 6257 7451 9035

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:20/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 385583
2nd Prize Rs.7000/- 75796
3rd Prize Rs.3500/-
00766 31414 34291 42694 51391
63088 85346 97641 98732 99244
4th Prize Rs.200/-
0511 1706 1916 2547 3094 4598 6022
7862 8152 8431
5th Prize Rs.100/-
0587 0618 2570 2612 3563 3883 4086
5131 5891 7766
6th Prize Rs.50/-
0107 2185 3820 4925 6314 7527 9177
0230 2221 3875 5061 6322 7828 9189
0265 2433 3895 5185 6398 7920 9712
0280 2441 3901 5241 6545 8003 9769
0392 2464 3978 5311 6555 8068 9770
0684 2572 4017 5317 6839 8211 9827
0688 2601 4115 5517 6916 8314 9840
0775 2716 4271 5738 6992 8324 9841
0938 2922 4427 5763 7023 8478 9871
1243 3235 4538 5804 7041 8616 9920
1341 3551 4539 5828 7118 8734
1461 3572 4633 5839 7431 8779
1510 3586 4789 5902 7473 8794
2042 3801 4838 5967 7478 8957
2140 3812 4903 6311 7489 9084

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 652276
2nd Prize Rs.7000/- 00451
3rd Prize Rs.3500/-
02453 16638 24997 27455 46171
68406 71471 75877 80099 86436
4th Prize Rs.200/-
0116 0903 3013 5443 6430 6474 9290
9316 9744 9804
5th Prize Rs.100/-
0027 0572 1069 4785 5066 7412 7963
8363 8528 9218
6th Prize Rs.50/-
0062 2415 3510 4855 5822 7241 8486
0353 2434 3569 4883 5967 7302 8547
0564 2448 3593 5076 6108 7360 8622
0980 2560 3662 5166 6158 7610 8744
1205 2576 3686 5223 6221 7702 9033
1293 2668 3766 5316 6371 7736 9094
1331 2707 3934 5322 6417 7883 9105
1383 2773 3993 5408 6559 7885 9170
1414 2827 4232 5410 6590 7923 9584
1550 2949 4257 5524 6763 8104 9992
1650 3083 4292 5599 6811 8122
2057 3125 4396 5609 6943 8182
2062 3170 4465 5641 7055 8282
2080 3184 4509 5665 7181 8381
2401 3299 4544 5783 7235 8439

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:20/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 942169
2nd Prize Rs.7000/- 34351
3rd Prize Rs.3500/-
03650 03812 19015 20879 52926
56526 68880 78126 91531 97703
4th Prize Rs.200/-
0756 4560 4893 5819 7029 7270 7441
9191 9884 9987
5th Prize Rs.100/-
0335 0536 1458 3242 3513 4266 5761
6973 9020 9370
6th Prize Rs.50/-
0108 1535 2522 4426 5557 7051 8951
0204 1557 2555 4523 5611 7070 9270
0333 1564 2598 4715 5944 7074 9351
0365 1577 3262 4716 6031 7263 9379
0501 1651 3397 4726 6124 7440 9414
0684 1735 3581 4744 6150 7459 9435
1000 1779 3605 4769 6210 7611 9730
1059 1896 3640 4814 6371 7776 9796
1117 1942 3785 4999 6429 8207 9856
1182 2100 3822 5119 6543 8532 9998
1284 2161 4013 5138 6630 8595
1302 2178 4240 5143 6656 8855
1336 2334 4318 5222 6725 8856
1462 2414 4361 5270 6870 8857
1471 2438 4375 5339 6877 8921

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 738452
2nd Prize Rs.7000/- 63689
3rd Prize Rs.3500/-
20199 42839 49041 58971 68861
75913 78699 78719 83815 85490
4th Prize Rs.200/-
1181 1583 2054 3055 4629 5424 5513
5666 7361 7950
5th Prize Rs.100/-
2106 2186 2357 2595 3610 5202 5302
5413 5682 7456
6th Prize Rs.50/-
0082 1380 2998 4514 5660 7034 9164
0108 1589 3068 4536 5789 7263 9209
0118 1677 3152 4638 5803 7386 9218
0166 1684 3159 4686 5810 7556 9244
0269 1894 3168 4704 6026 7851 9276
0337 2016 3179 4716 6193 8007 9377
0623 2345 3493 4850 6303 8074 9607
0669 2374 3688 5151 6381 8095 9626
0781 2601 3703 5199 6428 8141 9649
0858 2618 3767 5237 6510 8626 9664
0864 2633 3857 5278 6520 8670
0902 2659 3888 5432 6644 8727
1151 2733 3913 5468 6700 8821
1318 2871 3990 5576 6871 8913
1339 2936 4028 5612 6875 8995

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:20/06/23

SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 218452
2nd Prize Rs.7000/- 75917
3rd Prize Rs.3500/-
18113 29390 31505 42237 53804
64442 64927 75211 86630 97597
4th Prize Rs.200/-
0187 0385 0776 1168 1486 3063 3591
6240 7888 8125
5th Prize Rs.100/-
0990 1320 1831 1942 3794 6363 6436
7879 7891 8119
6th Prize Rs.50/-
0053 1012 2890 4020 5487 7541 8189
0263 1140 2914 4132 5725 7547 9048
0278 1164 2922 4155 5767 7581 9385
0292 1536 3040 4225 5860 7678 9395
0302 1555 3107 4324 5947 7683 9400
0368 1599 3218 4344 5998 7686 9426
0543 1646 3244 4363 6093 7783 9742
0589 1703 3348 4542 6323 7889 9764
0770 1776 3382 4661 6340 7917 9898
0791 1861 3444 4695 6398 7924 9991
0797 1968 3653 4854 6417 8101
0803 2057 3698 4908 6661 8136
0865 2069 3961 5014 6718 8163
0962 2719 3982 5335 7077 8167
0982 2804 4017 5366 7437 8183

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 139278
2nd Prize Rs.7000/- 63836
3rd Prize Rs.3500/-
17287 28693 39782 41365 52600
63227 74363 74716 85613 96837
4th Prize Rs.200/-
1517 2284 2540 4110 4288 5287 8530
8532 9205 9657
5th Prize Rs.100/-
0824 1482 2845 3139 4257 5571 5706
6048 7120 7460
6th Prize Rs.50/-
0085 1614 2695 3833 5392 7420 8984
0162 1659 2704 4025 5632 7499 9041
0198 1738 2780 4128 5726 7528 9223
0206 1915 2786 4237 5973 7561 9341
0339 1997 2895 4315 6049 7566 9627
0452 2092 3020 4327 6105 7677 9651
0671 2108 3070 4345 6205 8048 9755
0719 2346 3210 4484 6479 8185 9810
0735 2363 3280 4614 6610 8357 9822
0991 2364 3288 4744 6760 8522 9974
1376 2399 3319 4826 6845 8621
1399 2421 3322 4839 6892 8632
1527 2516 3695 5006 6928 8673
1539 2543 3700 5010 7046 8777
1544 2627 3798 5186 7179 8943

# మార్గదర్శిలో అక్రమాలు నిజమే

## ఏపి సిఐడి అదనపు డిజి సంజయ్ వెల్లడి

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** మార్గదర్శి చిట్‌ఫండ్స్‌లో అనేక అక్రమాలు జరిగాయని ఏపి సిఐడి అదనపు డిజి సంజయ్ తెలిపారు. హైదరాబాద్‌లోని లేక్ వ్యూ గెస్ట్ హౌస్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1982 చిట్‌ఫండ్ చట్టాన్ని మార్గదర్శి సంస్థ ఉల్లంఘించి అక్రమంగా పెద్ద ఎత్తున డిపాజిట్లు సేకరించిందని, ఈ నిధులను ఇతర కంపెనీలకు బదలాయించడంతో పాటు వివిధ మార్గాల్లో తప్పుడు పద్దతుల్లో పెట్టుబడులుగా పెడుతో ఉందని తెలిపారు. మార్గదర్శి చిట్‌ఫండ్స్‌పై మార్చి పదవ తేదీన విచారణ చేపట్టామని, ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు ఏడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని ఆ యన అన్నారు. ఇందులో ఏ1గా రామోజీరావు, ఏ2గా శైలజా కిరణ్, ఎ3, ఎ4గా మార్గదర్శి ఫోర్‌మెన్, ఏ5గా ప్రిన్సిపల్ ఆడిటర్ శ్రవణ్ కుమార్ నిందితుల పేర్లను చేర్చినట్లు ఆయన తెలిపారు.

ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను విచారించినా వారు సహకరించలేదని సంజయ్ వెల్లడించారు. వేల కోట్ల రూపాయల్లా లావాదేవీలు నిర్వహిస్తున్న మార్గదర్శి కంపెనీ లెక్కలు చూస్తే అంతా అయోమయం, గందరగోళం, గోల్‌మాల్ గోవిందం తరహాలో వుందని ఎవరికైనా అర్థమవుతుందని ఆ యన తెలిపారు. ఈ కేసులో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఇచ్చిన సమాచారం ఆడిటింగ్ చేశామన్నారు. 108 బ్రాంచిలతో నాలుగు రాష్ట్రాల్లో మార్గదర్శి కార్యకలాపాలు సా గిస్తోందని, ఏపీలో 37 శాఖలు, 2351 గ్రూప్‌లు వున్నాయని ఆయన తెలిపారు. రెండు జీవల ద్వారా ప్రభుత్వం 1035 కోట్ల ఆస్తులను అటాచ్ చేసిందని సంజయ్ తె లిపారు. మార్గదర్శికి ఆస్తులతో పాటు మ్యూచువల్ ఫండ్స్ కూడా వున్నాయని, కంపెనీ మూతపడితే ఖాతాదారుకు డబ్బులు చెల్లించాల్సిన బాధ్యత స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖకు వుంటుందని సంజయ్ తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర ఇన్‌చార్జి అరవింద్ మీనన్

# అభివృద్ధిలో దూసుకుపోతున్న దేశం

## బిజెపి రాష్ట్ర ఇన్‌చార్జి అరవింద్ మీనన్

**సదాశివపేట, జూన్ 20, ప్రభాతవార్త:** కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ హయాంలో 9 సంవత్సరాల పాలనలో భారత దేశ అభివృద్ధి వైపు దూసుకు పోతోందని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి అరవింద్ మీనన్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణ శివారులోని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట చంద్రశేఖర్ వ్యవసాయ క్షేత్రంలో టిఫిన్ చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరవింద్ మీనన్ మాట్లాడుతూ ప్రపంచం మొత్తం భారత దేశ వైపు చూస్తోందన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 5లక్షల కోట్ల అప్పు చేసి ప్రతి ఒక్కరి నెత్తిన 1లక్ష 25వేల రూపాయల భారాన్ని మోపారని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట చంద్రశేఖర్, నాయకులు హనుమంత్‌రెడ్డి, మహేందర్, సంగారెడ్డి శాసన సభ ఇంచార్జి రాజేశ్వర్‌రావు, దేశ్‌పాండే, శ్రీశైలం యాదవ్, సారా కృష్ణ, సత్యనారాయణ, కృష్ణగౌడ్, మాణిక్‌రావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు జి.దామోదర్‌రెడ్డి

# సమస్యల పరిష్కారానికి 26న పెన్షనర్ల ఆందోళన

## ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26న పెన్షనర్ల ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి.దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నారాయణగూడలోని రెడ్డి హాస్టల్లో ప్రథమ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో 33 జిల్లాల ప్రతినిధులు హాజరై సెక్రటరీ జనరల్ చంద్రశేఖర్ నివేదికను సమర్పించి పలు తీర్మానాలు చేశారు. ఈ నెల 26న రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల్లో తహసీల్దార్ ద్వారా, జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ల ద్వారా సీఎంకు పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాల సమర్పణ, నెల రోజుల పాటు రాజధానిలో వేలాది మంది పెన్షనర్లతో ప్రదర్శనలు చేపట్టడం వంటి కార్యక్రమాలను చేపట్టేవిధంగా తీర్మానాలు చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్లకు ఈహెచ్‌ఎస్ అమలు చేయాలని, 2వ పీఆర్‌సీ కమిటీని నియమించి కొత్త పీఆర్‌సీ కమిటీని అమలు అమలు పరచాలని డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వ పెన్షనర్లతో సమానంగా రెండు డీఆర్‌లను వెంటనే ప్రకటించాలన్నారు. కమ్యూటేషన్ రికవరి వ్యవధిని 12 సంవత్సరాలకు కుదించాలని, ఇఐఆర్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. రెండులక్షలకు పైగా ఉన్న తమ సంఘాన్ని టీఎన్‌జీఓలకు గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సెక్రెటరీ జనరల్ సి.చంద్రశేఖర్, కోశాధికారి ఎ.గంగారెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందస్తు ఏర్పాట్లపై ఆన్‌లైన్ వర్క్‌షాప్

## నియమావళి గురించి పోలీసు అధికారులకు బోధించిన డిజిపి అంజనీకుమార్

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి, అత్యవసరం, ఇదే సమయంలో ఎన్నికల వేళ జరిగే నేరాలు, న్యాయ సంబంధిత అంశాలపై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, కమిషనరేట్లలోని కమిషనర్లు, ఎస్పీలు, ఎస్‌హెచ్‌ఓలతో పాటు డిఎస్‌పిలకు పోలీసు శాఖ లీగల్ సెల్ మంగళవారం ఆన్‌లైన్ వర్క్‌షాప్ నిర్వహించింది. డిజిపి కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌ను డిజిపి అంజనీ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు జరగనున్నాయని, ఇందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, చట్టాల అమలు, అ బ్కారీ చట్టం, సిటీ పోలీసు చట్టం ఇత్యాది అంశాలపై ఎస్పీలు, కమిషనర్లు మొదలుకొని ఎస్‌హెచ్‌ఓల వరకు అందరు ముందుగానే అవగాహన కలిగివుండాలని కోరారు . ఈ విషయంలో కమిషనర్లు, ఎస్పీలు తమ అధికారులకు ముందుగానే అవగాహన కలిగించాలని ఆయన కోరారు. మరికొన్ని రోజుల్లో ఎన్నికల సంఘం హైదరాబాద్ కు రానుందని, ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారులు, రాష్ట్రస్థాయి ఏజెన్సీలతో సమావేశం జరగనుందని డిజిపి తెలిపారు. ఈ క్రమంలో అందరు అధికారులు జిల్లా ప్రొఫైల్‌ను ముందుగానే తయారు చేసుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికలకు ఇంకా సమయం వున్నా కూడా ముందుగానే బందోబస్తుతో పాటు ఇతర అంశాల కు సంబంధించిన ప్రణాళికను రూపొందించుకోవాలని ఆయన కోరారు. గొడవలు జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని ఆయన కోరారు. పోలీసు శాఖ లీగల్ అ డ్వయిజర్ శ్రీరాములు మాట్లాడుతూ ఎన్నికల వేళ ప్రవర్తనా నియమావళిని, చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, ఇదే సమయంలో సిజిఐఎల్‌కు వచ్చే ఫిర్యాదుల కు ప్రాధాన్యత ఇచ్చి విచారణ చేయాలని ఆయన కోరారు. దీంతో పాటు కేసుల విచారణలో న్యాయపరంగా తీసుకోవాల్సిన అంశాలపైనా ఈ వర్క్‌షాప్‌లో ఎస్పీలు, క మిషనర్లకు డిజిపి అంజనీ కుమార్, లీగల్ అడ్వయిజర్ శ్రీరాములు వివరించారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ జైన్‌తో పాటు సిఐడి చీఫ్ మహేష్ భగవత్, మల్టీ జోన్ ఐజి షా నవాజ్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ముందస్తు ఏర్పాట్లపై పోలీసు అధికారులకు జరిగిన ఆన్‌లైన్ వర్క్‌షాప్‌లో మాట్లాడు తున్న డిజిపి అంజనీకుమార్

# కాంగ్రెస్‌లో వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ విలీనం?

## ఆంధ్రప్రదేశ్ పిసిసి చీఫ్‌గా వైఎస్ షర్మిల?



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూన్ 20:** కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ విలీనం కానుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిలను కాంగ్రెస్ అధిష్ఠాన పెద్దలు ఆమెతో సంప్రదింపులు జరిపే యత్నంలో ఉన్నారని తెలుస్తోంది. వైఎస్సార్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయాలన్న అంశంపై షర్మిల భర్త అనిల్‌కు ఫోన్ చేసి కాంగ్రెస్ అగ్రనేత కెసి వేణుగోపాల్ మాట్లాడారని తెలుస్తోంది. ఈ విషయంలో రెండు,మూడు రోజుల్లో విజయమ్మ,షర్మిలతో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ చర్చలు చేసే అవకాశం ఉందని సమాచారం. కాగా, జగన్ టార్గెట్‌గా కాంగ్రెస్ వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటుంటోందని మరో సమాచారం. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్‌గా వైఎస్ షర్మిలను కాంగ్రెస్ అధిష్ఠానం నియమించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో బలమైన నాయకత్వం లేనందున అక్కడ కాంగ్రెస్ చాల బలహీన పడిపోయింది. ఇప్పటికే గత 7,8 ఏళ్లుగా ఇద్దరు,ముగ్గురు పీసీసీ చీఫ్‌లు మారారు. దీంతో బలమైన నాయకత్వం కోసం కాంగ్రెస్ శ్రేణులు ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ పీసీసీ చీఫ్‌గా వైఎస్ షర్మిల వస్తే ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, వైఎస్ షర్మిల ఇటీవల రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఆయన నాయకత్వ తీరును అభినందించారు. కర్ణాటకలో కాంగ్రెస్‌ను గెలిపించిన డిప్యూటీ ముఖ్యమంత్రి డికె శివకుమార్‌ను కూడా కలిసి ఆమె అభినందించారు కూడా. అంతకు ముందు డికెకు జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. మొత్తంగా వైఎస్ షర్మిల పార్టీ కాంగ్రెస్ పార్టీలో విలీనమైన పక్షంలో ఆమెకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో జూలై 8న ఇడుపులపాయకు సోనియా, రాహుల్ గాంధీ ఇతర కాంగ్రెస్ అగ్రనేతలు దివంగతనేత వైఎస్సార్‌కు నివాళులర్పిం చను న్నారని తెలుస్తోంది. తండ్రి కోరిక నెరవేర్చేందుకు కాంగ్రెస్ వైపు షర్మిల అడుగులు వేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.



# నేడు నిరంకారి మిషన్ ఆధ్వర్యంలో యోగా

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిరంకారి మిషన్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో ఒక ప్రపంచం, ఒక ఆరోగ్య కేంద్రం ప్రాతిపదికన బుధవారం యోగా కార్యక్రమాలు ఉంటాయని తెలిపింది. దేశ వ్యాప్తంగా 400కు పైగా ప్రదేశాల్లో ఈ కార్యక్రమం ఉంటుందని పేర్కొంది. బహిరంగ ప్రదేశాలు, పార్కులలో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ యోగా కార్యక్రమాలు నిర్వహించబడతాయని వివరించింది. నిరంతర యోగ సాధన ద్వారా దైనందిన జీవితంలో ఒత్తిడి లేకుండా, ఆనందకరైన జీవితాన్ని గడిపేందుకు ప్రేరణ పొందవచ్చని పేర్కొంది. 2015 నుండి యోగా డే యుటిలైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియచేసింది. సద్గురు మాతా సుదిక్షజీ మహారాజ్ నేతృత్వంలో ఆధ్యాత్మిక అవగాహన కోసం ఎంతో ప్రాముఖ్యత ఇవ్వబడుతోందని వెల్లడించింది. అలాగే పర్యావరణ పరిక్షణ, సామాజిక సంక్షేమం, మహిళా సాధికారిత, శిశు అభివృద్ధి, యువజన శక్తికి మార్గాన్ని సుగమం చేయడమే ధ్యేయంగా తమ సంస్థ పనిచేస్తోందని పేర్కొంది. మనం శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే ఆధ్యాత్మిక వికాసం సాధ్యమవుతుందని సద్గురు మాతా చెబుతారని చెప్పింది.

# తొమ్మిదేళ్లలో మోడీ ప్రభుత్వం మహిళలకు చేసిందేమీ లేదు

## జూలై 7 నుంచి నగరంలో ఐద్వా జాతీయ కమిటీ సమావేశాలు

## జాతీయ ఉపాధ్యక్షురాలు సుధాసుందర్ రామన్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 20, ప్రభాతవార్త:** 9ఏండ్ల కాలంలో కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోదీ ప్రభుత్వం అన్నిరంగాల్లో వైఫల్యం చెందిందని అఃలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జాతీయ ఉపాధ్యక్షురాలు సుధాసుందర్ రామన్ విమర్శించారు. కేంద్రం ప్రజలకు చేసిందేమి లేదని అన్నారు. మంగళవారం బాగ్‌లింగం పల్లిలోని ఐద్వా రాష్ట్ర కార్యాలయంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలు టి.జ్యోతి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.అరుణజ్యోతి, మల్లులక్ష్మిలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ 9 సంవత్సరాల కాలంలో మహిళలకు ఏంచేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలన్నీ పెంచి పేదలకు అందనంత ఎత్తుకు మోదీ విధానాలున్నాయని, రూ.400 ఉన్న గ్యాస్ ధర నేడు రూ.1200కు పెరిగిం దని, సబ్సీడీలు ఎత్తివేసి మహిళలను మోసం చేశారని, ముఖ్యంగా మహిళలకు ఉపాధి కూడా తగ్గిందన్నారు. అసంఘటితరంగంలోనే ఏదో ఒక పనిచేసుకోవాల్సి న దుస్థితికి నెట్టివేయబడ్డారని, పని ప్రదేశాల్లో భద్రత లేదని, కారిమక చట్టాల రద్దువల్ల శ్రామిక మహిళల పరిస్థితి దయనీంగా మారిందన్నారు. లైంగిక వేధింపులకు నిరసనగా ఆరు నెలలుగా ఆందోళన చేస్తున్న మహిళా మల్లయోధుల ఆక్రందనను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, చివరకు సుప్రీంకోర్టు జోక్యంతో ఎఫ్ఐఆర్ నమోదు చేశారనీ, అందులోనూ మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు సంబంధించిన ఫోక్సో కింద అభియోగాలు లేకుండా చేశారని తెలిపారు దీనికి సంబంధించిన ఎంపి బ్రిజ్‌భూషణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్ హింసకు బిజెపి విభజన రాజకీయాలే కారణమని, దీంతో వేలాది మంది మహిళలు తమ ఇండ్లను వదిలి పునరావాసా కేంద్రాల్లో తలదాచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బేటిబచావో..బేటి పడావో నినాదం కాగితాలకే పరిమితమైందన్నారు. కెప్టెన్ లక్ష్మీసెహగల్, మలున్ల స్వరాజ్యం పోరాట స్ఫూర్తితో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జూలై 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నగరంలో ఐద్వా జాతీయ కమిటీ సమావేశాలు నిర్వహిస్తామని, ఈ సమావేశాల్లో 9 ఏండ్ల మోదీ మహిళా వ్యతిరేక విధానాల గురించి చర్చిస్తామని, ఆగస్టులో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు వివరించారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం వెంటనే పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. 2014లో అర్హులైనవారందరికి డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ళను నిర్మిస్తామని చెప్పి నేడు అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో 22 జిల్లాల్లో 64 కేంద్రాల్లో భూపోరాటాలు జరుగుతున్నాయని, పేదలు గుడిసెలు వేసుకుంటే ప్రభుత్వయంత్రాంగం అత్యంత దుర్మార్గంగా వాటిని తొలగిస్తున్నారని చెప్పారు. పేదలకు ప్రభుత్వం వెంటనే ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని, తప్పుడు కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28వ తేదీ నుంచి జూలై 2వ తేదీ వరకు భూపోరాట కేంద్రాల్లో దీక్షలు నిర్వహించాలని, జూలై 3న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించబోతున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఐద్వా ఉపాధ్యక్షుడు కెఎన్.ఆశాలత, వినోద తదితరులు పాల్గొన్నారు.




ప్రసంగిస్తున్న ఐద్వా జాతీయ ఉపాధ్యక్షురాలు సుధాసుందర్ రామన్, చిత్రంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి తదితరులు

# బాసర ట్రిపుల్‌ఐటి ముట్టడికి టివిజెఎస్ యత్నం

## వాస్తవాలను వెలుగులోకి రాకుండా అడ్డుకుంటున్నారు: వినోద్‌కుమార్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ జనసమితి విద్యార్థి విభాగం (టీవిజెఎస్) రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ట్రిపుల్ ఐటీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ట్రిపుల్ ఐటి ప్రధాన ద్వారం వద్ద ఆందోళనకు దిగిన విద్యార్థి జనసమితి నేతలను పోలీసులు అరెస్ట్ చేసి బాసర పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా టివిజెఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు వినోద్ కుమార్ మాట్లాడుతూ బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఇప్పటి వరకు విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు చర్యలు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కనీసం సమీక్ష నిర్వహించకపోవడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సర కాలంలో నలుగురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడితే యూనివర్సిటి యాజమాన్యం విద్యార్థులకు భరోసా ఇవ్వడం లేదని విమర్శించారు. రెండు రోజుల వ్యవధిలోనే ఇద్దరు విద్యార్థినులు బలవన్మరణాలకు పాల్పడితే ఇప్పటి వరకు కూడా ప్రభుత్వం యూనివర్సిటి యాజమాన్యం వాస్తవాలు వెలుటులోకి రాకుండా అడ్డుకుంటూ విద్యార్థినీల ఆత్మమత్యల మీద కట్టు కథలు అల్లుతుందని ఇప్పుడైన విద్యార్థుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు మానుకోవాలన్నారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చాన సమస్యలు పరిష్కారం కాలేదని, విద్యార్థులపై యూనివర్సిటి యాజమాన్యం ఒత్తిడి తెచ్చి ఆంక్షలు విధించడం కాకుండా మానసిక శిక్షణ తరగతులు నిర్వహించి వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించి విద్యార్థుల ఆత్మమత్యలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. విద్యార్థినిల ఆత్మహత్యల వెనుక ఆనేక అనుమానాలు దాగి ఉన్నాయని వాటిని నిగ్గు తేల్చాడానికి సిట్టింగ్ హైకోర్టు జడ్జ్‌తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మరణించిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని లేని పక్షలంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజెఎస్ నాయకులు బసంత్, మహేష్, మనోజ్ కుమార్, సతీష్, గంగాధర్, నవీన్, విజయ్, కృష్ణ, నరేష్, కిరణ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



దాడి కేసులో నిందితుల వివరాలను వెల్లడిస్తున్న డిఎస్‌పి రవీంద్రారెడ్డి

# చేతబడి నెపంతో భార్యభర్తలపై దాడి

## చెట్టుకు కట్టేసి హింసించారు

## పోలీసుల అదుపులో దాడి చేసిన నిందితులు

**సదాశివపేట, జూన్ 20, ప్రభాతవార్త:** సాంకేతిక అభివృద్ధి చెందుతున్న ఈ తరుణంలో సైతం చేత బడి చేస్తన్నారన్న నెపంతో భార్య భర్త, సోదరిపై దాడి చేసిన నిందితులను అదుపులోకి తీసుకున్న సంఘటనకు సంబంధించి డిఎస్‌పి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్‌పి కేసుకు సంబంధించి వివకాలను వెల్లడించారు. డిఎస్‌పి రవీంద్రారెడ్డి కథనం ప్రకారం... మండలంలోని కొల్కూరు గ్రామానికి చెందిన ముత్తంగి అమృత (35), అమృత భర్త యాదయ్య, సోదరి కోవూరి శ్యామమ్మలు చేతబడి చేస్తున్నారని ఆరోపిస్తూ ఈ నెల 17వ తారీఖున అదే గ్రామానికి చెందిన సర్గ్ల శివయ్య, కోవూరి లక్ష్మణ్, కోవూరి కుమార్, గడ్డం పెంటయ్య, ముత్తంగి బాగప్ప, బేగరి కుమార్, గడ్డం శ్యామల, గడ్డం ఆగమ్మలు భార్య, భర్త, సోదరిలను గ్రామంలోని పవిత్ర మైన చర్చి పరిసరాల్లో చెట్టుకు కట్టేసి కర్రలతో దాడి చేసి అదే రోజు మధ్యాహ్నం మరో మారు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్దకు తీసుకుపోయి అక్కడసైతం చెట్టుకు కట్టేసి అసభ్య పదజాలంతో దూసించి అందరి సమక్షంలో అవమాన పర్చి హత్యాయత్నం చేశారన్నారు. బాధితురాలు ముత్తంగి ఫిర్యాదు మేరకు 17న కేసు వివిధ సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి మంగళవారం దాడి చేసిన నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు.

# వరంగల్‌లో వేడెక్కుతున్న కొండా రాజకీయం

## ఎమ్మెల్యే చల్లాపై కొండా ఘాటు విమర్శలు

## పూజలతో కాదు నా ప్రచారంతో ఓడిస్తా

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** మంత్రి పదవి కోసం కాళ్లు మొక్కి కోయదొరకు రూ. 50లక్షలిచ్చి పూజలు చేయించుకున్నావంటూ పరకాల బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ సీనియర్ నేత కొండ మురళీధర్‌రావు విరుచుకుపడ్డారు. తనపై ధర్మారెడ్డి చేసిన వాఖ్యలకు కౌంటర్‌గా వరంగల్ పోచమ్మమైదానం పరిధిలో ఉన్న ఓ ప్రైవేటు హోటల్లో మంగళవారం విలేకరుల సమావేశంలో కొండా మురళీధర్ ఎమ్మెల్యే చల్లాపై తనదైన శైలిలో విరుచుకుపడ్డాడు. గతంలో ప్రగతిసింగారం బ్రిడ్జి కోసం మూడు రోజులు బతిలాడిన విషయం మరిచవా అంటూ చల్లాను సూటిగా ప్రశ్నించారు. తన చిరునవ్వుతో నంది పైపులు అమ్ముకున్న సంగతైనా గుర్తుందా అంటూఔ ఎద్దేవా చేశారు. చలివాగు ప్రాజెక్టు, శాయంపేటలో 14 ఎకరాల్లో మోడల్ కాలేజీ, వంచనగగిరిలో కస్తూర్భా స్కూల్, మోడల్ కాలేజీ కట్టింది మీ అయ్యనా అంటూ మండిపడ్డారు. ఆత్మకూరు పోలీస్టేషన్‌కు స్థలం కొనిచ్చానని కొండా చెప్పుకొచ్చారు. కాళ్ల మొక్కే సంస్కృతి నీది.. కేసిఆర్, కేటీఆర్, మొప్పు కోసం నువ్వు చేస్తున్న విషయం ప్రజలు గమనిస్తున్నారని కార్యకర్తలకు అండగా నిలిచేది కేవలం కొండా నేనని ప్రస్తుమున్న పరిస్థితులలో సమాజంలో జర్నలిస్టులకు రక్షణ పూర్తిగా కరువైందని, ఒక సామాన్య ప్రజానీకం పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల దగ్గర భూములు గుంజుకున్నది బిఆర్ఎస్‌ను అవమానపరిచే వారిపై కేసులు పెట్టించిన సంస్కృతి నీది అంటూ చల్లాపై కొండా మురళీ ధ్వజమెత్తారు. మైసమ్మ సాక్షిగా చెబుతున్న మట్టి దందా, మొరం దందా చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న నిన్ను వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని నిన్ను ఉరికించుడు కాదు. మా కార్యకర్తలు, నాయకులే నిన్ను ఉరికిస్తరని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ తూర్పులో కొండా సురేఖ చేసిన అభివృద్ధి ప్రజలందరికీ తెలుసునని వారే రాభోయే ఎన్నికల్లో కొండా సురేఖను గెలిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నేను ఎవరి కాళ్లు మొక్కను నాకు ఆత్మ అభిమానం ఎక్కువ నేను ధైర్యంగా పరకాలకు వస్తా పార్టీ ఆదేశాలతో ప్రచారం చేస్తా నీకు దమ్ముంటే నీ కార్యకర్తలతో నన్ను ఆపు.. అంటూ కొండా సవాల్ విసిరారు. పరకాలలో ఎవరికి టిక్కెట్ ఇచ్చినా వారి గెలుపుకు పూర్తిగా సహకరిస్తానని తెలిపారు. ఎందుకంటే అక్కడ దొరల పరిపాలన ఉందని నేను చెంచా గిరి చేసేవాన్ని కాదు చల్లా ధర్మారెడ్డి, నువ్వు ఎక్కడికి రమ్మన్నా నేను వస్తా నేను రాజకీయం మొదలుపెట్టను మొదలు పెడితే ఆగనని కొండా మురళీ చంపుతాడని నవీన్‌రాజ్, రాజ్‌కుమార్‌కి తుపాకీ ఇచ్చావు. ఆ గన్మెన్లను మోయడమే వాళ్లకు గగనమవుతుందన్నారు. ఇప్పటికీ ఎప్పటి కార్యకర్తలకు ఇబ్బంది అయితే వాళ్లను కంటికి రెప్పలా చూసుకునేది కొండా మురళి, కొండా సురేఖ అలాగే నా వారసురాలు సుష్మిత పటేల్ మాత్రమేనని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్గొండ రమేష్, మడిపల్లి కృష్ణ, సయ్యద్ వసీం, ఎంపిపి సౌజన్యం, కోడెం శివ, బత్తుల వినోద్, ఎండి. అఫ్జల్, ఎస్కే అఫ్జల్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న కొండ మురళీధర్‌రావు

# తెలంగాణను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

## ● ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9సంవత్సరాలు పూర్తి చేసుకొని 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజల సంక్షేమమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన అనేక పథకాలలో సాధించిన విజయాలను, రాష్ట్ర అభివృద్ధి సగర్వంగా చాటి చెప్పడానికి తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నామని ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎఫ్.సి.ఏ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన వేడుకలను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ గౌతమి, మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రతి తెలంగాణ బిడ్డ తన వంతు పాత్ర పోషించారని, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం గత 9 సంవత్సరాల పాలనలో మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు, రైతుల సంక్షేమమం కోసం రైతుబంధు, రైతు భీమా, చెరువుల పునరుద్ధరణ కొరకు మిషన్ కాకతీయ, వృద్ధులు, దివ్యాంగులు, మహిళా సంక్షేమమం కోసం ఆసరా పెన్షన్లతో పాటు అనేక సంక్షేమాభివృద్ధి పథకాలతో తెలంగాణ రాష్ట్రం అహర్నిశలు ప్రజల కొరకు కృషి చేస్తుందని అన్నారు.

రాష్ట్రంలో చేపట్టి అమలు చేస్తున్న పథకాలను దేశంలోని రాష్ట్రాలు అనుసరిస్తున్నాయంటే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని చెప్పడానికి గర్విస్తున్నాని బాల్క సుమన్ తెలిపారు. జాతీయ స్థాయి గ్రామపంచాయతీ అవార్డులలో టాప్ 20లో 19 అవార్డులు రాష్ట్రానికే వచ్చాయని, ప్రతి రంగంపై ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం తలసరి ఆదాయంంలో విద్యుత్ వినియోగంలో ప్రథమ స్థానంలో ఉందని ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ అందించామని, చెరువులకు పూర్వ వైభవం తెచ్చుకున్నామని తెలిపారు. నేడు ప్రతి తెలంగాణ బిడ్డ ఆత్మగౌరవంతోబ్రతుకుతున్నారని అన్నారు. రైతుల సంక్షేమం కోసం చెన్నూర్ నియోజకవర్గంలో గత రబీ సీజన్‌లో 31వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యంను కొనుగోలు చేశామన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి మౌళిక సాదుపాయాల నడుమ నాణ్యమైన విద్య అందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమం మొదటి విడుతలో జిల్లాలో 248 పాఠశాలలను ఎంపిక చేసి 12 విభాగాలలో 90 కోట్ల రూపాయల అంచనా వ్యంతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పిల్లలకు పోషక విలువలు గల ఆహారాన్ని అందించేందుకు పాఠశాలల్లో రాగి జావ అందించడం జరుగుతుందని, మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 74వేల 171 మందికి అందిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, ఉపాధ్యాయులు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వార్త

ఖర్చు పెట్టాక బాధపడే బదులు, ఖర్చు పెట్టడానికి ముందు పడేబాధను బడ్జెట్ అంటారు.
-వాల్

# ప్రజారోగ్యాన్ని పీలుస్తున్నదెవరు?

జనారోగ్యమే జాతి మహాభాగ్యం. దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు కూడా ఆరోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అందరికి కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. కొన్నివ్యాధులను కొందరు వ్యక్తులు తమకు తాముగా తెచ్చుకొని సమాజంపైకి వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నవిగా చెప్పొచ్చు. కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించు కున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూవీరు అని తేడా లేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా కొత్తకొత్త వ్యాధులు వస్తూనే ఉన్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నా రు.లక్షల సంఖ్యలో ప్రాణాలు వదులుతున్నారు. మొన్న కరోనా రక్కసి సృష్టించిన బీభత్సం నుంచి మానవజాతి ఇంకా కోలుకోలేదనే చెప్పొచ్చు. ఈ వ్యాధిసోకినవారు బయటపడినా ఇంకా దాని ప్రభావం వదిలిపెట్టడం లేదు. గుండెజబ్బులు, లివర్, కిడ్నీ లాంటి అవయవాలపై దాని ప్రభావం చూపడంతో ఇప్పటికీ బయటపడలేకపోతున్నారు. అయితే రోగనిరోధక శక్తి ఉన్నవారు కొంతమేరకు తట్టుకోగలుగుతున్నారని వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. మధుమేహం, గుండెపోటు, రక్తపోటు, వ్యాధులున్నవారు తట్టుకోలేకపోయారు. ఇప్పుడిక వర్షాకాలం ఆరంభం కాబోతున్నది. దీంతో దోమలద్వారా వచ్చే సీజనల్ వ్యాధులు విజృంభించబోతున్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. భారత్‌లో కొవిడ్ తర్వాత అత్యంత ప్రమాదకరమైన వ్యాధుల్లో డెంగ్యూ ఒకటని చెప్పొచ్చు. ప్రధానంగా నైరుతి ఈశాన్య రుతుపవనాలతోపాటు ఈ డెంగ్యూ వ్యాధి కూడా విస్తరించడం సర్వసాధారణమైపోయింది. పగటిపూట మాత్రమే కుట్టే ఎయిడిస్ ఈజిప్టు ప్లయి అనే దోమకారణంగా డెంగ్యూ వ్యాపిస్తుంది. ఈ వ్యాధి వచ్చిన తర్వాత కోలుకోవడం కొంత క్లిష్టతరంగానే మారుతున్నది. ప్రపంచవ్యాప్తంగా యేటా పది, ఇరవై కోట్ల మంది వరకు ఈవ్యాధిబారిన పడుతున్నట్లు ప్రభుత్వ అంచనాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం గుర్తించిన ప్రమాదకర వ్యాధుల్లో ఒకటిగా డెంగ్యూని ప్రపంచ ఆరోగ్యసంస్థ 2019లోనే గుర్తించింది. 2022 లో దేశం మొత్తం మీద నమోదైన డెంగ్యూ కేసుల్లో 60 శాతం తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోనే నమోదయ్యాయి. డెంగ్యూను నియంత్రించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలం కావడం లేదు. ఈ వ్యాధి విస్తరించకుండా నిరోధించేందుకు టీకా కనుగొనే ప్రయత్నాలు ఇంకా ఒక కొలిక్కిరాలేదు. ఇక స్వైన్‌ఫ్లూ, చికెన్ గున్యా లాంటి వ్యాధులు విస్తరిస్తూనే ఉన్నాయి. అయితే శరీరంలో ఇమ్యూనిటీని పెంచు కోవడంతోపాటు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చునని డాక్టర్లు చెబుతున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లేకాదు ఆయుర్వేదిక్, హోమియో అన్ని విభాగాల డాక్టర్లు, వైద్యరంగ నిపుణులందరూ శరీరంలోని ఇమ్యూనిటీని పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెప్తున్నారు. అయితే ప్రజలు ఈ వాస్తవాలు తెలిసి కూడా రోగనిరోధక శక్తిని ఎందుకు పెంచుకోలేక పోతున్నారు. రోగనిరోధకశక్తి ఒక్క రోజు లోనో, ఒక వారంలోనో నెలరోజుల్లోనో పెరిగేది కాదు. బాల్యం నుండి సమతుల్యమైన మంచి పోషకవిలువలు కలిగిన ఆహారాన్ని అందివ్వాలి. ఏ మేరకు అందిస్తున్నామో చెప్పాల్సిన పనిలేదు. పౌష్టికాహార లోపంతో కోట్లాది మంది ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్థాకలితో అలమటిస్తున్న వారే కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుండి వస్తుంది? మరోకపక్క ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ధూమపానం, మద్యపానం వల్ల జరుగుతున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. ప్రపంచ వ్యాప్తంగా అనారోగ్య కారణాల్లో ధూమపానం ఇప్పుడు రెండోస్థానానికి చేరుకున్నది. ధూమపానం చేసేవారికే కాదు వారి చుట్టుపక్కల ఉన్నవారికి కూడా వ్యాధులను వ్యాపింపచేయగలిగే శక్తి దానికి ఉంది. సిగరెట్‌పొగలో 4,800 ప్రమాదకర విషవాయువులున్నట్లు గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణమవుతున్నాయి. ధూమపానాన్ని నియంత్రించేందుకు పాలకులు తీసుకున్న చర్యలు ఆశించిన లక్ష్యాన్ని చేరుకో లేకపోతున్నాయి. ప్రధానంగా ధూమపానం నిషేధం వల్ల జీవనోపాధి కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయం చూపకుండా చట్టాలు చేయడంతో అవి నిరుపయోగంగా మారిపోతున్నాయి. ఇక మద్యపానం కూడా ప్రజా రోగ్యాన్ని కాటువేస్తున్నది. ఇక కల్తీ గురించి ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. ఇలాంటివి ఎన్నో ప్రజల అనారోగ్యానికి కారణాలవుతున్నాయి. రోగనిరోధకశక్తి తగ్గిపోతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో రోగనిరోధక శక్తి ఎలా పెరుగుతుందో, ఎలా పెంచుకోవాలో పాలకులే ఆలోచించాలి.

> చదరంగంలో వలెనే జీవితంలో కూడా ముందుచూపే జయిస్తుంది.
> 
> బెంజమిన్ డిజ్రాయలి

> గొప్ప మేధ నలుగురు నడిచిన దారిలో నడవదు. అది ఇంతవరకూ ఆవిష్కరించని మార్గాలను అన్వేషిస్తుంది.
> 
> లింకన్

## ప్రజావాక్కు



### వ్యవస్థల వైఫల్యం!

రాష్ట్రంలో యువకుల్లో రోజురోజుకు హింసా ప్రవృత్తి పెరిగిపోవడం ప్రతిఒక్కరినీ ఆందోళనకు గురిచేస్తున్నది. సమస్య మూలాల్లోకి వెళితేచట్టాలు, పోలీసువ్యవస్థ తమను ఏమీ చేయలేవన్న ధీమా పెరిగిపోయింది. ఆపైన రాజకీయ అండదండలతో మరింత బరితెగిస్తున్నారు.గతనాలుగు సంవత్సరాలుగా హత్యలు, అత్యాచారాలు, ఇంకా అనేక చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారికి శిక్షలు పడిన దాఖలాలు లేవు. పాలకులు చట్టసభల్లో ఊకదంపుడు, బడాయికబుర్లు చెప్పడం, అందుకు విరుద్ధంగా పోలీసు వ్యవస్థను దుర్వినియోగ పరిచి కేసులను నీరుగార్చే ప్రక్రియ యధేచ్ఛగా కొనసాగుతున్నది. విధి నిర్వహణలో భాగంగా హంతకులను పట్టుకోవడానికి వచ్చిన కేంద్ర సిబిఐ అధికారుల మీదే ఎదురు కేసులు పెట్టిస్తున్నారంటే రాజకీయ అధికార దుర్వినియోగం ఏ స్థితికి వెళ్లిందో ప్రతి ఒక్కరికి అర్థం అవుతున్నది. ఇంకాగొంగట్లో తింటూ వెంట్రుకలు ఏరుకోవడం ఎందుకు? ప్రజాక్షేత్రంలో పాలకులే ముద్దాయిలు?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బాధ్యులను కఠినంగా శిక్షించాలి

రాష్ట్రంలో పలు చోట్ల భారీగా దొంగ ఓట్లు నమోదు అయినట్లు పత్రికల్లో నిత్యం వార్తలు వస్తున్నాయి. అది కూడా ఒకే ఇంటి నంబరుతో, ఒకే తండ్రి పేరుతో వందల సంఖ్యలో నమోదు అయినాయంటే అది ఉద్దేశ్యపూర్వకంగా చేసిన దుశ్చర్య అని స్పష్టంగా తెలుస్తుంది. ఓటర్లజాబితా అనేది ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలకమైనది. ఇలాంటి తప్పుడు జాబితాలతో ఎన్నికైన ప్రతినిధులు మరిన్ని దుర్మార్గాలకు పాల్పడుతున్నారు. ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుంది. ఈ విధంగా దొంగ ఓట్ల నమోదుచేయడంలో బాధ్యులెవరోగుర్తించి శిక్షించాల్సిన బాధ్యత ఎన్నికలసంఘంపై ఉంది.ఎప్పుడో పరిశీలించి తొలగిస్తామని చెప్పడం బాధ్యతారాహిత్యం అవుతుంది.తప్పుచేసిన వారికి తగిన శిక్షపడకపోతే అవే తప్పులు పునరావృతం అవుతాయి.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### అధిక ఫీజులపై ఉక్కుపాదం మోపాలి

పాఠశాలలు పునఃప్రారంభం అయ్యాయోలేదో రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ మొదలైంది. ప్రభుత్వం ప్రైవేట్ స్కూళ్లకు సంబంధించి మూడురకాల ఫీజులను నిర్ణయించింది. అంతకుమించి అదనంగా వసూలు చేసినట్లు తెలిస్తే ఆ స్కూల్ అనుమతులను రద్దుచేస్తామని హెచ్చరించింది.అయినా ప్రైవేట్ స్కూళ్లు ఫీజులు పెంచేశాయి.ముఖ్యమంత్రి ఆదేశించినా విద్యాశాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### యోగాతో లాభమే

జూన్ 21న ప్రపంచ యోగాదినోత్సవం అన్ని దేశాల్లో జరుపుకోవడం యోగా పుట్టినభారత దేశానికి గర్వకారణం. ఈ యేడు భారత ప్రధాని మోడీ అమెరికాలో ఐక్యరాజ్యసమితి ఆవరణలో యోగాకార్యక్రమాలు నిర్వహించబోవడం మరింత హర్షణీయం. ఆరోగ్యానికి బాటలువేసే సహజమార్గమైన యోగాని జనబాహుళ్యంలోకిప్రాచుర్యంలోకితీసుకురావడం,అవగాహన కలిగించి ఆచరణ మార్గంపట్టించడం దేహానికి, దేశానికి లాభదాయకమే. ఈ మధ్యనే ఐసిఎంఆర్ ఆధ్వర్యంలో జరిగిన ఒక పరిశోధన ప్రకారం దేశంలో చక్కెరవ్యాధి, రక్తపోటు, స్థూలకాయం జీవన శైలివ్యాధులు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. రానున్న ఐదేళ్లలో 13 కోట్ల మంది కొత్తగా చక్కెర వ్యాధి బారిన పడే అవకాశాలు ఎక్కువగాఉన్నాయి. ఇప్పటికే దేశం ఈ వ్యాధికి ప్రపంచ రాజధానిగా తయారైంది. కాబట్టి వెంటనే మేలుకుంటే ప్రమాద తీవ్రతను తగ్గించొచ్చు. స్కూల్ దశ నుండే మంచి జీవన శైలి అలవడితే దేహానికి, దేశానికి లాభం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఉద్యోగ రంగాల పట్ల దృష్టి సారించాలి

తెలంగాణ రాష్ట్రదశాబ్ది వేడుకలో భాగంగా జూన్ 20న విద్యాదినోత్సవాన్ని జరిపింది. గత 9 సంవత్సరాలుగా విద్యావ్యవస్థ గాడి తప్పింది. గురుకుల పేరుతో హంగామా చేస్తున్న ప్రభుత్వం ప్రభుత్వబడుల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోలేదు.గత సంవత్సరం నుండి మన ఊరు, మన బడి పేరుతో కొంతమార్పు చేస్తున్నట్టు ప్రచారాలు చేస్తున్నారు. విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు, బట్టలు ఇవ్వలేదు. విద్యార్థులకు సరిపడా టీచర్లను నియమించలేదు. ఉన్న విద్య వలంటీర్లను తొలగించారు. క్రమంతప్పకుండా టెట్ డీఎస్సీ నోటిఫికేషన్లు జారీచేయాలని నిబంధనలు ఉన్నగత 9 సంవత్సరాలుగా ఈ నోటిఫికేషన్స్‌పట్ల తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారు. ప్రభుత్వంఇప్పటికైనావిద్య,ఉద్యోగరంగాలపట్లదృష్టి సారించాలి.

-రావుల రామ్మోహన్‌రెడ్డి,హైదరాబాద్

### పెరుగుతున్న నేరాలు

నేరాలు, హత్యలురోజురోజుకి పెరిగిపోతున్నాయి.తమకి, తమ కుటుంబానికి అన్యాయంచేశారనే కారణం వల్ల, ప్రేమవ్యవహారాలవల్ల హత్యలు చేసి జైళ్లలో మగ్గిపోతున్నారు. తమను పోలీసులు పట్టుకోరనే భావనతో హత్యలు చేస్తూ ఉండవచ్చు. కానీ సెల్‌ఫోన్ లొకేషన్, సిసికెమెరాల సహాయంతో పోలీసులు సులభంగా పట్టుకుంటారనే విషయాన్ని గుర్తించి హత్య అనే ఆలోచన రాకుండా బతకడం మంచిది.

-ఎస్.కె. యాకుబ్‌పాషా, ఖమ్మం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఏరువాక సాగేదెలా! సాగునీరు పారేదెలా?

**ఈ యేడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రైతులకు కష్టాలు మొదలయ్యాయి. తొలకరి వర్షం పడిన వెంటనే విత్తనాలు వేసుకోవచ్చని ఎదురుచూస్తున్న రైతులకు ఆదిలోనే హంసపాదు ఎదురవుతోంది. వర్షాలు ఆలస్యంగా పడితే పంటలు చేతికొచ్చే సమయంలో వర్షాలు లేకపోతే సరైన దిగుబడి రాక రైతన్నలు నట్టేట మునిగే ప్రమాదం ఉంది. ఏదేమైనప్పటికీప్రకృతి రైతులపై కన్నెర్ర చేయడంతో ఆందోళన పరిస్థితి నెలకొంది. జూన్ నెల చివరికి వచ్చినా నేటికీ పగలంతా ఎండకాలంలా విపరీతమైన ఎండలు, వడగాల్పులు వీస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో చిన్న, సన్నకారు రైతులు పొలాలకు ముందుగానే కౌలు చెల్లించారు. సకాలం లో వర్షాలు రాకపోతే సరైన పంటలు రాక పెట్టుబడుల కోసం చేసిన అప్పులు ఎలా చెల్లించాలోనని కౌలు రైతులు చర్చించుకుంటున్నారు.**



డా.సంగని మల్లేశ్వర్

దేశవ్యాప్తంగా ఎండ తీవ్రత కొనసాగుతూనే ఉంది. వడగాల్పులు వీస్తున్నాయి. తెలంగాణలో చుక్కవర్షం లేక రైతులు అల్లాడిపోతున్నారు. రోహిణికార్తెలో పడుతాయనుకున్న వర్షాలు మృగశిరకార్తె ముగిసినా చినుకు జాడలేదు. వర్షం చుక్క కోసం జనం ఆకాశంవైపు ఆశగా చూస్తున్నారు. జూన్‌లో జోరుగా పడాల్సిన వానలు నెలాఖరొచ్చినా కరుణించడం లేదు. రుతుపవనాలు వచ్చాయని ఆశపడుతున్న అన్నదాతలకు అన్నమో రామచంద్రా అనేంత పని చేస్తున్నాయి. ఖరీఫ్ ప్రారంభంలో అక్కడక్కడా కురిసిన వర్షాలు ఆ తరువాత జాడలేకుండా పోయాయి. వేడి గాలులతో ఎండలు తీవ్రంగా కొడుతున్నాయి. కొంత మెత్తబడే వరకు రైతులు కొన్ని చోట్ల బాయిలకాడా నార్లుపోసుకున్నారు.పత్తి విత్తనం నాటినారు. మొలకెత్తక, ముఖం చాటేస్తున్న మేఘం రైతులను నిలువునా కుంగదీస్తోంది. అనేక ప్రాంతాల్లో వేసవి వాతావరణం సాయంత్రం ఏడుగంటలు అయినా పొద్దుకుక్కడం లేదు. సాధారణంగా నైరుతి సీజన్‌లో ఖరీఫ్ పనుల ప్రారంభానికిజూన్‌లో కురిసే వర్షాలు ఎంతో కీలకం. అటువంటిది ఆరుద్రకార్తె వచ్చే వరకు కూడా దేశవ్యాప్తంగా 159 మి.మీ వర్షపాతానికి కేవలం 104.3 మి.మీ. (34మిమీ లోటు) మాత్రమే నమోదైంది. సాధారణం కంటే దక్షిణాదిన 30.మి.మీ మధ్యభారతంలో 36.మి.మీ వాయవ్య భారతంలో 34 మి.మీ తూర్పు ఈశాన్య భారతంలో 35.మి.మీ తక్కువ వర్షం కురిసింది. దేశంలో ఒక్క తూర్పు రాజస్థాన్, జమ్మూకాశ్మీర్‌లో మాత్రమే సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. విదర్భలో 74 శాతం, తూర్పు మధ్య ప్రదేశ్‌లో 66, జార్ఖండ్‌లో 60, ఢిల్లీ,పశ్చిమ యూపీలో 62 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. ప్రకృతి వైపరీత్యాల నుంచి రైతన్నలను కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో ముందస్తు పంటలకు సిద్ధం కావాలన్న తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు సిద్ధం చేసినా ఫలితం లేకుండాపోయింది. ఖరీఫ్‌కు జూన్‌లో వర్షాలే కీలకం. తెలంగాణలో కొన్ని చోట్ల అసలు వర్షమే లేకపోవడంతో వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టక గందరగోళంలో పడ్డారు. దేశవ్యాప్తంగా తీవ్ర వర్షాభావం కొనసాగింది. రుతుపవనాలొచ్చినా కనుకరించని మేఘాల వల్ల దిగులుగా చినుకు జాడకోసం రైతులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి. ఈ యేడాది రుతుపవనాలు సాధారణం కంటే వారం ఆలస్యంగా జూన్‌లో కేరళను తాకాయి. ఆ తర్వాత అరేబియా సముద్రంలో ఏర్పడిన తుఫాను రుతుపవనాల విస్తరణకు అడ్డంకిగా మారడంతోపాటు అటు అరేబియా సముద్రం, ఇటు భూ ఉపరితలంపై తేమను దొంగిలించింది. ఆ తరువాత రుతుపవనాలు పుంజుకున్నా ఆశించిన వర్షాన్ని ఇవ్వలేదు. దక్షిణాది మొత్తానికి రుతుపవనాలు విస్తరించాయని చెప్పడమే తప్ప చినుకు కురిసిన దాఖలాలు మచ్చుకు కూడా కనిపించలేదు. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీని రుతుపవనాలు తాకాల్సి ఉండగా జాప్యం అవుతుంది. శాస్త్రవేత్తలకైతే అంతుపట్టడం లేదు. మరో నాలుగైదు రోజులు పడుతుందని జ్యోతిష్యం చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో దుర్భిక్షంగామారింది. రెండు రాష్ట్రాల్లో చూసుకుంటే తెలంగాణలో ఈ సీజన్‌లో నిన్నటి వరకు ఏపిలో సాధారణం కంటే 31 శాతం, తెలంగాణలో 37 శాతం లోటు వర్షపాతం నమోదైంది.ఎండల కారణంగా వ్యవసాయంతోపాటు నడుస్తున్న ఏసిలకు, ఫ్యాన్‌లకు కరెంట్ బిల్లులు కట్టలేక జనం గగ్గోలు పెడుతున్నారు. బిపరిజోయ్ తుఫానులు ప్రతిబంధకాలుగా మారాయి. మండుతున్న ఎండలను చూసి కాలు బయట పెట్టలేని పరిస్థితి. జాడలేని రుతుపవనాలతో తెలంగాణలోని కోల్‌బెల్ట్ ఏరియా నిప్పుల కొలిమిలా మండుతోంది. జూన్ చివరివారంలో దడపుట్టిస్తున్న ఎండలు, వడగాల్పులు మరో మూడు రోజులు కొనసాగనున్నాయి. వర్షం ఎప్పుడు పడుతుందా అని ఆకాశం వైపు చూస్తున్నారు. కదలని నైరుతి, 'తొలకరి పలకరింపు' మరింత ఆలస్యం అవుతుందనే భావంతో రైతన్నలు డీలా పడిపోయారు. సాధారణంగా ప్రతి యేడాది తొలకరి చినుకులు కురిసినవెంటనే రైతన్నలు తమ పొలాల్లో విత్తనాలను వేసుకొని పంటల సాగులో నిమగ్నమయ్యేవారు. ఈ యేడాదికూడా తొలకరి వర్షాలు వస్తాయని వేసవిలో రైతులు పొలాలను దుక్కులు దున్ని, గతంలో వేసిన పంట వ్యర్థాలను తీసివేశారు. పొలాలను సేద్యాలు చేసుకొని సాగుకు సిద్ధం చేసి తొలకరి వర్షాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. పలు గ్రామాల్లో రైతులు ఖరీఫ్ సాగు కోసం వేసవిలోనే పొలాలను సిద్ధం చేసుకుని తొలకరి చినుకులు కురిసిన వెంటనే పలు రకాల విత్తనాలు వేసే విధంగా గత మే నెలలో కురిసిన వర్షాల కారణం గా రైతన్నలు తమ పొలాలను సిద్ధం చేసి తొలకరి చినుకులు పడిన వెంటనే విత్తనాలు వేయాలన్న సంకల్పంతో ఇప్పటికే విత్తనాలను కూడా అప్పులు చేసి తెచ్చి పెట్టుకున్నారు. అయితే ఆదిలోనే వర్షాలు లేక రైతన్నకు కష్టాలు మొదలయ్యాయి. గత సంవత్సరం ఈ సమయం కల్లా మండలంలో రైతులు విత్తనాలు వేయడంతోపాటు మొలకలు కూడా వచ్చి వ్యవసాయ పనుల్లో బిజీగా గడుపుతూ ఉన్నారు. ఈ యేడాది మాత్రం ప్రతిరోజు సాయంత్రం సమయంలో మేఘాలు ఊరిస్తూ, వీస్తున్న గాలులకు రైతన్నలు వర్షాలు పడుతాయన్న ఆశతో ఎదురుచూస్తున్నారు. ఎంతకు వాతావరణంలో మార్పులు అగుపడకపోయే సరికి నిరాశ చెందుతున్నారు. ఈ యేడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రైతులకు కష్టాలు మొదలయ్యాయి. తొలకరి వర్షం పడిన వెంటనే విత్తనాలు వేసుకోవచ్చని ఎదురుచూస్తున్న రైతులకు ఆదిలోనే హంసపాదు ఎదురవుతోంది. వర్షాలు ఆలస్యంగా పడితే పంటలు చేతికొచ్చే సమయంలో వర్షాలు లేకపోతే సరైన దిగుబడి రాక రైతన్నలు నట్టేట మునిగే ప్రమాదం ఉంది. ఏదేమైనప్పటికీప్రకృతి రైతులపై కన్నెర్ర చేయడంతో ఆందోళన పరిస్థితి నెలకొంది. జూన్ నెల చివరికి వచ్చినా నేటికీ పగలంతా ఎండకాలంలా విపరీతమైన ఎండలు, వడగాల్పులు వీస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో చిన్న, సన్నకారు రైతులు పొలాలకు ముందుగానే కౌలు చెల్లించారు. సకాలంలో వర్షాలు రాకపోతే సరైన పంటలు రాక పెట్టుబడుల కోసం చేసిన అప్పులు ఎలా చెల్లించాలోనని కౌలు రైతులు చర్చించుకుంటున్నారు. తొలకరి పలకరింపు లేక రాష్ట్రంలో కొనసాగుతున్న గ్రీష్మతాపం తొలకరి కోసం రైతుల ఎదురుచూపులు కొనసాగుతున్నాయి. గతనెలలో కురిసిన వర్షాలతో తొలకరి సాగుకు సన్నద్ధం అవుతున్న రైతులు వర్షం కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. కొన్ని చోట్ల విత్తనం, మరికొన్ని చోట్ల దుక్కులు దున్ని ఎదురు చూస్తున్నారు. ఈనెల చివరి వారంలో రుతుపవనాల గమనంపై స్పష్టత రానుంది. గతంలో ఈదురు గాలులు, అకాల వర్షాలు, వడగండ్ల జడివానలతో నష్టపోయిన రైతన్నలను ముందుగా ప్రిపేర్ చేస్తే రోహిణికార్తె, మృగశిర కార్తెలో ఫలితం లేకుండాపోయింది. 30 రోజులు గడిచినా తొలకరి జల్లుల జాడ కనిపించడం లేదు. మృగశిరకార్తెలో కూడా ఎండలు మండే పరిస్థితి ఈ సంవత్సరం కనిపిస్తుంది. పూర్వం కప్పలకి పెళ్లి చేసి ఊరంతా ఊరేగింపుగా ఊరేగిస్తే వర్షాలు కురిసేవనీ, ఏపి కొత్తపేట మండలంలో కప్పలకు పెళ్లి చేసినట్లు చెప్పున్నారు. భానుడు శాంతించాలి. నైరుతి రుతుపవనాలు త్వరగా రావాలని పూజలు నిర్వహిస్తున్నారు. ●



# చైనాకు రష్యా,ఉత్తరకొరియా తోడ్పాటు

కనుమ ఎల్లారెడ్డి

ఏనాడూ చైనాకు రష్యాసహకారం ఇవ్వలేదు. ఉత్తర కొరియా అడపాదడపా మద్దతు ఇచ్చినా రష్యా దూరంగా ఉండేది. అయితే మారుతున్న పరిణామాల దృష్ట్యా చైనాకు రష్యాదగ్గర అవుతున్నట్లు కనపడుతోంది. ఇటీవల చైనా అధ్యక్షుడికి డెబ్బై ఏళ్లు నిండిన సందర్భంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రత్యేకంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు అందించారు. అయితే ఇది గతంలో లేదు. ఉక్రెయిన్‌తో యుద్ధం వచ్చినప్పటి నుంచి రష్యాను కొన్ని దేశాలు పక్కన పెట్టాయి. అది తెలిసే రష్యా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు దగ్గర కావాలని, చైనా, రష్యా నుంచి భాగస్వామ్యదేశాలుగా ఉండాలని ఒకరికొకరు తమ ప్రయత్నాలను ముమ్మరంచేశారు. ఈ దిశలో మాస్కో,బీజింగ్ మరింత దగ్గరగా వచ్చాయని మనస్నేహం పటిష్టంగా ఉంటుందని పుతిన్ తన సందేశంలో పేర్కొన్నారు. ఇందుకు చైనా అధ్యక్షుడు చేసే ప్రతి ప్రయత్నాన్ని పుతిన్ ప్రశంసించారు. జిన్‌పింగ్ చేసే కృషి వల్లనే మా మధ్యసయోధ్య పెరిగిందని ఒకరికొకరు నమ్మకంగా, విశ్వాసంగా ఉన్నామని వెల్లడించారు. సుదీర్ఘకాలం చైనాకు అధ్యక్షుడిగా వ్యవహరించడం రాజకీయ పరిణితి చెందిన నాయకునిగా అన్ని విషయాలలో ఆయనకు పట్టుఉందని ఓ బలమైన దేశం, మరో బలమైన దేశంతో సఖ్యతతో, సామరస్యంగా మెలగడం గొప్ప చర్యఅని జిన్‌పింగ్‌కు ఉన్నటువంటి ఆదరణ చైనాలో స్పష్టమైందని పుతిన్ వ్యాఖ్యానించారు. ఆయన సారథ్యంలో చైనా అన్ని రంగాల్లో పుంజుకుందని, ముఖ్యంగా పౌరుల జీవన ప్రమాణాలు క్రమక్రమంగా పెరుగుతున్నాయని, విశ్వంలోబీజింగ్ స్థాయి, స్థానం బలపడుతోందని రష్యా అధ్యక్షుడు చెప్పడం గమనార్హం. రెండు దేశాల మధ్య సహకారం బలపడుతోందని ఇది ఆశించిన స్థాయిలో మరింత బలోపేతం కావాలని పుతిన్ వక్కాణించారు. పుతిన్ చైనా గురించి ఎన్నడూ ఇలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఇప్పుడు చైనాతో సంబంధాలు బలపడడంతో ఆ దేశానికి దగ్గరకావాలని కాంక్షిస్తున్నారు. అదేవిధంగా జిన్‌పింగ్‌కు ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జంగ్ ఉన్ కూడా డెబ్బైవ జన్మదిన శుభాకాంక్షలు అందించారు.కిమ్‌జింగ్ ఉన్ అసాంతం చైనా అధ్యక్షుడిని ప్రశంసలతో ముంచెత్తాడు. విశ్వవ్యాప్తంగా చైనా స్థానం దృఢతరంగా ఉందని ఒకేమహత్తర శక్తివంతమైన నాయకత్వాన్ని ఆయన కొనసాగిస్తున్నారని చైనా ప్రపంచ దేశాలకు ఒక మార్గదర్శిగా ఉండగలదని, రాబోయే రోజుల్లో చైనా ఒక బలమైన స్థానం పొందగలదని తన సందేశంలో పేర్కొన్నాడు. అంతేగాక ఆయన ఒకే నిరంతర శ్రామికుడు ఉత్సాహవంతమైన ఆయన హయాంలో చైనా కమ్యూనిస్టు పార్టీ బలం పుంజుకుందని కిమ్ అభినందనలతో ముంచెత్తాడు. చైనా తన పరిధిని విస్తరించుకుంటుందని ఆ దేశంతో మా స్నేహం బలపడాలని కోరుకుంటున్నట్లు కిమ్ పేర్కొన్నారు. జాతీయ స్థాయిలోనేకాక అంతర్జాతీయపరంగా చైనా శక్తివంతమైన దేశంగా ఉందని, ఆ దేశంతో మాకు తోడ్పాటు, సహకారం సహాయం అవసరమని మీ నాయకత్వంలో చైనా అగ్రదేశంగా దూసుకుపోవాలని కిమ్ తన సందేశంలో పేర్కొన్నారు. అందుకు సూచనగా కిమ్ చైనా అధ్యక్షునికి 'పూలు' పంపారు.పూలు పంపడంలో ఉద్దేశ్యం ఏమనగా చైనాకు ఇక ఎదురు ఉండదు. చైనాతో ఎల్లప్పుడూ మేము స్నేహితులుగానే ఉంటామని తెలుస్తోంది. ఈ మేరకు కొరియా వార్త సంస్థ కూడా చైనా అధ్యక్షుడి గురించి ఆయన నాయకత్వ పటిమను వెల్లడించింది. జిన్‌పింగ్ పుట్టిన రోజు సందర్భంగా వైట్‌హౌస్ కాని, భారతదేశం కానీ ఏమాత్రం స్పందించలేదు. రష్యా, చైనా స్నేహం భారత్ గమనిస్తోంది. భారత్‌తో స్నేహాన్ని రష్యా ఎప్పుడూ వదులుకోదు. అది రష్యాకు కూడా తెలుసు. అయితే చైనా దృక్పథం వేరు.ఆసియా ఖండంలో భారత్ ప్రాభవాన్ని తగ్గించాలని చైనా తలుస్తోంది.అందు నిమిత్తమే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు రావాల్సిన శాశ్వత స్థానానికి ప్రధాన అడ్డంకి చైనాయే. ఒకదశలో అమెరికా ఒప్పుకున్నా వీటోఅధికారంతో చైనా తన పవర్ చూపిస్తుంది. భారత్ అంటేనే చైనాకు గిట్టదు. అదే విధంగా ఉత్తరకొరియాకు కూడా భారత్‌తో సరైన సంబంధాలు లేవు. ఆసియా ఖండంలో ఈ మూడు దేశాలు ఉన్నా చైనా, ఉత్తరకొరియా ఎప్పుడూ భారత్‌కు వ్యతిరేకమే. ఇప్పుడు చైనాకు అండగా రష్యా చేరడంతో చైనాకు కొత్త ఊపు వచ్చినట్లు అయింది. రష్యాను దగ్గరకు తీసుకుంటే అమెరికాను ఏకాకి చేయవచ్చని చైనా ఆలోచనగా ఉంది.కాని అది అంత సులభంకాదు. ప్రపంచంలోనే అత్యంత బలవంతమైన దేశం అమెరికా.విశ్వంలో అన్నిదేశాలు ఏకమైనా, అమెరికా చెక్కు చెదరదు. అందుకే చైనా, రష్యా, ఉత్తరకొరియా, దేశాల తోడ్పాటు కోరుకుంటోంది. చైనా, రష్యా బంధం ఎన్నాళ్లు ఉంటుందో తెలియదు. పుతిన్‌కు జిన్‌పింగ్ వైఖరి తెలుసు. గతంలో భారత్‌తో చేసుకున్న పంచశీల ఒప్పందానికి తూట్లు పొడిచిన సంగతి కూడా పుతిన్‌కు అవగతమే. అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ రష్యా భారత్‌ను విడువదు. భారత్‌తో స్నేహభగ్నం కావాలని జిన్‌పింగ్ ఆలోచన ఉండొచ్చు. అయితే అదంతా అనుకున్నట్లుగా జరగదు. ●

# రోడ్డు ప్రమాదాలను నియంత్రించలేమా?

డి.జె.మోహనరావు

ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి ప్రయాణించాలంటే తన కాళ్లనే నమ్ముకున్న మనిషి చక్రం ఆవిష్కరణతో సులువుగా, వేగంగా, సుఖవంతంగా తన గమ్యాన్ని చేరుకునే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని వ్యక్తిగత ప్రయాణం కోసం బస్సులు, కార్లు, ఆటోలు, మోటారు సైకిళ్లు, సరుకు రవాణా కోసం లారీలు, లగేజీ వ్యాన్లు, మొదలైన వాటిని ఉపయోగించే స్థితికి చేరుకోవడానికి ఎన్నో యేళ్లు పట్టింది. దీనికిగాను ఇరుకు రహదారుల నుండి విశాలమైన రహదారులను నిర్మాణం చేసుకొన్నాడు. ప్రస్తుత పరిస్థితుల్లో సుమారు అందరూ వివిధ అవసరాల కోసం ప్రయాణాలు చేస్తున్నారు. ఈ క్రమంలో కొన్నిసార్లు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిలో ఎక్కువ ప్రమాదాలు నిర్లక్ష్యం వల్లనే జరుగుతున్నాయి. మనదేశంలో ప్రతిరోజూ ఎంతోమంది రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇందులో స్వల్పమైన గాయాలతో గట్టెక్కిన వారు కొందరు తీవ్ర గాయాలతో శరీరంలోని కొన్ని భాగాలను కోల్పోయిన వారు మరికొందరు కాగా చాలా మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోతున్నారు. కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీవారి 2022-23 సంవత్సరం విడుదల చేసిన నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా ద్విచక్ర వాహనాలు, కార్లు,జీపులు,టాక్సీలు, బస్సులు, సరుకు రవాణా చేసేలారీలు, టిప్పర్లు మొదలైనవి ఇతర వాహనాలతో మొత్తంకలిపి 2003వ సంవత్సరంలో 67,007 ఉండగా 2020వ సంవత్సరానికి 3,26,299 వాహనాలు రిజిస్టర్ కాబడి ఉన్నాయి. జాతీయ రహదారులు,రాష్ట్ర రహదారులు, జిల్లా, ఇతర రహదారులతో కలిపి సుమారు 63.32లక్షల కిలో మీటర్ల పొడవు కలిగి ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద రోడ్లు కలిగి ఉన్నది మన భారతదేశం. 2005 సంవత్సరంలో జరిగిన 4,39,255రోడ్డు ప్రమాదాలలో 4,65,282 మందిగాయపడగా, 94,968 మంది మరణించారు. అదే 2021 సంవత్సరం వచ్చేసరికి మొత్తం 4,12,432 రోడ్డు ప్రమాదాలలో 3,84,448 మంది గాయపడగా,1,53,972 మంది చనిపోయారని ఈ నివేదిక పేర్కొంది. ఇందులో 1,28,825 (31.2శాతం) ప్రమాదాలు జాతీయ రహదారులలో 96,382 (23.4శాతం) ప్రమాదాలు రాష్ట్ర రహదారుల్లో 1,87,225 (45.4) ప్రమాదాలు మిగిలిన రహదారుల్లో జరుగుతున్నాయి. ఇక మరణాల విషయం చూస్తే 35.8 శాతం జాతీయరహదారులపై 24.6శాతం రాష్ట్ర రహదారులపై 39.6 శాతం ఇతర రోడ్లపై జరుగుతున్నాయి. తమిళనాడు రాష్ట్రంలో అత్యధికంగా జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అత్యధికంగా రోడ్డు ప్రమాదాలలో చనిపోతున్నారని కేంద్ర మంత్రిత్వశాఖ నివేదిక బట్టి తెలుస్తుంది. దురదృష్టకరం ఏమిటంటే మొత్తం మరణాల్లో 67 శాతం మంది 15సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య



వయస్సు కలిగినవారే ఉన్నారు. 2020 సంవత్సరంలో 36 శాతంగా ఉన్న మరణాలు 2021 సంవత్సరంలో 37.3 శాతంగా పెరగడం ఆందోళన కలుగచేస్తుంది. 2022 డిసెంబరులో విడుదల చేసిన నివేదిక ముందుమాటలో తెలిపిన సమాచారం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో మరణించిన ప్రతి మందిలో ఒక్కరు భారతీయుడే ఉంటున్నారు. ఈ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన, అవయవాలను కోల్పోయిన, మరణించిన వారి కుటుంబాలకు నష్టం వాటిల్లడమే కాకుండా,దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడడం వలన అభివృద్ధి కొంత మేర క్షీణించే ప్రమాదం ఉంది. ప్రధానమైన కారణం వాహనాలు అతివేగంగా నడపడం. కార్లలో సీటుబెల్టు పెట్టుకోకపోవడం, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, మద్యంతాగి వాహనాలు నడపడం, లారీలను క్లీనర్లు డ్రైవ్‌చేయడం, సెల్‌ఫోన్లలో మాట్లాడుతూ వాహనాలు నడపడం, ఇయర్‌ఫోన్లు లేదా బ్లూటూత్‌లు ధరించి వాహనాలు డ్రైవ్ చేయడం, కాలం చెల్లిన, భద్రతా ప్రమాణాలు లేని వాహనాలలో ప్రయాణం చేయడం. ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం, కండిషన్ లేని వాహనాల్లో ప్రయాణం, అర్ధరాత్రి దాటిన తరువాత కూడా నడపడం,డ్రైవర్లు పూర్తిస్థాయిలో నిద్రపోకపోవడం, ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన లేకపోవడం, రోడ్లపై నోపార్కింగ్ జోన్‌లో వాహనాలు నిలపడం, జంక్షన్లలో సిగ్నల్స్ పాటించకపోవడం, డ్రగ్స్‌తీసుకొని వాహనాలు నడపడం, కార్, బైక్‌లతో రేసింగ్‌లలో పాల్గొనడం, వయసు మళ్లిన వారు డ్రైవ్ చేయడం మొదలైన కారణాల వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్నో చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా మోటార్ వెహికల్ చట్టం (సవరణ) 2019 చట్టాన్ని తీసుకువచ్చింది. అలాగే జాతీయ రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా ఏ ప్రదేశాలలో జరుగుతున్నాయో గుర్తించి ఐఆర్‌ఏడి ఇడిఎఆర్‌ల సహాయంతో అంతర్జాతీయస్థాయి పద్ధతులతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. పరిమితికి మించిన వేగంతో వాహనాలను నడుపరాదు. మద్యతాగి డ్రైవింగ్ చేయరాదు. ఎప్పటికప్పుడు వాహనాల ఇంజన్లను తనిఖీలు చేయించుకోవాలి. కార్లలో సీట్‌బెల్ట్ పెట్టుకోవాలి. అర్ధరాత్రి తరువాత వాహనాలు నడుపరాదు. ట్రాఫిక్ రూల్స్‌ని పాటించాలి. రాంగ్‌రూట్‌లో వెళ్లరాదు.మలుపుల దగ్గర నిదానంగా వెళ్లాలి.ఎప్పటికప్పుడు కళ్లను పరీక్షించుకోవాలి. రాత్రిపూటపార్కింగ్ దగ్గర మాత్రమే వాహనాలు ఆపాలి. వాహనాలను ఓవర్టేక్ చేయవలసి వస్తే జాగ్రత్తగా నడపాలి. జీబ్రా క్రాసింగ్‌ల దగ్గర, పాఠశాల దగ్గర, జనసమూహం ఎక్కువగా ఉన్న దగ్గర నెమ్మదిగా వెళ్లవలెను. మైనర్లు డ్రైవింగ్ చేయకూడదు. యువకులు రేస్ల జోలికి పోకూడదు. ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన పెంచుకోవాలి. లారీలను లైసెన్స్‌లేని వారు నడుపరాదు. ద్విచక్రవాహదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదు. వీటిని అతిక్రమించిన వారిపై సంబంధిత అధికారులు చర్యలుతీసుకోవాలి. పెద్దపెద్ద ప్రమాదాలు జరగడానికి కారణమయ్యేవారిపై కేసులుపెట్టి వారి లైసెన్సులు రద్దు చేయాలి. పాదచారులుకూడా రోడ్డుపై నడిచేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ●

## బంతి అనుకుని బాంబ్‌తో ఆట.. చిన్నారులకు గాయాలు!



**కోల్‌కతా, జూన్20:** పిల్లలు బంతితో ఆటాడుకుంటుండగా బాంబు పేలి ఐదుగురు చిన్నారులు గాయపడ్డారు. అయితే బంతి అనుకుని బాంబుతో ఆటలాడుతుండగా పేలుడు సంభవించింది. ఈ షాకింగ్ ఘటన పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ఇమామ్‌నగర్‌లోని ఓ మామిడి తోటలో ఆడుకోవడానికి పిల్లలు వెళ్లారు. వారికి అక్కడ బంతి ఆకారంలో ఉన్న ఓ వస్తువు దొరికిందని,దానితో ఆటలాడుతుండగా బాంబుపేలిందని చెప్పారు. దీంతో ఐదుగురు చిన్నారులకు గాయాలయ్యాయని తెలిపారు. తక్షణమే చిన్నారులను చికిత్స కోసం బెనియాగ్రామ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఘటన గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. పరక్కా పోలీస్ స్టేషన్ అధికారి దేబ్రబత చక్రవర్తి ఆధ్వర్యంలో పోలీస్ బృందం ఘటనా స్థలిలో క్షుణ్ణంగా పరిశీలించింది. ఇదిలాఉండగా, బాంబు పేలుడు ఘటనతో మమతా బెనర్జీ ప్రభుత్వంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఆటస్థలంలో బాంబు పేలుడు ఘటనతో రాష్ట్రంలో శాంతి భద్రతల్లో డొల్లతనం మరోసారి రుజువైందని విపక్షాలు మండిపడుతున్నాయి. బెంగాల్‌లో పంచాయతీ ఎన్నికల నామినేషన్ వేళ పలు ప్రాంతాల్లో బాంబులు, రాళ్ల దాడుల వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇటీవల అల్లర్లు జరిగిన దక్షిణ 24 పరగణాల్లో పర్యటించిన బెంగాల్ గవర్నర్ సివి ఆనంద్‌బోస్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతి భద్రతల విషయమై టిఎంసి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

# జెఇ అమీర్ ఖాన్ ఇంటికి సీలు వేసిన సిబిఐ

### ఇంట్లో సోదాలు, రహస్యంగా విచారణ
### దుర్ఘటన వెనుక కుట్ర ఉందని ఆధారాలు సేకరించిన సిబిఐ?
### ఒడిశా బహనాగా రైలు దుర్ఘటన



**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఒడిషాలోని బాలాసోర్ జిల్లా బహనాగా రైలు దుర్ఘటనలో మరో కీలక పరిణామం చోటు చేసు కుంది. ఈ కేసును విచారిస్తున్న సిబిఐ అధికారులు బహనాగా వద్ద గల బాలేశ్వర్ సిగ్నల్ జేఈ అమీర్ ఖాన్ ఇంటికి సీలు వేయడంతో పాటు అతని ఇంట్లో సో దాలు చేబట్టి రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు. ఈ దుర్ఘటన వెనుక కుట్రకోణం వుందని మొదటి నుంచి రైల్వే శాఖ అనుమానిస్తున్నట్లుగానే దీనికి సంబంధించి సిబిఐకి కీలక ఆధారాలు లభించాయని సమాచారం.

ఈ నెల రెండవ తేదీన జరిగిన బహనాగా రైలు దుర్ఘటన 292మంది ప్రయాణీకులను బలిగొనడం తెలిసిందే. హౌరా నుంచి చెన్నై వస్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు బహనాగా స్టేషన్‌లో వున్నట్లుండి లూప్ లైన్‌లో ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొనడం విదితమే. ఈ ఘటనలో 1200 మంది వరకు గాయపడ్డారు.

ఈ ఘటనలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు లోకో పైలట్ గుణనిధి మహంతి తీవ్రంగా గాయపడి కోలుకోగా అతన్ని కలిసేందుకు కుటుంబ సభ్యులకు ఇప్పటి వరకు అనుమతి ఇవ్వక పోవడం ట్విస్ట్‌గా చెప్పాలి. ఈ ఘటనపై మొదట రైల్వే సేఫ్టీ కమిషనర్ విచారించి సిగ్నల్ టాంపరింగ్ వల్ల కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు అనూహ్యంగా లూప్‌లైన్‌లో దూసుకుపోయి గూడ్స్ రైలును ఢీకొందని తేల్చింది. ఇందులో కోరమాండల్ ఎక్స్ ప్రెస్ రైలు లోకో పైలట్ తప్పిదం లేదని కూడా అధికారులు తేల్చారు. అనంతరం ఈ ఘటనపై రైల్వేశాఖ సిబిఐ విచా రణకు కోరగా కేంద్రం ఆ మేరకు ఆదేశాలు ఇచ్చింది. దీనిపై సిబిఐ జూన్ ఆరవ తేదీన సిబిఐ విచారణ మొదలవగా రెండువారాలుగా సాగుతున్న ఈ దర్యాప్తులో సోమవారం నాడు అనూహ్యఘటన చోటుచేసుకుంది. బహనాగా స్టేషన్ సమీపంలోని బాలేశ్వర్‌లో జూనియర్ సిగ్నల్ ఇంజినీర్ (జేఈ) అమీర్ ఖాన్ ఇంటికి సిబిఐ అధికారులు సీల్ వేశారు. రైల్వేలో జేఈ స్థాయిలో పనిచేసే ఇంజినీర్లు పాయింట్ మిషిన్లు, ఇంటర్ లాకిం సిస్టమ్స్‌లు, సిగ్నల్‌లతో సహా సిగ్నలింగ్ పరికరాల ఏర్పాటు, నిర్వహణ, మరమ్మతులకు సంబంధించిన విధులు నిర్వహిస్తారు.

రైళ్లు ఒకచోటు నుంచి మరోచోటుకు సాఫీగా వెళ్లేందుకు ఇవే కీలకపాత్ర వహి స్తాయి. ఇంతటి కీలక పాత్రలో వుండే జేఈ అమీర్ ఖాన్ ఇంటిని సిబిఐ అధికారులు సీలు వేయడంతో పాటు అతని ఇంట్లో అతని సమక్షంలోనే సోదాలు నిర్వహించడం కల కలం రేపింది. బహనాగా దుర్ఘటనకు ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ సిస్టం తారుమారు చేయడం ప్రధాన కారణంగా తేలడంతో ఇందులో అమీర్‌ఖాన్ పాత్ర వుందని సిబిఐకి ఆధారాలు లభించినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే జేఈ అమీర్‌ఖాన్ ఇంట్లో సోదాలు నిర్వహించి, అతని ఇంటికి సీల్ వేసిన అధికారులు అతడిని రహస్య ప్రాంతంలో సుదీ ర్ఘంగా విచారించారు. అమీర్ ఖాన్‌ను విచారించిన సిబిఐ అధికారులు ఇదే సమయంలో సోరోలోని తెంటెయ్ ఛక్ అనే ప్రాంతంలో వున్న బాలేశ్వర్ బహనాగా స్టేషన్ మాస్టర్ ఇం టిని సైతం సిబిఐ అధికారులు తనిఖీ చేశారు.

# వైభవంగా జగన్నాథుడి రథయాత్ర

### 10 లక్షలకు పైగా భక్తులతో కిటకిట
### ఢిల్లీలో జగన్నాథ ఆలయంలో రాష్ట్రపతి ముర్ము ప్రార్థనలు
### ప్రజలకు ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఒడిశా సిఎం శుభాకాంక్షలు



**భువనేశ్వర్, జూన్ 20:** ప్రఖ్యాత జగన్నాథుని రథయాత్ర సందర్భంగా పూరీ నగరం భక్తులతో కిటకిటలాడుతోంది. ఒడిశాతోపాటు దేశంలో వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. దీంతో శ్రీక్షేత్రం పరిసరాలతోపాటు అక్కడి వీధులన్నీ కిక్కిరిసిపోతున్నాయి. 'జై జగన్నాథ' నినాదాలతో పూరీ నగరంలో మార్మోగుతోంది. మంగళవారం ఉదయం జగన్నాథ, బలభద్ర, సుభద్ర, సుదర్శనుల విగ్రహాలను రథాలపై ప్రతిష్ఠించి తర్వాత మంగళ హారతి చేపట్టారు. మధ్యాహ్నం ఒంటిగంటకు పూరీ రాజు గజపతి దివ్యసింగ్‌దేవ్ రథాలపై చెరాపహార (బంగారు చీపురుతో ఊడ్చడం) చేశారు. మూడు గంటల నుంచి భక్తులు లాగుతున్నారు. సాయంత్రం రథాలు గుండిచ మందిరానికి చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. సుమారు 10 లక్షల మంది భక్తులు హాజరవుతారని భావిస్తున్నట్లు శ్రీ జగన్నాథ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్యపరిపాలనా అధికారి రంజన్ కుమార్‌దాస్ తెలిపారు. బలభద్ర, సుభద్ర, శ్రీ జగన్నాథుడి విగ్రహాలను శ్రీ గుండిచ ఆలయం వరకు రథయాత్రతో తోడ్కొని వెళతారు. 12వ శతాబ్దం నాటి మందిరం ముందు ఉంచుతారు. భక్తుల ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో 80 ప్లాటూన్ల బలగాలను మోహరించారు. సాగరతీరం కావడంతో తీరంలో కోస్ట్‌గార్డ్‌కు చెందిన హెలికాప్టర్ సైతం గస్తీ నిర్వహిస్తోంది. పూరీ రథయాత్ర నేపథ్యంలో 125 ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ నడుపుతోంది. ఇదిలా ఉండగా పూరీ రథయాత్ర ప్రారంభానికి ముందు ఢిల్లీలోని హౌజ్‌ఖాస్‌లో ఉన్న జగన్నాథ్ మందిరం వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రార్థనలు నిర్వహించారు. పూరీ రథయాత్ర సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ప్రతిఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. 'ఈ పవిత్రతత్వాన్ని జరుపుకున్నటువంటి వేళ జగన్నాథస్వామి మన జీవితాలను ఆరోగ్యం, సంతోషం, ఆధ్యాత్మిక భావనలతో నిండుగా ఉంచాలని కోరుకుంటున్నాను" అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. అంతేగాకుండా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ సైతం ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్ పూరీ చేరుకున్నారు. పూరీ శంకరాచార్యస్వామి అయిన నిశ్చలానంద సరస్వతి ఆశీర్వాదం తీసుకున్నారు. **ఇంటి బాల్కనీ కూలిపోయి ఒకరు మృతి, ఐదుగురికి గాయాలు:** అహ్మదాబాద్‌లో జగన్నాథ రథయాత్ర ఊరేగింపును వీక్షించడానికి ఓ ఇంటి బాల్కనీలో చాలామంది గుమిగూడటంతో అది కూలిపోయిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందగా, మరో ఐదుగురు గాయపడ్డారు. అలాగేజార్ఖండ్‌లోని హజారీబాగ్‌లో రథయాత్ర సందర్భంగా పిడుగు పడడంతో 9 మంది గాయపడ్డారు.

## గుజరాత్, రాజస్థాన్‌లో బిపర్జాయ్ తుఫానువల్ల భారీ నష్టం



**గాంధీనగర్, జూన్20:** బిపర్జాయ్ తుఫాను వాయుగుండంగా మారడంతో గుజరాత్, రాజస్థాన్‌ల్లోని పలు ప్రాంతాల్లో గత 24 గంటల్లో భారీ వర్షాలు కురిసాయి. గుజరాత్ బనస్కాంత జిల్లా ధనేరా తాలూకాలో వరదలు సంభవించాయని అధికారులు తెలిపారు. 20 వరకు పశువులు కొట్టుకుపోయాయన్నారు. వచ్చే రెండు రోజుల్లో సౌరాష్ట్ర ప్రాంతంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వానలు పడే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ పేర్కొంది. అదేవిధంగా, రాజస్తాన్‌లోని అనేక ప్రాంతాల్లో గత రెండు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. సంబంధిత ఘటనల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే 15 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పాలి, సిరోహి, బర్మేర్, జలోర్ జిల్లాల్లో చాలా ప్రాంతాలు నీట మునిగాయి. పలు గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. వరదల్లో చిక్కుకున్న 265 మందిని యంత్రాంగం కాపాడింది. అజ్మేర్‌లో కురిసిన వానకు స్థానిక జెఎల్ఎన్ ఆసుపత్రిలోకి వరద ప్రవేశించింది. 18 మంది రోగులను ఇతర వార్డులకు అధికారులు తరలించారు. రాజస్తాన్ మీదుగా ఏర్పడిన అల్పపీడనం బుధవారం కల్లా బలహీనపడుతుందని ఐఎండి తెలిపింది. అస్సాంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురియడంతో పంటపొలాలు, గ్రామాలు,పట్టణాలు నీటి ముంపునకుగురయ్యాయి. లఖింపూర్‌లోని 25,200 మంది సహా మొత్తం 33,400 మంది వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.రాష్ట్రంలో మరో రెండు రోజులు అతి భారీ నుండి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి హెచ్చరికలు జారీ చేసింది. తమిళనాడు రాజధాని చెన్నైలో భారీ వర్షాలు కురుస్తుండటంతో యంత్రాంగం పాఠశాలకు సెలవు ప్రకటించింది. రోడ్లపైకి భారీగా నీరు చేరడంతో పాటు చెట్లు విరిగి పడగటంతో వాహనాల రాకపోకలకు తీవ్రంగా అంతరాయం ఏర్పడింది.

## దేశంలో కరోనా తాజా కేసులు 36, మృతి ఒకరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్20:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 36 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,579 చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖవెల్లడించింది.మొత్తంబాధితుల్లో ఇప్పటివరకు 4,44,59,838 మంది కోలుకోగా 1844మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,897 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనాపాజిటీవ్ కేసులసంఖ్య 81,69,679కిచేరగా,80,20,986మంది వరకు కోలుకున్నారు. 1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య69,06,878కి చేరింది.అందులో 68,33,834 మంది కోలుకున్నారు. 71,938 మంది మరణించారు.


# అభ్యర్థుల నేరచరిత్ర వెల్లడిలో రాజకీయ పార్టీలు విఫలం

### ఆ పార్టీలపై చర్యలు తీసుకోవాలని ఇసికి ఎఎఫ్‌డిఆర్ లేఖ

**న్యూఢిల్లీ, జూన్20:** అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నేరచరిత్రకు సంబంధించిన విషయాలను వెల్లడించడంలో ఆయా రాజకీయ పార్టీలు విఫలమైనట్లు ఎన్నికల సంస్కరణల వేదిక అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పేర్కొంది. ఇలా విఫలమైన పార్టీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. ఈ విషయంపై సుప్రీంకోర్టు ఇప్పటికే రాజకీయ పార్టీలను మందలించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది. 2023 త్రిపుర, మేఘాలయా, నాగాలాండ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఎన్నికలు జరగగా 2022లో గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మణిపూర్, పంజాబ్ ఎన్నికలు జరిగాయి. అంతకుముందు 2021లో పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీలకు పోలింగ్ జరిగింది. వాటిలో పోటీచేసిన అభ్యర్థుల నేర చరిత్రను వెల్లడించడంలో విఫలమైన ఆయా పార్టీలపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఎడిఆర్ కోరింది. అటువంటివారి జాబితాను ఎన్నికల సంఘం తక్షణమే సుప్రీంకోర్టుకు తెలియజేయాలని కోరింది. వాటిపై చర్యలు తీసుకునే విషయాన్ని పరిశీలించాలని సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు, తదనంతరం ఎన్నికల సంఘం విడుదల చేసిన నిబంధనల ప్రకారం, తమ అభ్యర్థులపై పెండింగ్‌లో ఉన్న కేసులతో పాటు నేర స్వభావం గురించి రాష్ట్ర, జాతీయ స్థాయిలోని రాజకీయ పార్టీలు తమ వెబ్‌సైట్లో పొందుపరచాలి. అంతేకాకుండా అటువంటి వారిని ఎందుకు ఎంపిక చేసుకున్నారు? అనే విషయాన్ని తెలియజేయడంతోపాటు నేరస్వభావం లేనివారిని ఎందుకు ఎంపిక చేసుకోలేదనే విషయాన్ని రాజకీయ పార్టీలు వెల్లడించాలి. ఈ క్రమంలోనే 2020లో బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల నేర చరిత్రను వెల్లడించకపోవడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.అందుకుగాను కోర్టు ధిక్కరణ కింద పది రాజకీయ పార్టీలకు భారీ జరిమానా విధించిన విషయం తెలిసిందే.




## మోడీ యుఎస్ పర్యటనపై చైనా అక్కసు



**బీజింగ్, జూన్ 20:** ప్రధాని మోడీ అమెరికా పర్యటనపై చైనా అక్కసు వెళ్లగక్కింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని మీడియా సంస్థ అమెరికాపై విమర్శలు గుప్పించింది. భారత్‌ను ఎగదోస్తోందని, బీజింగ్‌కు వ్యతిరేకంగా న్యూఢిల్లీని ఒక అడ్డుగోడలా వాడుకోవాలని వాషింగ్టన్ భావిస్తోందని తీవ్ర పదజాలం వాడింది.'చైనా పురోగతిని అడ్డుకునేలా భారత్‌ను ఉసిగొల్పేందుకు అమెరికా ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. చైనాపై వేధింపులకు దిగుస్తోంది. చైనా దూకుడుకు అడ్డుగోడలా భారత్‌ను ఉపయోగించుకోవాలని అమెరికా చేస్తోన్న ప్రయత్నాలపై భారత్‌లో ఆందోళన వ్యక్తం అవుతోంది. అమెరికా వేస్తోన్న భౌగోళిక రాజకీయ లెక్కలు విఫలమవు తున్నాయి. ఎందుకంటే ప్రపంచ సరఫరా గొలుసులో చైనా స్థానాన్ని భారత్‌తో పాటు మరే ఆర్థికవ్యవస్థ భర్తీ చేయలేదు. అమెరికా వేసే భౌగోళిక రాజకీయ లెక్కల్ని తెలుసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. చాలా మంది భారతీయ ప్రముఖులు భయపడుతున్నట్లుగా, ఢిల్లీతో ఆర్థిక, వాణిజ్య సహకారాన్ని బలోపేతం చేయడానికి వాషింగ్టన్ చేస్తోన్న తీవ్ర ప్రయత్నాలు ప్రధానంగా చైనా ఆర్థిక అభివృద్ధిని దెబ్బతీయడం కోసమే. ఆ రెండు దేశాలు ఆర్థిక, వాణిజ్య భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలనుకుంటే, చైనాను లక్ష్యంగా చేసుకోవడానికి బదులు ముందుగా రెండింటి మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలి' అని చైనా దౌత్యవేత్త వాంగ్ ఈ వాసుకొచ్చారు. అలాగే అమెరికా మాటలు మాత్రమే చెబు తుందని, వాటిలో దేనిని పాటించదని భారత్‌ను చైనా హెచ్చరించింది. చైనాను నియంత్రించేందుకు ఆ దేశం ఆడుతున్న ఆటలకు దూరంగా ఉండాలని కోరింది. చైనాతో ఆర్థిక, వాణిజ్య సహకారాన్ని ప్రోత్సహించడం భారత వృద్ధికి ఎంతో ముఖ్యమని వ్యాఖ్యానించింది.

## టైటానిక్ శకలాలను చూసేందుకు వెళ్లి..బిలియనీర్ గల్లంతు!



**లండన్, జూన్ 20:** ఉత్తర అట్లాంటిక్ మహా సముద్రంలోని జలగర్భంలో నిక్షిప్తమైన టైటానిక్ మహానౌక శకలాలను చూసేందుకు వెళ్లిన ఓ మినీ జలాంతర్గామి ఆచూకీ గల్లంతైంది. దీనిలో యుఎఇలో నివసించే బ్రిటన్‌కు చెందిన బిలియనీర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అడ్వెంచర్ టూరిజం చేయడం ఆయన హాబీ. ఈ ప్రమాదంతో అమెరికా, కెనడా రక్షణ బృందాలు అప్రమత్తమయ్యాయి. 22 అడుగుల పొడవున్న ఆ మినీ జలాంతర్గామి ఆచూకీ కనుగొనేందుకు ఇరు దేశాల కోస్ట్‌గార్డ్ బృందాలు కొన్ని వందల చదరపు కిలోమీటర్లలో గాలింపు చర్యలు చేపట్టాయి. దాదాపు 13వేల అడుగుల లోతున్న చోట ఆ మినీ జలాంతర్గామి చప్పుళ్ల వినేందుకు సోనార్లను జారవిడిచారు. ఈ మునిగిపోయిన జలాంతర్గామిలో మొత్తం ఐదుగురు ఉన్నట్లు రియర్ అడ్మిరల్ జాన్ ముగెర్ పేర్కొన్నారు. వారెవరనేది ఇంకా కచ్చితంగా గుర్తించలేదని పేర్కొన్నారు. అందులో ఉన్న వారిని రక్షించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని పేర్కొన్నారు. వారు యాత్రను మొదలుపెట్టిన 1.45 గంటల్లో కమ్యూనికేషన్‌ను కోల్పోయారని అమెరికా కోస్ట్‌గార్డ్ బృందం పేర్కొంది. పి-8నిఘా, సి-130 రవాణా విమానాలను కూడా రంగలోకి దించారు. వాణిజ్య నౌకలను కూడా గాలింపులో భాగస్వాములను చేశారు. మునిగిన ఆ జలాంతర్గామిలో ఇంకా 72గంటలకు సరిపడా ఆక్సిజన్ ఉన్నట్లు సమాచారం. 10,432 కిలోల బరువున్న జలాంతర్గామి 4వేల మీటర్ల లోతు వరకు వెళ్లగలదు. ఈ మునిగిపోయిన మినీ జలాంతర్గామిలో బ్రిటన్‌కు చెందిన బిలియనీర్ హామీష్ హార్డింగ్ (58) కూడా ఉన్నట్లు ఆయన కంపెనీ యాక్షన్ ఏవియేషన్స్ ఇన్‌స్టాగ్రామ్ పోస్టు ఆధారంగా తెలుస్తోంది.'జలాంతర్గామి ఇప్పుడే బయల్దేరింది. హామీష్ విజయవంతంగా డైవింగ్ చేస్తున్నారు' అని దానిలో వెల్లడించింది. గతంలో హామీష్ ఈ భూమిపై ఉన్న సముద్ర గర్భాల్లో అత్యంత లోతైన ప్రదేశమైన పసిఫిక్‌లోని ది ఛాలెంజర్ డీప్‌'ను సందర్శించిన తొలి బృందంలో సభ్యుడిగా కూడా ఉన్నాడు. 2022లో బ్లూఆరిజిన్ స్పేస్ ఫ్లైట్‌లో కూడా ఇతడు సభ్యుడు. ఈయన ఆస్తి సుమారు ఒక బిలియన్ డాలర్ల వరకు ఉంటుంది. టైటానిక్ శకలాలు చూపించేలా ఓషన్ గేట్ అనే సంస్థ నిర్వహిస్తున్న ఈ యాత్ర టిక్కెట్ ధర 2.50 లక్షల డాలర్లు. ఈ యాత్రలో భాగంగా 400 మైళ్ల దూరం ప్రయాణిస్తారు. ఈ మినీ జలాంతర్గామిలో అత్యాధునిక సేఫ్టీ ఫీచర్లున్నాయని ఓషన్ గేట్ కంపెనీ చెబుతోంది.

## ఆదిపురుష్‌ని బ్యాన్ చేయండి

### ప్రధానికి సినీ వర్కర్స్ అసోసియేషన్ లేఖ

**న్యూఢిల్లీ, జూన్20:** ఆదిపురుష్ విడుదలైనప్పటి నుంచి ఒకదాని తర్వాత మరొకటి వివాదాలు చుట్టముడుతూనే ఉన్నాయి. ఈ సినిమాను నిషేధించాలంటూ ప్రధాని నరేంద్ర మోడీకి ఆల్ ఇండియన్ సినీ వర్కర్స్ అసోసియేషన్ లేఖ రాసింది. సినిమా స్క్రీన్‌ప్లే, అందులోని డైలాగులు రాముడు, హనుమంతుడి గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, వెంటనే సినిమాను నిలిపివేయాలని కోరింది. ఆదిపురుష్ సినిమా హిందువుల మనోభావాలను, సనాతన ధర్మాన్ని తీవ్రంగా దెబ్బతీసేలా ఉంది. శ్రీరాముడు అందరికి దేవుడు. ఈ సినిమాలోని డైలాగులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న



ప్రతి భారతీయుడిని బాధపెట్టేలా ఉన్నాయి అని లేఖలో పేర్కొన్నారు. దేవుళ్లను వీడియో గేమ్‌లలో పాత్రల్లా చిత్రీకరించారని మండిపడ్డారు. ఇంతటి అవమాన కరమైన చిత్రం భారతీయ సినిమా చరిత్రలో భాగం కాకూడదని సినీ ఆర్టిస్టుల అసోసియేషన్ చెప్పింది. శ్రీరాముడిపై, రామాయణంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని పూర్తిగా విధ్వంసం చేసేలా ఈ సినిమా ఉందని మండిపడింది. థియేటర్లలో సినిమా ప్రదర్శనను వెంటనే నిలిపివేయాలని, భవిష్యత్తులో ఓటిటిలో కూడా ప్రదర్శించవద్దని, ఈ మేరకు ఆదేశించాలని ప్రధాని మోడీని కోరింది. ఆదిపురుష్ దర్శకుడు, రైటర్‌పై కేసు పెడతామనిచెప్పింది.రామాయణం ఆధారంగా దర్శకుడు ఓంరౌత్ తెరకెక్కించిన సినిమా ఆదిపురుష్.జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా ఇప్పటివరకు రూ.340కోట్లువసూలు చేసిందని చిత్రబృందం ప్రకటించింది.

## ట్రక్కులో టిఎన్‌టి నింపి..శత్రువుపైకి వదిలి.. రష్యా కొత్త వ్యూహం..



**మాస్కో, జూన్ 20:** ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం కొత్త మలుపులు తిరుగు తోంది. తాజాగా రష్యా కొన్ని టన్నుల టిఎన్‌టి నింపిన ఓ ట్రక్కును ఉక్రెయిన్ సైనికులపైకి వదిలి రిమోట్ సాయంతో పేల్చేసింది. ఈ విషయాన్ని రష్యా రక్షణ శాఖకు చెందిన ఓటెలిగ్రామ్ ఛానల్‌లో వెల్లడించారు.ఈ ట్రక్కులో 3.5 టన్నుల కుపైగా టిఎన్‌టిని నింపి ఐదు ఎఫ్ఎబి-100బాంబులను అమర్చారు. సాధారణంగా ఒక ఎఫ్ఎబి-100బాంబులో 100 కిలోల పేలుడు పదార్థం ఉంటుంది. దీని గురించి ఈ రష్యా కమాండర్ వివరిస్తూ, శత్రువుకు 300 మీటర్ల దూరంలో ట్యాం కును వారిపైకి మళ్లించి, మా సైనికుడు దూకేసి వెనక్కి వచ్చేశాడు. ఆ వాహనం వారి వద్దకు వెళ్లాక రేడియో కంట్రోల్ సాయంతో నేను దానిని పేల్చివేశాను అని పేర్కొన్నాడు. ఆ ట్యాంకులో టన్నుల కొద్దీ పేలుడు పదార్థాలు ఉండడంతో భారీగా విస్ఫోటం సంభవించి షాక్‌వేవ్ పుట్టుకొచ్చింది. ఈ ఘటనలో ఉక్రెయిన్ సేనలు భారీ నష్టాన్ని చవిచూసినట్లు రష్యా వెల్లడించింది. ఈ దాడి మొత్తాన్ని డ్రోన్ సాయంతో రష్యన్లు చిత్రీకరించారు. మరో రష్యా వార్ బ్లాగర్ మాత్రం, సదరు ట్యాంకు ఉక్రెయిన్ సైనికుల వద్దకు చేరక ముందే ఓ మందుపాతరపైకి వెళ్లి పేలి పోయిందని వెల్లడించాడు. ఈదాడి మరింకాలోని ఉక్రెయిన్‌స్థావరంపై జరిగిందని వెల్లడించాడు.

## యూనివర్సిటీ ప్రవేశ పరీక్షలో కిల్లర్ క్వశ్చన్లు ఉండవు

### వెల్లడించిన దక్షిణ కొరియా

**సియోల్, జూన్20:** యూనివర్సిటీ ప్రవేశాల కోసం దక్షిణ కొరియా నిర్వహించే ఓ పరీక్ష ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన విషయం తెలిసిందే. అయితే అందులో వచ్చే కొన్ని కఠినమైన ప్రశ్నలు అక్కడి యువతలో తీవ్ర ఒత్తిడికి కారణమవుతున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. దీంతో ఈ పరీక్షలో కీలక మార్పులకు దక్షిణ కొరియా ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో కిల్లర్ క్వశ్చన్లుగా పిలిచే ప్రశ్నలు ఇకనుంచి లేకుండా చూస్తామని దక్షిణ కొరియా విద్యాశాఖ ప్రకటించింది. దక్షిణకొరియాలో పన్నెండో తరగతి పాసైన విద్యార్థులు యూనివర్సిటీలో చేరడానికి సన్‌అంగ్ అనే ప్రవేశపరీక్ష నిర్వహిస్తారు. ఏటా నవంబరులో నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షకు భారీ పోటీ ఉంటుంది. ఒకేరోజు ఎనిమిది గంటలపాటు జరిగే ఈ పరీక్షకు దాదాపు 5లక్షల మంది హాజరవుతుంటారు. కొరియా భాషతోపాటు ఇంగ్లీష్, గణితం, చరిత్ర, సైన్సు తదితర సబ్జెక్టుల్లో విద్యార్థుల నైపుణ్యాలను విశ్లేషించే ప్రశ్నలుంటాయి. కేవలం కాలేజీ భవితనే కాకుండా కెరీర్,వివాహం వంటి విషయాల్లోనూ ఈ పరీక్ష కీల పాత్ర వహిస్తుందట. అందులో వచ్చే కొన్ని కఠిన ప్రశ్నలను కిల్లర్ క్వశ్చన్స్‌గా పేర్కొంటుంటారు. సాధారణ విద్యార్థులకు ఇవిశాపంగా మారుతున్నాయనే వాదన ఉంది. ఈ పరీక్షలో గట్టెక్కేందుకు ప్రైవేటు ట్యూషన్లను పెట్టుకోవడం తల్లిదండ్రులకు ఆర్థికంగా భారంగా మారడంతో పాటు విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తుందని తేలింది. మరోవైపు విద్యావ్యవస్థలో తీవ్ర పోటీ కారణంగా పిల్లల్లో ఒత్తిడి, ఆత్మహత్యల రేటు పెరుగతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాపరీక్షల తీరుపై తీవ్ర విమర్శలు వస్తుండటంతో వీటిలో మార్పులు చేయాలని దక్షిణకొరియా విద్యాశాఖ నిర్ణయించింది.సాధ్యమైనంత వరకు అటువంటి ప్రశ్నలు ఉండకుండా దీన్ని రూపొందిస్తామని విద్యాశాఖ మంత్రి లీజూ హో ప్రకటించారు. సన్‌అంగ్ పరీక్ష జరిగేరోజున దేశం మొత్తం నిశ్శబ్దంగా మారుతుంది. టివిలు, మ్యూజిక సిస్టమ్స్ మూగబోతాయి.రోడ్లమీద ట్రాఫిక్‌పిల్లలకుఅడ్డంరాకూడదని కోర్టులు,బ్యాంకు లూ స్టాక్‌మార్కెట్‌తో సహా కార్యాలయాలన్నింటినీ ఆలస్యంగా ప్రారంభించి త్వరగా మూసేస్తారు.ఏకాగ్రతకి భంగం కలకుండా చూడటానికి దేశమం తటా విమానాల రాకపోకల్ని నిలిపివేస్తారు.మిలిటరీ శిక్షణ,నిర్మాణ పనులనూ ఆపేస్తారు. విద్యార్థుల కోసం బస్సులు, ట్యాక్సీలను ఉచితంగా నడుపుతారు. పోలీసులతో పాటు ప్రత్యేక బలగాలు కూడా విద్యార్థుల కోసం అందుబాటులో ఉంటాయి.



## బెంగాల్ పంచాయతీ ఎన్నికలకు కేంద్ర దళాలు

### మమతా బెనర్జీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ, జూన్20:** పశ్చిమ బెంగాల్ పంచాయతీ ఎన్నికల వేళ మమతా బెనర్జీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బెంగాల్‌లోని సున్నితమైన జిల్లాల్లో కేంద్రబలగాలను మోహరించాలంటూ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ఆదేశిస్తూ, హైకోర్టుఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టులో మమతాబెనర్జీ సవాల్ చేయగా, సుప్రీంకోర్టు ఆ పిటిషన్లను తోసిపుచ్చింది. బెంగాల్‌లో ఒకే రోజులో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నందున స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు జరగాలన్నదే హైకోర్టు ఆదేశాల వాస్తవ ఉద్దేశమని జస్టిస్ బివినాగరత్న, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన వెకేషన్ బెంచ్ స్పష్టంచేసింది. బెంగాల్‌లో పంచాయతీ ఎన్నికల కోసం కేంద్ర బలగాలను మోహరించడానికి అనుకూలంగా కోల్‌కతా హైకోర్టు ఈ నెల 15న తీర్పునిచ్చింది. ముఖ్యంగా రాష్ట్రపోల్ ప్యానల్ గుర్తించిన సున్నితమైన ఏడు జిల్లాల్లో కేంద్ర పారామిలిటరీ బలగాలను తప్పనిసరిగా మోహరించాలని ఆదేశించింది. స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు పశ్చిమబెంగాల్ రాష్ట్ర పోలీస్ బలగాలతో కలిసి పనిచేయడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం కేంద్ర ఎన్నికలను మోహరించాలని, కోరాలని తాముభావిస్తున్నట్లు జస్టిస్ హిరణ్య భట్టాచార్యతో కూడి ధర్మాసనం పేర్కొంది. రాష్ట్రంలో హింసాత్మకఘటనలు చోటుచేసుకున్న అన్ని జిల్లాల్లోనూ కేంద్ర బలగాలను మోహరించాలంటూ ఎస్ఇసికి ఆదేశాలిచ్చింది. జులై8న పశ్చిమబెంగాల్ పంచాయతీ ఎన్నికలు జరగాల్సి ఉండగా గతవారం నామినేషన్ల సందర్భంగా పలు చోట్ల హింసాత్మకఘటనలు చోటుచేసుకుని సుమారు ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.

# వర్షాలు పడకపోతే రైతులు అధైర్యపడొద్దు

## మల్లన్నసాగర్, రంగనాయకసాగర్ ద్వారా పంటలకు సాగునీరందిస్తాం : మంత్రి హరీశ్‌రావు



అప్పలయ చెరువులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీశ్‌రావు తదితరులు

**సిద్దిపేట రూరల్/నంగునూర్, జూన్ 20, ప్రభాతవార్త :** జూలై 10 వరకు వర్షం పడని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారని..కష్టం ఎదుర్కొబోతున్నాం.. దేవుని దయతో వర్షాలు పడితే మంచిదే, ఒకవేళ వర్షాలు పడకపోతే మల్లన్న సాగర్, రంగనాయకసాగర్ ద్వారా పంటలకు సాగునీరు అందిస్తామని రైతులు అధైర్యపడొద్దని ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సిద్దిపేట జిల్లా సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరులో మంత్రి హరీశ్‌రావు మంగళవారం పర్యటించి రూ. 9 కోట్లతో చేపట్టనున్న రహదారుల నిర్మాణంతోపాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరిత ఉత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం గోదావరి నీటితో వర్షాభావాన్ని ఎదుర్కొంటున్నామన్నారు. కాలం అయిన కాకపోయినా 2 టీఎంసీలతో రంగనాయకసాగర్ నింపి చెరువులు, కుంటలు నింపి సాగునీరు అందిస్తామన్నారు. నా శరీరంలోని ప్రతి రక్తపు బొట్టు మీ కోసం ధార పోస్తానని జరిగిన పనిచేసిన పనిని చెప్పకపోతే అబద్ధం రాజ్యమేలుతుందన్నారు. అధిక లాభాలు ఆర్జించే పామాయిల్ తోటలను సాగు చేయాలన్నారు. తక్కువ నీటితో తక్కువ సమయంలో చేతికి అందే పంటలను సాగు చేయాలన్నారు.

**నంగునూర్‌లో..**

పామాయిల్ తోటలతో రైతులకు అధిక ఆదాయం వస్తుందని రైతులు ఆ తోటలను సాగుచేయడానికి ముందుకురావాలని మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండల పరిధిలోని అప్పలాయ చెరువులో రూ.20 లక్షలతో నిర్మించే పంచాయతీ భవనం, మహిళా భవనం, అప్పలాయచెరువు నుంచి ముగ్దంపూర్‌కు రెండు కోట్ల 88 లక్షలతో నిర్మించబోయే బీటీరోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్, రెడ్డి సంఘ భవనాలు, ఓపెన్ జిమ్‌లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు బాంధవుడు సిఎం కెసిఆర్ అని రైతుల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఉమావెంకటరెడ్డి, జాప శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సిఎస్ శాంతికుమారితో చెన్నై కస్టమ్స్ చీఫ్ కమిషనర్ భేటీ

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** చెన్నై కస్టమ్స్ విభాగం చీఫ్ కమిషనర్ మాండలిక శ్రీనివాస్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను సిఎస్ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

## పిల్లల జీవితాలకు బలమైన పునాది అంగన్‌వాడీ కేంద్రాలు

### బిజెపి నేత విక్రమ్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** పిల్లల జీవితాలకు బలమైన పునాది అంగన్‌వాడీ కేంద్రాల నుంచే ప్రారంభం అవుతుందని బిజెపి నేత విక్రమ్‌గౌడ్ అన్నారు. మంగళవారం గోషామహల్ నియోజకవర్గం పరిధిలో 53 అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు ఉచితంగా ప్రీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విక్రమ్‌గౌడ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల నుంచే నాణ్యతతో కూడిన విద్యతో పాటు ఇతర అవసరాలకు సమకూర్చగలిగితే వారికి బంగారు భవిష్యత్తుకు బలమైన ప్రారంభం లభిస్తుందన్నారు. తన తండ్రి, మాజీ మంత్రి ముఖేష్‌గౌడ్ స్ఫూర్తితో శ్రేష్ట ఫౌండేషన్ స్థాపించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడల నుంచి విద్య వరకు నైపుణ్య శిక్షణ నుంచి ఉద్యోగ కల్పన వరకు ప్రతిరంగంలో విస్తృతస్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళిక రూపకల్పన చేస్తున్నామన్నారు.

# లక్షలోపు రుణాలు మాఫీ ఉత్త మాటేనా?

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** ఎన్నికలలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామిని నిలబెట్టుకోవడం లేదని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. రెండు సార్లు ఓట్లు వేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచిన చరిత్ర ఈ ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. దేశానికి రైతే పెద్ద దిక్కు అని, రైతు కష్టపడకుంటే అన్ని వ్యవస్థలు, రంగాలు ఆగిపోతాయన్నారు. అలాంటిరైతుల బాగోగులు చూడటం లేదన్నారు. 2014 మాదిరి ఎన్నికల్లో రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని, 2018 ఎన్నికలల్లోనూ అదే హామి ఇచ్చి రైతులను బురిడి కొట్టించారు. రెండోసారి అదికారంలోకి వచ్చి నాలుగేండ్లు దాటిని ఇప్పటి వరకు రుణామాఫీ చేయలేదన్నారు. విడుదల వారీగా 90వేలలోపు రుణామాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారు. కేవలం రూ.37వేలలోపు రుణాలు ఉన్న రైతులకు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకున్నారు. 5.66 లక్షల మందికి మాత్రమే రుణామాఫీ చెప్పి మోసం చేశారు. కేవలం రూ.37వేలలోపు రుణాలు ఉన్న రైతులను మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకున్నారు. సిఎం కెసిఆర్ తీరుతో రైతులు బలవన్మరణాలకు పాల్పడుతునా్రన్నారు. అది కెసిఆర్ దొర పుణ్యం అన్నారు. రైతు రుణమాఫీ కాకపోవడంతో రైతులు మనస్థాపం చెంది పురుగుల మందు తాగుతున్నా కెసిఆర్ ఇచ్చిన హామిని నెరవేర్చడం లేదన్నారు. చనిపోయిన రైతు కుటుంబాలను బ్యాంకర్లు వేదిస్తున్నా, కెసిఆర్‌కు దున్నపోతు మీద వానపడ్డట్లుగా ఉందన్నారు. లోన్లు ఇచ్చిన బ్యాంకులు, రైతులను డిఫాల్టర్లుగా ముద్రవేశారన్నారు. ఈ విషయంలో కెసిఆర్ సిగ్గుతో తలదించుకోవాలన్నారు. రుణమాఫీతో నిధులను పక్కదారి పట్టించిన ఘనత సిఎం కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. ఆనాడు మహానేత వైఎస్సార్ ఇచ్చిన హామి ప్రకారం యేడాదిలోనే రుణామాఫీ చేస్తే, కెసిఆర్ నాలుగేండ్లు దాటినా ఇచ్చిన హామి నిలబెట్టుకోలేదన్నారు. మాట ఇస్తే తలనరుక్కుంటానని చెప్పే కెసిఆర్ వేల సార్లు మాట తప్పారన్నారు. మాట మార్చారన్నారు. ఇకనైనా రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పి, రైతులకు రుణామాఫీ చేయాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. రైతులందరికి రూ.లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తమది కిసాన్ సర్కార్ అని దేశాలు తిరిగి దొంగ ప్రచారం చేసుకుంటున్న కెసిఆర్ ఇచ్చిన హామిని నిలబెట్లుకోవాలని, లేకపోతే రైతులంతా మీ సర్కారుపై తిరగబడి, మీ కారుకూతల సర్కారును బొందపెడతారన్నారు.

> వెంటనే రూ.21వేల కోట్లు విడుదల చేయండి
> 31 లక్షల మంది రైతులకు రుణాలను తక్షణమే మాఫీ చేయండి
> వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

## కన్నుల పండువగా బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవం

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని బల్కంపేట ఆలయంలో ఎల్లమ్మ అమ్మవారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి ఏటాది లాగే ఈ ఏడాది కూడా ఆషాఢ మాసం మొదటి మంగళవారంలో జరిగే ఈ ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు.



మంగళవారం ఉదయం తొమ్మిదిన్నరకు అమ్మవారి కళ్యాణ వేడుక ప్రారంభమైంది. ప్రభుత్వం తరపున మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కుటుంబసమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. మంత్రి దంపతులకు ఆలయ పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.అలాగే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎల్లమ్మ అమ్మవారి కల్యాణాన్ని తిలకించేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు భక్తజన సంద్రంగా మారాయి. ఈ వేడుకల్లో నగర మేయర్ విజయలక్ష్మి ,డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతారెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్, ఇవో అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

**గుడిలో తొక్కిసలాట.. క్యూలైన్లలో భక్తుల అవస్థలు**

బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కల్యాణోత్సవం ఏర్పాట్లల్లో అధికార యంత్రాంగం వైఫల్యం స్పష్టంగా కనిపించింది.సరైన ఏర్పాట్లు లేక భక్తులు నానా అవస్థలు పడ్డారు. పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తుల రద్దీకి తగ్గ ఏర్పాట్లు చేయకపోవడంతో తోపులాట చోటు చేసుకుంది. భక్తులను నిలువరించలేక పోలీసులు కూడా చాలా ఇబ్బందులు పడ్డారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులు క్యూలైన్‌లో అవ స్థలు పడ్డారు. కొంతమంది మహిళలు స్పృహ తప్పి కిందపడిపోయారు. వెంటనే వారికి పోలీసులతో పాటు స్థానికులు సపర్యలు చేశారు. అధికారుల నిర్వహణ, ఏర్పాట్లపై భక్తులు తీవ్ర అసంతృప్తి ఆగ్రహం వ్యక్తం చేశారు.

### నేటి నుంచి 15 కేంద్రాల్లో

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ మూల్యాంకనం ప్రారంభం

### జూలై రెండో వారంలో ఫలితాలు

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ముగియడంతో నేటి(బుధవారం) నుంచి మూల్యాంకనంను ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15 కేంద్రాల్లో మూల్యాంకనాన్ని ప్రారంభించనున్నారు. అందులో ఒకటి ఒకేషన్ విద్యార్థుల జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రం. ఈ నెల 12 నుంచి 17 వరకు ఇంటర్మీడియట్ ప్రధాన పరీక్షలు జరగగా.. సోమవారం, మంగళవారంలో బ్రిడ్జి కోర్సు పరీక్షలు జరిగాయి. మూల్యాంకనాన్ని జులై మొదటి వారంలో పూర్తి చేయనున్నారు. జులై రెండో వారంలో ఫలితాలను వెల్లడించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించడం లేదు. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 933 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం పరీక్షలకు 2,70,583 మంది విద్యార్థులు.. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 1,41,742 మంది కలిపి మొత్తంగా 4,12, 325 మంది విద్యార్థులు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండియర్ విద్యార్థులకు పరీక్షలను నిర్వహించారు.

# 'మన ఊరు మన బడి' ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు

● తెలుగు, ఉర్దూలో విద్యార్థులకు పాఠాలు బోధించిన మంత్రి నిరంజన్‌రెడ్డి



పాఠశాలలో చిన్నారులతో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 20, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలకు సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులు, అధ్యాపకులకు ఆహ్లాదకర వాతావర ణంలో విద్యను అభ్యసించడానికి వీలుగా మన ఊరు మన బడి మన బస్తీ మన బడి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవ వేడుకలు నిర్వహించగా మంత్రి నిరంజన్‌రెడ్డి వనపర్తి జిల్లాలో పాల్గొన్నారు. జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి వనపర్తి జిల్లాలో మన ఊరు మన బడి కింద మొదటి విడతలో మం జూరు అయి అన్ని పనులు పూర్తి చేసుకున్న పాఠశాలలను ప్రారంభోత్సవం చేశారు. పాఠశాలల పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా ఉదయం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బండారు నగర్‌ను ప్రారంభోత్సవం చేశారు. రూ.14.32 లక్షల వ్యయంతో ఇంగ్లీష్ మీడియం, రూ.4.92 లక్షల వ్యయంతో ఉర్దూ మీడియం పాఠశాలలకు మరుగుదొడ్లు, ప్రహారీ గోడ, విద్యుత్,గ్రీన్ బోర్డు, డ్యుయల్ డెస్క్, తాగునీరు వంటి అన్ని మౌలిక వసతులు మన ఊరు మన బడి కార్యక్రమం కింద కల్పించడం జరిగింది. పాఠశాలల ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. మంత్రి ఉర్దూలో సైతం గ్రీన్ బోర్డుపై రాసి ఉర్దూ మీడియం విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పిల్లలు ప్రతి రోజు స్నానం చేసుకోవాలని రోజు తప్పించి రోజు తలస్నానం చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులకు పనుల్లో సహాయం చేయాలని తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం చేపట్టి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. ఇంతకుముందు ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోలేదని తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఒక నూతన ఒరవడి ప్రారంభమైందని అన్నారు. విద్యపై పెడుతున్న పెట్టుబడి భావితరానికి నిజమైన పెట్టుబడి అని అభివర్ణించారు. అనంతరం రూ.10.43 లక్షల వ్యయంతో పునరుద్ధరణ చేసిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కేడీఆర్ నగర్ పాఠశాలను ప్రారంభోత్సవం చేశారు. అచ్యుతాపురంలో రూ.12.04 లక్షల నిధులతో మన ఊరు మన బడి కింద పునరుద్ధరణ చేసిన పాఠశాలలను ప్రారంభోత్సవం చేశారు. గోపాల్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇతర ప్రాంతాల నుండి వచ్చే 27 మంది విద్యార్థినిలకు సింగిరెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా సైకిళ్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, డీఈవో గోవిందరాజులు, పీఏసీఎస్ చైర్మన్ లోడే రఘు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల విద్యాధికారి, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు మంత్రి వెంట ఉన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా విద్యా దినోత్సవం

### ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ఘనంగా విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యా దినోత్సవం సందర్భంగా పాఠశాల నుంచి యూనివర్సిటీల వరకు ఉదయమే జాతీయ జెండాలను ఎగురవేసి విద్యా దినోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఇచ్చింది.. అలాగే వారికి నప్రశంసా పత్రాలను అందించారు. రంగారెడ్డి జిల్లాల్లోని తన సొంత నియోజకవర్గం మహేశ్వరంలో విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విద్యా దినోత్సవంలో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని జిల్లాల్లో మంత్రులు, కొన్ని జిల్లాల్లో ఎమ్మెల్యేలు పాఠశాలల్లోని విద్యార్థులకు రాగిజావను ప్రారంభించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ ఇంటర్ విద్యా పరిరక్షణా సమితి, టిగ్లా, జీసీఎల్ఏ-475 అధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి కన్వీనర్ రామకృష్ణ గౌడ్, జీసీఎల్ఏ-475 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్‌తోపాటు లెక్చరర్లు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీజీవన్‌రెడ్డి

## ఒక్కరోజైనా స్వయం ఉపాధి కల్పించారా?

24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేసినట్లు నిరూపిస్తే ఎన్నికల్లో పోటీ చేయను

కెసిఆర్ ప్రతి పథకానికి కాంగ్రెస్ పథకాలే ఆధారం

వైఫల్యాలను ఎత్తిచూపుతూ రేపు దశాబ్ది దగా పేరిట ప్రదర్శన: పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఒక్కరోజైనా స్వయం ఉపాధి కల్పించారా అని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో మంగళవారం జీవన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉద్యమ ఆకాంక్షలతో తెలంగాణ ఏర్పడింది. మిగులు బడ్జెట్ రాష్ట్రం అప్పుల ఊబిలోకి నెట్టారు. రూ.5 లక్షల కోట్ల అప్పులు చేసి, పుట్టబోయే ప్రతిబిడ్డపై రూ.1.25 లక్షల భారం మోపారని అన్నారు. దశాబ్ద కాలంలో టిఆర్ఎస్ పాలన వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు దశాబ్ద ఉత్సవాల్లో అధికార దుర్వినియోగం చేసిన తీరును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో దశాబ్ది దగా నినాదంతో ఈ నెల 22న ప్రదర్శన చేపడుతున్నామన్నారు.

**'దళితబంధు' ప్రచారంగా మారింది..**

దళితులకు విద్య, వైద్యంతోపాటు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని రాజ్యాంగంలో పేర్కొన్నా, వారికి కేటాయించిన నిధులు వెచ్చించకుండా క్యారీ ఫార్వర్డ్ చేస్తూ మభ్యపెడుతున్నారు. 2022-23లో ఒక్కో నియోజకవర్గంలో 1500 మందికి రూ.10 లక్షలు సాయల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. దళితబంధు కేవలం ప్రచారానికే పరిమితం చేశారు. ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించింది విద్యార్థులు, నిరుద్యోగులని అందరికీ సమానంగా విద్య అందిస్తామని ఆంగ్ల మాధ్యమంలో ఉచితనిర్బంధ విద్య నినాదం ఏమైందని అన్నారు. రాష్ట్రంలో 30 వేల టీచర్‌పోస్టులు ఖాళీ ఉన్నాయని,టెట్ నిర్వహించి ఏడాది వస్తుందని,ఒక్క టీచర్ పోస్టు అయినా భర్తీ చేశారని నిలదీశారు. గత పాలకులతో జగిత్యాలకు గుర్తింపు వచ్చిందని, ధాన్యం సేకరణ చేపట్టింది కాంగ్రెస్ ఉచిత విద్యుత్ ప్రారంభించిదని అన్నారు. ఉచితంగా విద్యుత్ 9 గంటలు ఇచ్చామని ఇప్పుడు 12 గంటలు ఇస్తున్నారని అన్నారు. దశాబ్ది ఉత్సవాల నెపంతో బిఆర్ఎస్ వైఫల్యాలను నిజరూపాన్ని తెలిపేందుకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో 22న ఇందిరాగాంధీ విగ్రహం నుండి ప్రదర్శన చేపడుతామని అన్నారు. కెసిఆర్ ప్రతి పథకానికి ఆధారం కాంగ్రెస్ పథకాలే అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,పిసిసి కార్యదర్శి బండ శంకర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కండ్లెపల్లి దుర్గయ్య,గాజుల రాజేంధర్,వీర బత్తిని శ్రీనివాస్, ఎండి మున్నా, తిమ్మాపూర్ సర్పంచ్ రమ్యలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఎంవిఐ పరీక్ష హాల్‌టికెట్స్ డౌన్‌లోడ్‌కు అవకాశం

### తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన (టీఎస్‌పీఎస్‌సీ) నిర్వహించనున్న అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ అభ్యర్థులకు సంబంధించిన హాల్ టికెట్స్ నేటి(బుధవారం) నుంచి అందుబాటులో ఉండనున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది. ఉదయం 10 గంటల తరువాత నుంచి కమిషన్ వెబ్ సైట్ నుంచి అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు కమిషన్ కార్యదర్శి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షను ఈ నెల 28న ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కంప్యూటర్ బేస్ట్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) విధానంలో పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్షకు 45 నిమిషాల ముందు వరకు కూడా అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు కమిషన్ స్పష్టం చేసింది. హాల్ టికెట్‌లో ఉన్న మార్గదర్శకాలను అభ్యర్థులు తప్పకుండా పాటించాలని స్పష్టం చేసింది. కమిషన్ వెబ్‌సైట్‌లో పరీక్షకు సంబంధించిన మాక్ టెస్ట్‌ల ప్రశ్నాపత్రాలను అందుబాటులో ఉంచినట్టు కమిషన్ పేర్కొంది.

## విధుల్లో చేరిన కొత్వాల్ ఆనంద్

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ 15 రోజుల సెలవు ముగించుకుని మంగళవారం నాడు విధుల్లో చేరారు. విదేశీ పర్యటన నిమిత్తం ఆయన 15 రోజుల పాటు సెలవులో వెళ్లడం తెలిసిందే. కమిషనర్ సెలవులో వున్న సమయంలో శాంతి భద్రతల అదనపు కమిషనర్ విక్రం సింగ్ మాన్ ఇంఛార్జి కొత్వా ల్‌గా వ్యవహరించారు. కాగా మంగళవారం ఉదయం కొత్వాల్ బాధ్యతలు తీసుకోవడంతో పాటు అధికారులతో రోజువారి సమావేశాలు నిర్వహించారు. కాగా కమిషనర్ ఆనంద్ సెలవుపై వెళ్లిన విషయాన్ని, ఆయన స్థానంలో శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్ ఇంఛార్జిగా నియమించిన విషయాన్ని పోలీసు శాఖ రహస్యంగా వుంచడం గమనార్హం.

## నేటితో ముగియనున్న పాలీసెట్ వెబ్‌ఆప్షన్ల ప్రక్రియ

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న పాలీసెట్-2023 మొదటి విడత కౌన్సెలింగ్‌లోని వెబ్ ఆప్షన్ల ప్రక్రియ నేటి(బుధవారం)తో ముగియనుంది. మంగళవారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా 26,109 మంది విద్యార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసినట్టు సాంకేతిక విద్య కమిషనర్ వాకాటి కరుణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు 19,144 మంది విద్యార్థులు తమకు ఏ కాలేజీలో సీటు కావాలో పేర్కొంటూ వెబ్ ఆప్షన్లను ఇచ్చారు.

# యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలి

> నేడు ఉన్నత విద్యామండలి ముందు ఆందోళన
> జెఎసి నూతన చైర్మన్‌గా శ్రీధర్‌కుమార్ లోద్

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 13 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ డిమాండ్ చేసింది. కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ నేటి నుంచి పలు ఆందోళనా కార్యక్రమాలను నిర్వహించాలని జేఏసీ నిర్ణయించింది. జేఏసీ నూతన ఛైర్మన్‌గా డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ ఎన్నికయ్యారు. కన్వీనర్‌గా రాజేష్ ఖన్నా, ఛైర్‌పర్సన్‌గా పల్లా రేష్మారెడ్డి, వర్కింగ్ ఛైర్మన్‌గా డాక్టర్ రామేశ్వరరావు, కోఛైర్మన్‌గా డాక్టర్ ఎస్ రవికుమార్‌తోపాటు మరో 47 మందిని ఎన్నుకున్నట్టు చెప్పారు. యూనివర్సిటీల్లో పనిచేస్తున్న 1356 మంది కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ కార్యాచరణను ప్రకటించారు. నేడు ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో అధికారులను కలిసి సమస్యను మరోసారి వివరించాలని నిర్ణయించారు. 22న వినూత్న నిరసనను తెలియజేయాలని నిర్ణయించారు. 23న పరిపాలన భవనం ముందు ధర్నా చేయాలని, 24న మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు. 26వ తేదిన కాలేజీల ముందు ధర్నా, 28న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం ఇవ్వనున్నారు. 30న యూనివర్సిటీల్లో ధర్నా చేయాలని నిర్ణయించినట్టు శ్రీధర్ కుమార్ లోధ్ తెలిపారు.

### అశ్లీల ఫొటోలు, విడియోలతో ఎరవేసి..

# యువతను మోసగిస్తున్న సైబర్ నేరగాళ్ల రిమాండ్

● పోలీసు కమిషనర్ శ్వేత




మీడియాతో మాట్లాడుతున్న పోలీసు కమిషనర్ శ్వేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అశ్లీల ఫొటోలు, విడియోలు ఎరగా చూపి యువతను మోసం చేస్తున్న సైబర్ నేరగాళ్లను మంగళవారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు సీపీ ఎన్.శ్వేత తెలిపారు. సీపీ కార్యాలయంలో మీడియాకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ జిల్లా పెద్దపాపయపల్లికి చెందిన భాషవేన అభినాష్, జగిత్యాల పట్టణం కీళ్లగడ్డకు చెందిన అరేపల్లి అభిషేక్‌లు అమ్మాయిల పేరిట ఫేక్ ప్రొఫైల్ క్రియేట్ చేసి యువకులను అకర్షించే వారని తెలిపారు. అశ్లీల ఫోటోలు, న్యూడ్‌చార్ట్ చేసి అట్టి సమాచారాన్ని సోషల్ మీడియాలో పెడతామని సైబర్ పోలీసుల మని బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయమై బేగంపేట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో గజ్వేల్ ఏసీపీ రమేష్ అధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిఘా పెట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం కుకునూర్‌పల్లి బస్టాండు వద్ద డబ్బులు తీసుకుంటున్నారని వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు తొగుట సీఐ కమలాకర్, బేగంపేట ఎస్ఐ అరుణ్ నిందితులను అదుపులోకి తీసుకున్నారని వివరించారు. నిందితుల నుంచి మోటర్ సైకిల్, మూడు సెల్‌ఫోన్లు, రూ.8 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. నిందితులను పట్టుకున్న పోలీసు అధికారులను, కానిస్టేబుళ్లు రమేష్, కమలాకర్, అరుణ్, రాజు, అనిల్, రామచంద్రారెడ్డి, బస్వరాజు, మహేష్, రవి, వెంకటేష్, హోంగార్డులు రాజు, నగేష్‌లను సీపీ అభినందించారు.



విద్యా ఉత్సవాల్లో పాల్గొన్న విద్యార్థినులతో కిషన్‌రావు, భట్టు రమేష్, రామమూర్తి, వనజా ఉదయ్ తదితరులు

## వైభవోపేతంగా తెలుగు విశ్వవిద్యాలయంలో విద్యా ఉత్సవాలు

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 20, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మూడువారాల ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో మంగళవారం ఉదయం విద్యా ఉత్సవాలను విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో తెలుగు లలితకళల వికాసం కోసం ఆవిర్భవించిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లలితకళాపీఠం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో సంగీత, నృత్య, రంగస్థల, జానపద కళలశాఖలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులచే పలు సాంస్కృతిక కళా ప్రదర్శనలు కనువిందు చేశాయి. విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు జ్యోతిప్రకాసనం చేసి విద్యా ఉత్సవాలను ప్రారంభించి కళల విశ్వవిద్యాలయంగా పేరొందిన తెలుగు విశ్వవిద్యాలయం తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే కళారూపాలతో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు స్వాగతం పలుకుతూ ఏడాది పొడుగునా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ముందుగా ప్రముఖ కూచిపూడి నృత్యగురువులు వెంపటి చినసత్యం శిష్యులు పద్మరాగిణి తన రష్యా శిష్యబృందంతో గణేషస్తుతితో ప్రదర్శనలను ప్రారంభించగా సంగీతశాఖ నుండి భవ్య, సుమన్‌లు తెలంగాణ సాహిత్యకారుల లలిత సంగీత గీతాలను ఆలపించారు. నృత్యశాఖలోని పేరిణీ విభాగం విద్యార్థులు పేరిణీ నృత్యాన్ని, విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థులు బి.సుధీర్‌రావు శిష్యబృందంతో రుద్రమ నృత్యరూపకాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. లలితకళాపీఠం పీఠాధిపతి ఆచార్య కోట్ల హనుమంతరావు దర్శకత్వంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ ఆకాంక్ష నుండి విజయసాధన వరకు సాగిన జయజయహే తెలంగాణ సంగీత నృత్య నాటకాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను ఉర్రూతలూగించి ప్రశంసలందుకున్నారు. డా. ఎన్.లింగయ్య ఆధ్వర్యంలో జానపద కళలశాఖ విద్యార్థులు తెలంగాణ ఉద్యమగీతాలను ఆలపించి ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్, వివిధ శాఖాధిపతులు, విభాగాధిపతులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.లక్ష సాయం దరఖాస్తుల గడువు పెంచేది లేదు

విడతలవారీగా సహాయం చేస్తాం: మంత్రి గంగుల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 20:** బీసీలకు ఆర్థిక సాయం రూ.లక్ష అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకానికి గడువు మంగళవారంతో ముగిసిపోయింది. ఇప్పటికే అభ్యర్థులు లక్షల్లో దరఖాస్తు చేసుకుంటే ఇంకా చేసుకోని వారు ఇంకా ఎక్కువే ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గడువు పెంచుతుందని ఆశగా ఎదురుచూస్తున్న బీసీలకు నిరాశే మిగిలింది. దరఖాస్తు గడువు పెంచేది లేదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఈ మేరకు స్పష్టం చేశారు. అయితే ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను మాత్రమే పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. బీసీ రుణాల పంపిణీ నిరంతరం జరిగే ప్రక్రియ అని ఈ రుణాలకు మళ్లీ దరఖాస్తులు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. విడతల వారీగా సహాయం అందిస్తామని, మరో విడత దరఖాస్తులకు మరో గడువు తేదీ ఉంటుందని వెల్లడించారు.

## నేడు పొంగులేటి ఇంటికి రేవంత్

పార్టీలో చేరికపై అధికారిక ప్రకటన

23న రాహుల్‌తో భేటీకి ఏర్పాట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 20:** మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇంటికి బుధవారం తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వెళ్లనున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు పొంగులేటి నివాసంలో జూపల్లి,పొంగులేటితో పాటు వారి అనుచరులతో రేవంత్‌రెడ్డి సమావేశం అవుతారు. పార్టీలోకి రావాల్సిందిగా అధికారికంగా రేవంత్‌రెడ్డి వారిని ఆహ్వానించనున్నారు. ఇప్పటికే పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,జూపల్లి కృష్ణారావులు వారి అనుచరులకు సమాచారం ఇచ్చారు. పొంగులేటితో పాటు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే మాజీ ఎమ్మెల్యేలు,ఇతర నాయకులు కూడా రేవంత్ సమావేశానికి హాజరు అవుతారు. ఆమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఈనెల 22న ఢిల్లీకి రానున్నారు. రాహుల్ వచ్చిన వెంటనే ఆయనతో రేవంత్‌రెడ్డి సమావేశం కానున్నట్లు సమాచారం. అదే విధంగా బుధవారం రేవంత్‌తో భేటీ అనంతరం పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావులు కాంగ్రెస్‌లో చేరనున్నట్లు అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ఈనెల 23న పొంగులేటి,జూపల్లితో పాటు ఇద్దరు ఎమ్మెల్సీలు ఢిల్లీలో రాహుల్‌గాంధీతో సమావేశం అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అదీగాక బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు దామోదర్‌రెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డిలు కూడా పార్టీలో చేరడానికి సిద్దంగా ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. వీరు కాకుండా కాంగ్రెస్ నుంచి బిజెపిలోకి వెళ్లి నాయకులను ఘర్‌వాపసి పేరుతో తిరిగి పార్టీలోకి రప్పించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన అన్న ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ద్వారా తిరిగి కాంగ్రెస్ పార్టీలలోకి రావడానికి ప్రయత్నిస్తున్నారని సమాచారం. ఇప్పటికే ప్రియాంకగాంధీని కలిసినప్పుడు కూడా రాజగోపాల్‌రెడ్డి ప్రస్తావన తీసుకురాగా రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రే,పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో చర్చించాలని ఆమె సూచించినట్లు తెలిసింది. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కూడా ఏఐసిసి పెద్దలను సంప్రదిస్తున్నారని సమాచారం. నెలాఖరున సభలు నిర్వహించి చేరికలు పూర్తయితే పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం వస్తుందని,ఎన్నికల సమయానికి కొత్త చేరికలు క్యాడర్‌లో జోష్ నింపుతాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

## ఇక లారీలు, ట్రక్కుల్లో ఏసీలు!

కేంద్ర రోడ్డు రవాణా శాఖ కీలక నిర్ణయం

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త :** లారీలు, ట్రక్కుల విషయంలో కేంద్ర రోడ్డు, రవాణా శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై అన్ని లారీలు, ట్రక్కుల్లో డ్రైవర్ క్యాబిన్లలో తప్పనిసరిగా ఎయిర్ కండిషన్ అందుబాటులో ఉండాలని ఆదేశించింది. ఇందుకోసం 18 నెలల సమయం ఇచ్చింది. 2025 సంవత్సరం నుండి తయారు చేసే అన్ని ట్రక్కుల్లో డ్రైవర్ క్యాబిన్లలో తప్పనిసరిగా ఏసీ ఉండాలని తెలిపింది. ప్రస్తుతం రోడ్లపై తిరుగుతున్న ట్రక్కుల్లోనూ ఏసీ క్యాబిన్లు ఏర్పాటు చేయాలని కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశాలు జారీ చేశారు. దేశంలోని లారీ డ్రైవర్లు శ్రమజీవులని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అన్నారు. రోజుకు 12 నుండి 14 గంటల పాటు విశ్రాంతి లేకుండా స్టీరింగ సీట్లోనే కూర్చుంటారని చెప్పారు.

## సౌర విద్యుత్‌లో పరిశోధకునికి సోలార్ ఎనర్జీ అవార్డు

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త :** సౌర విద్యుత్‌లో నూతన పరిశోధనలకు గాను హైదరాబాద్‌లోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ పరిశోధకులు పబిత్రకుమార్‌నాయక్ జాతీయ సోలార్ ఎనర్జీ చాలెంజ్ అవార్డుకు ఎంపికయ్యారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సౌర విద్యుత్ పలకాలతో పోలిస్తే మరింత మెరుగైన, నిల్వ చేయగల ఆర్గానిక్ సోలార్ సెల్ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసినందుకుగాను ఈ పురస్కారం లభించింది. సోలార్ ఎనర్జీ అవార్డుతో పాటు, 6.69 కోట్ల రూపాయల పరిశోధనా గ్రాంట్‌ను పబిత్రకుమార్ బృందానికి అందచేస్తున్నట్లు కేంద్ర సైన్స్, టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ముంబైలోని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంట్ రీసర్చ్‌లో పీహెచ్‌డీ చేసిన పబిత్రకుమార్ అమెరికాలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ గ్రూప్ లీడర్‌గా పనిచేశారు.

# స్వపరిపాలనలో అస్తిత్వంతో కూడిన ఆధ్యాత్మిక శోభ

ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటేలా మన పండుగలు, వేడుకలు

సిఎం కెసిఆర్ నాయకత్వంలో ప్రణాళికబద్ధంగా ఆలయాల అభివృద్ధి

ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా దేవాదాయ శాఖ ప్రగతి నివేదిక

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక చింతన కలిగిన ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాంత సాంప్రదాయాలకు ఆలయాలను, పండుగలకు, వేడుకలకు అత్యంత ప్రాధాన్యత కల్పించడంతో ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడుతుందని దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత మన పండగలకు, వేడుకలకు, ప్రపంచ ఖ్యాతి లభించిందన్నారు స్వపరిపాలనలో తెలంగాణ సొంత అస్థిత్వంతో కూడిన ఆధ్యాత్మిక శోభను సంతరించుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా సస్యశ్యామలంగా సుఖసంతోషాలతో వర్ధిల్లుతుందని, అందుకు సిఎం కెసిఆర్ తొమ్మిది సంవత్సరాల పాలన సాక్షిగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాలో పాటుగా ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసుకోవాలనే ఆలోచనతో ఆలయాల అభివృద్ధికి పూనుకున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రణాళిక బద్ధంగా ఆలయాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. శ్రీలక్ష్మి నారసింహుడు కొలువైన యాదాద్రి దేశంలోనే గొప్ప పుణ్యక్షేత్రాలలో ఒకటిగా రూపుదిద్దడం మనకు గర్వకారణం అన్నారు.

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినారసింహస్వామి ఆలయాన్ని రూ.1200కోట్ల రూపాయలతో పునర్నిర్మించడం, దక్షిణ కాశీగా వెలుగొందుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కోసం వీటిడిఏ 35 ఎరాల భూమిని సేకరించింది. ఇప్పటి వరకు వేములవాడ ఆలయ అభివృద్ధికి రూ.70కోట్లు ఖర్చుచేసినట్లు తెలిపారు. ఎంఎయుడి వేములవాడ కోసం రూ.50కోట్లు, యాదాద్రి అభివృద్ధికి రూ.200కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి రూ.500కోట్లు న ప్రకటించారు. రూ.50కోట్లతో బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయం, రూ.100కోట్లతో ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, రూ.25కోట్లతో కాళేశ్వర శ్రీ ముక్తేశ్వర ఆలయాలతో పాటు మరో ఎనిమిది ఆలయాలను అభివృద్ధి చేయనున్నారు. మరోవైపు ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా రూ.106.26కోట్ల వ్యయంతో 14 దేవాలయాలలో 120 పనులను చేపట్టినట్లు తెలిపారు.

దేవాలయాల జీర్ణోద్ధరణతో ధార్మిక కార్యక్రమాలు విస్తరణలో భాగంగా కామన్ గుడ్ ఫండ్ నిధులతో రాష్ట్రంలోని అనేక ఆలయాలను సైతం అభివృద్ధి చేసుకుంటున్నాని అన్నారు. రూ.553.44కోట్ల కామన్‌గుడ్ ఫండ్ నిధులతో 2234 ఆలయాల అభివృద్ధి పనులు చేపట్టగా 441 పనులు పూర్తికాగా, మరో 412 పునులు పురోగతిలో ఉన్నాయి. ఈ పనులను రూ.120.38కోట్ల వ్యయంతో అంచనా వేశారు. బలహీన వర్గాల ఆలయాల పునరుద్దరణకు రూ.3 లక్షలు కేటాయిస్తే, స్వరాష్ట్రంలో రూ.10లక్షలకు పెంచారు.

దూపదీప నైవేద్య పతకం ఇప్పటి వరకు 3645 దేవాలయాలకు వర్తింపజేయగా, కొత్తగా 2796 దేవాలయాకలు సంబంధించి నియామకపత్రాలను జారీ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో 6441 దేవాలయాలకు, జిహెచ్ఎంసిలో 100 దేవాలయాలను కలుపుకుని మొత్తం 6541 ఆలయాల్లో దూపదీప నైవేద్యం పథకం అమలవుతుంది. మరో 753 దేవాలయాలకు ఈ పథకం వర్తింపజేసే ప్రక్రియ కొనసాగుతుంది. దూపదీప నైవేద్య పథకం ద్వారా అర్చకుల వేతనాలను రూ.6000 నుంచి రూ.10000లకు పెంచాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారన్నారు. వీటితో పాటు గ్రాంట్ ఇన్ ఎయిడ్, ఆలయ భూముల సంరక్షణ కూడా చేపట్టినట్లు తెలిపారు. ఉమ్మడి పాలనలో అన్యాక్రాంతం అయిన ఆరువేల ఎకరాలను న్యాయపోరాటం చేసి స్వాధీనం చేసుకున్నామన్నారు. పండగలు, జాతరలు, బోనాల నిర్వహనను పెద్ద ఎత్తున చేపట్టినట్లు తెలిపారు. ఇక దక్షిణ భారత కుంభమేళా చెప్పుకునే మేడారం సమ్మక, సారలక్క జాతర కోసం రూ.75కోట్లు కేటాయించినట్లు తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించేదుకు 20 ప్రధాన ఆలయాల్లో ఆన్‌లైన్ పూజలు, వసతిబుకింగ్, ప్రసాదం పంపిణీ, భక్తులకు అందుబాటులో తెచ్చామన్నారు.

రాష్ట్రంలో ప్రముఖ ఆలయాల నుంచి భక్తుల ఇంటికే ప్రసాదాలను పంపేందుకు పోస్టల్ శాఖ సేవలో పాటు పోస్ట్ ద్వారా ప్రసాదం పంపే సేవలను అందుబాటులో తెచ్చామన్నారు. భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని దేవుడికి ఇష్టమైన బెల్లం, మిల్లెట్ ప్రసాదాలను భక్తులను అందుబాటులోకి తెచ్చాం. రుచితో పాటు ఆరోగ్యానికి మేలు చేసేది కావడంతో భక్తుల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు.

# విద్య ఎక్కడో అభివృద్ధి అక్కడే..

శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

అన్నిరంగాల ప్రగతికి విద్యయే తొలిమెట్టు : మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ఘనంగా తెలంగాణ విద్యా దినోత్సవం

**హైదరాబాద్ (రవీంద్రభారతి). జూన్ 20, ప్రభాతవార్త :** విద్య ఎక్కడుంటుందో అభివృద్ధి అక్కడ ఉంటుంది అనడానికి నిదర్శనం శరవేగంతో అభివృద్ధి చెందుతున్న మనదేశమన్న తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రం భారతప్రభుత్వం ప్రకటించిన పలు ఇండెక్స్‌లలో తలసరి ఆదాయం, విద్యుత్ వినియోగం, వ్యవసాయ రంగంలో పంటలు పండించడం, జీడిపి ఇలా ఏకోణంలో చూసినా మొదటి మూడుస్థానాల్లోనే ఉండి మున్ముందుకు పోతుందని చెప్పారు. అభివృద్ధిరంగంలో విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామికరంగం, విద్యుత్ రంగం వీటిని ప్రధాన కార్యక్రమాలుగా పెట్టుకొని గత 9సంవత్సరాలుగా దేశంలో ముందంజలో ఉందని తెలిపారు. విద్యారంగంమీద ప్రత్యేక ఆసక్తితో 1001 కొత్త రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించడం, 6లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నట్లు పేర్కొ న్నారు. అయితే విద్య విషయంలో కేంద్రం తెలంగాణపై అనేకరకాలు వివక్ష చూపుతుందని, ఏమాత్రం సహకారం అందించడంలేదని ఆవేదన వ్యక్తపరుస్తూ ఏదియేమైనా స్వశక్తితో రాష్ట్రం ముందుకుపోతుందని స్పష్టం చేశారు. చివరిగా విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆశాఖకే వన్నెతెచ్చారని కొనియాడుతూ విద్యాశాఖకు కొన్ని తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు.



విద్యాశాఖ ప్రగతి నివేదికలను ఆవిష్కరిస్తున్న సుఖేందర్‌రెడ్డి, మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్‌అలీ, శ్రీనివాసయాదవ్, కరుణ, దేవసేన తదితరులు

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో మూడువారాలపాటు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ విద్యా దినోత్సవం ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సభాధ్యక్షతన జరిగిన ఈ ఉత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి విశిష్ట అతిథులు తెలంగాణ రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాలశాఖ మంత్రి మహ్మద్ మహ్మూద్‌అలీ, పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీ, మత్స్య పాడిపరిశ్రాభివృద్ధి శాఖల మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, దేవసేన, వెంకటరమణ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి ప్రసంగించారు.

సబితా ఇంద్రారెడ్డి అధ్యక్షోపన్యాసంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత గత 18రోజులుగా రాష్ట్రం అన్నిరంగాల్లో విద్యతోపాటు అన్నిశాఖలో ఏవిధంగా అభివృద్ధి జరిగింది... ఎలాంటి కార్యక్రమాలు జరిగాయి... ఇప్పటి వరకు చేసిందేమిటి... ఇకముందు చేయాల్సిందేమిటీ సమీక్షిం చుకొంటూ ప్రజలతో మమేకమై నిర్దేశించుకుంటూ ముందు కుపోవడం జరుగుతుందన్నారు. విద్యాశాఖ గురించి మాట్లాడుకున్నప్పుడు కేజి నుండి పీజి వరకు పరిశీలించు కోవాల్సిన, చర్చించుకోవాల్సిన అవసర ముందని, విద్యాశాఖలో మన ఊరు మన బడి అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో చదివే పేదవిద్యా ర్థులకు అన్నిహంగులతో చక్కగా చదువుకునే విధంగా పాఠశాలలను తీర్చిదిద్దడం జరుగుతుందని, ఉపాధ్యా యులు విద్యార్థుల మధ్య మంచి అనుబంధం పెంచడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం పాఠశాలలు ప్రారంభం కాగానే 190కోట్ల రూపాయల ఖర్చుతో పాఠ్య నోట్ పుస్తకాలు, డ్రస్‌లు అందజేసామని చెప్పారు. అలాగే మధ్యాహ్న భోజనం, 25లక్షలమంది పిల్లలకు వారంలో మూడురోజులు రాగిజావా ఇస్తున్నామని, సహకరిస్తున్న అన్నపూర్ణ, సత్యసాయి ట్రస్టులకు ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ఒక్కడా లేనన్ని గురుకులాలు ఏర్పాటు చేసుకున్నామని, 1200పైచిలు ఏర్పాటుచేసుకోవడమే కాకుండా జూనియర్, కొన్ని డిగ్రీ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసుకున్నామన్నారు. కేజి టు పీజి ఉచిత విద్యకు మెల్లమెల్లగా అడుగులువేస్తూ పోతున్నామని, త్వరలో సాధిస్తామని పేర్కొన్నారు. విద్యకు బడ్జెట్‌లో 23వేల కోట్లు కేటాయించడం జరిగిందని ఇది ఖర్చుకాదు విద్యమీద పెట్టుబడి అని స్పష్టం చేశారు. సభకుముందు అతిథులు బోధనాభ్యసన సామాగ్రి మేళాను ప్రారంభించి, సభలో ముందుగా విద్యాశాఖ ప్రగతి, ఉన్నతవిద్య, పాఠశాల విద్యా, ఇంటర్మీటియట్ విద్యా నివేదికలను ఆవిష్కరించారు. చివరిగా పాఠశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో పురస్కారాల ప్రదానం జరిగింది.

## రుతుపవనాల జాప్యంతో పెరిగిన బియ్యం, పప్పుల ధరలు

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త :** దేశంలో నైరుతి రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో దాని ప్రభావం బియ్యం, పప్పులు తదితర వాటి ధరలపై చూపుతోంది. రుతుపవనాల మందగమనంతో ఖరీఫ్ పంటల నాట్లు వేయడంలో జాప్యం నెలకొంది. రుతుపవనాలు 7 నుండి 10 రోజులు మరింత ఆలస్యం కావడం వల్ల పప్పు ధాన్యాల పంటల విస్తీర్ణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని, ఇది మొత్తం పప్పు ధాన్యాల ధరలు పెరిగేందుకు కారణమవుతుందని క్రిసిల్ మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ అండ్ అనలిటిక్స్ అంచనా వేసింది. దీని కారణంగా గత 15 రోజుల్లో బియ్యం తపాటు, సంబంధిత ఉత్పత్తులైన జొన్న, గోధుమలు, కంది తదితర వాటి ధరలు 5 నుండి 15 శాతం పెరిగాయి. వరి, పప్పు ధాన్యాలైన పెసర, మినుములు, కంది, నూనె గింజలు, వేరుశగ, సోయాబీన్ వంటివి ఖరీఫ్ సీజన్‌లో పండించే ప్రధాన ఆహార ఉత్పత్తులు. అయితే ఖరీఫ్ సీజనులో వర్షాలు లేకపోగా, ఉష్ణోగ్రతలు పెరిగి, ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఇప్పటికే వేసిన పంటలు దెబ్బతిన్నాయి. రుతుపవనాల ఆలస్యం కారణంగా బియ్యం, సంబంధిత ఉత్పత్తుల ధరలు గత రెండు వారాల్లో సమారు 15 శాతం పెరిగాయి. ఇదే సమయంలో గోధుమలు, జొన్నలు, సజ్జల ధరలు కూడా అధిక స్థాయిలోనే ఉన్నాయి. వర్షాలు కురిసి నాట్లు వేసేందుకు అనుకూలంగా మారే వరకూ ఆహార పదార్థాల ధరలు పెరిగే అవకాశం ఉందని మార్కెటింగ్ అధికారులు అంచనా వేస్తున్నారు.

## విద్యార్థులకు ఇక చేపల కూర

మత్స్య సహకార సంఘాల సమాఖ్య ప్రతిపాదన

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త :** ఇక నుండి చేపల కూరతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించనున్నారు. రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో తెలంగాణలోని పాఠశాలు, కళాశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనంలో ఒక రోజు చేపల కూరను అందించాలని ప్రతిపాదించింది. రాష్ట్రంలో మత్స్య సంపద పెరగడంతో వాటిని వినియోగించడం వల్ల ఉపయోగం ఉంటుందని భావిస్తోంది. ప్రభుత్వానికి ఈ ప్రతిపాదనను పంపించే ముందు చేపలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా సదస్సులను నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సదస్సులో చేపల వల్ల ఆరోగ్యానికి కలిగే మేలును విద్యార్థులకు వివరించనున్నారు. అలాగే చేపల్లోని పక్క బోనులు, ముల్లును ఎలా తొలగించి తినాలనేదానిపై వారికి తెలియచేయనున్నారు.

# ఇంకా కానరాని వర్షాల జాడ

## ఎండుతున్న మొలకలు .. ఆందోళనలో అన్నదాతలు

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం సాగు నిమిత్తం తొలకరి కోసం తెలంగాణలో అన్నదాతలు ఎదురు చూపులు చూస్తున్నారు. మృగశిర కార్తె వచ్చి పది రోజులకు పైగా అవుతున్నా తొలకరి వర్షాల జాడ మాత్రం కానరావడం లేదు. జూన్ నెలలో మూడు వారాలు అవుతున్నా నైరుతి రుతుపవనాలు ఇప్పటికీ రాష్ట్రంలో ప్రవేశించకపోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. దీనికి తగినట్లుగా వాతావరణం మరింత సమస్యాత్మకంగా మారింది. మండుతున్న ఎండలు, తీవ్రమైన వడగాల్పుల నేపథ్యంలో వానాకాలం సాగు రైతాంగానికి పెద్ద సవాల్ అవుతోంది. వానాకాలం సాగు కోసం ఇప్పటికే రైతులు తమ పొలాలను సిద్ధం చేసి తొలకరి చినుకుల రాకకై ఎదురు చూస్తున్నారు. సాధారణంగా జూన్ మొదటి వారంలో నైరుతి రుతుపవనాలు తెలంగాణలో ప్రవేశిస్తుంటాయి. మృగశిర కార్తె వరకూ తొలకరి జల్లులు కురుస్తుంటాయి. కానీ ఈ ఏడాది రుతుపవనాల రాక ఇంత వరకూ జాడ లేకుండా పోయింది. ఫలితంగా ఇప్పటికీ తొలకరి జల్లులు మాత్రం పడ లేదు. సకాలంలో వర్షాలు పడతాయని భావించిన రైతులు వానాకాలం సాగుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే రైతులు తమ పొలాలను దుక్కులు దున్ని సాగుకు సిద్ధం చేసుకున్నారు. పలు జిల్లాల్లో పత్తి తదితర విత్తనాలు సైతం నాటారు. అలాగే వరి నారుమళ్లు కట్టుకుని అవి పెరిగిపోయి వర్షాలు పడితే నాట్లు వేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. మరికొందరు రైతులు విత్తనాలను వెదజల్లే పద్ధతిలో సాగుకు శ్రీకారం చుట్టారు. ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం, నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి తదితర జిల్లాల్లో చాలా చోట్ల ఇప్పటికే పత్తి విత్తనాలు వేశారు. వానాకాలం సాగు ప్రారంభం కావడంతో రైతులు వివిధ పంటలకు సంబంధించిన విత్తనాలు విత్తుకున్నారు. అయితే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించడంలో జాప్యం జరుగుతుండటంతో వర్షాలు మాత్రం ఇంకా ప్రారంభం కాక రైతాంగంలో అయోమయం నెలకొంది. గత ఏడాది ఇదే సమయానికి నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించి వర్షాలు కురిశాయి. దీంతో విత్తిన పత్తి విత్తనాలు మొలకెత్తాయి. అలాగే వరి నాట్లు కూడా చాలా చోట్ల వేయడం జరిగింది. అయితే ఈ ఏడాది ఇప్పటికీ వర్షాలు రాకపోగా ఎండతీవ్రత ఎక్కువగా ఉండటం, తీవ్రమైన వడగాల్పులు వీస్తుండటంతో విత్తిన విత్తనాలు మొలకలు వచ్చే అవకాశం లేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కొనిన చోట్ల విత్తన మొలకలు వచ్చినా ఈ ఎండ, వడగాల్పుల తీవ్రతకు అవి ఎండిపోతున్నాయని కన్నీటి పర్యాంతమవుతున్నారు. అలాగే వర్షాలు లేక నాట్లు పడకపోవడంతో వరినారు పెరిగిపోతోందని, అదునులో వేయకపోతే దాని ప్రభావం దిగుబడిపై చూపుతుందని పలువులు చెబుతున్నారు. వర్షాలు సకాలంలో వస్తాయనే ఆశతో అధిక ధరలకు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి సాగు ప్రారంభిస్తే ఆదిలోనే ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇప్పటి వరకూ చేసిన ఖర్చు వృధా అవుతోందని వాపోతున్నారు. మరోపక్క మరోపక్క నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించిన తర్వాతనే విత్తనాలు వేయడం మంచిదని వాతావరణ కేంద్రం కీలక సూచన చేసింది. రుతుపవనాల రాక మందగించడం వల్ల వర్షాలు కురిసిన తదుపరే విత్తనాలు వేసుకోవాలని రైతులకు సూచించింది. తొందరపడి విత్తనాలు విత్తు కోవద్దని విజ్ఞప్తి చేసింది.

## 10 మొక్కలు నాటి పదేళ్లు సంరక్షించాలి

ఢిల్లీ హైకోర్టు వినూత్న తీర్పు..

ఇది చరిత్రాత్మకం: ఎంపి సంతోష్‌కుమార్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 20:** ఢిల్లీ హైకోర్టు వినూత్న తీర్పు ఇచ్చింది. 2017లో హోళీ సందర్భంగా గొడవకు కారణమైన వ్యక్తికి ఢిల్లీ కోర్టు ఆసక్తికరమైన శిక్ష విధించింది. 10 మొక్కలు నాటి 10 ఏండ్ల పాటు సంరక్షించాలని న్యాయస్థానం ఆదేశించింది. ప్రతి ఏడాది ఆ మొక్కల స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీ హైకోర్టు తీర్పును గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టికర్త, రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ స్వాగతించారు. ఇది చారిత్రాత్మక తీర్పని సంతోష్‌కుమార్ ట్వీట్ చేశారు.

## ఖాళీ పోర్షన్‌కు రూ.7.97 లక్షల కరెంటు బిల్లు!

విద్యుత్ అధికారుల నిర్వాకం

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త :** కరెంటు బిల్లుల విషయంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం, తప్పిదాలు కొనసాగుతూనే ఉన్నాయి. విద్యుత్ రీడింగ్ తీయడంలో పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా ఉప్పల్ పరిధిలోని ఒక ఖాళీ పోర్షన్‌కు ఏకంగా 7 లక్షల 97 వేల 576 రూపాయల మేర కరెంటు బిల్లు రావడం విద్యుత్ అధికార్ల నిర్వాకాన్ని తెలియచేస్తోంది. ఉప్పల్‌లోని హైకోర్టు కాలనీలో ఓ ఇంటికి గతంలో 150 రూపాయల నుండి 250 రూపాయల వరకూ వచ్చే కరెంటు బిల్లు ఈ సారి 7 లక్షల 97 వేల 576 రూపాయలు రావడంతో ఇంటి యజమానులు ఖంగుతిన్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఖాళీగా ఉన్న పోర్షన్‌కు ఇంత బిల్లు రావడం ఏమిటని విద్యుత్ అధికారులను సంప్రదిస్తే వారి నుండి సరైన సమాధానం రావడం లేదని వాపోయారు. మీటరు జంప్ అయిందని, అందువల్ల ఇలా బిల్లు వచ్చిందని చెబుతున్నారని తెలిపారు. మీటర్ మార్చుకోవాలని సలహా ఇస్తే అందుకు డీడీ కట్టినా కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

## మున్సిపల్‌లో చైర్‌పర్సన్ భర్త పెత్తనం మానుకోవాలి

మంత్రి చొరవతోనే రైల్వేవంతెన పనులు: బండారి

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:** మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్ తమపై తప్పుడు ఆరోపణలు చేశారని మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని బంధన్ పంక్షన్‌హాలులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేరుల సమావేశంలో ఆయన మున్సిపల్ వెస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు బండారి అంజనేయులుగౌడ్, కొమ్మగోని రమాదేవి, మాజీ ఎంపిటిసి మేకల



శివారెడ్డిగూడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, వైఎస్ చైర్మన్ మాధవరెడ్డి

నర్సింగ్‌రావులతో కలిసి మాట్లాడారు. చైర్‌పర్సన్ భర్త జంగయ్యయాదవ్ మున్సిపల్ వ్యవహారాల్లో ప్రత్యేక్షంగా జోక్యం చేసుకొని కౌన్సిలర్లనుప ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వారు ఆరోపించారు. పట్టణ ప్రగతి దినోత్సవానికి తమ కార్యకర్తలు రాగా గొడవ చేయడానికి వచ్చారని జంగయ్యయాదవ్ రౌడీషీటర్ ను వెంట పెట్టుకొని ఎస్ఐతో బెదిరింపులకు పాల్పడి కౌన్సిలర్ అంజనేయులు చొక్కా చింపివేశారని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో పాలకవర్గం సమిష్టిగా కృషి చేయడంతోనే రెండు సార్లు స్వచ్ఛసర్వేక్షన్ అవార్డు వచ్చిందని, మూడో సారి రాకుండా అడ్డుకుంటున్నారని చైర్‌పర్సన్ ఆరోపించడం సరికాదన్నారు.

కార్యకర్తలు జంగయ్యయాదవ్‌కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తే తామే చేయించినట్లు తప్పుడు ఆరోపణలు చేశారని, రాజకీయాల్లో విలువలు కాపాడుకోవాల్సిన అవసరముందన్నారు. మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ ఏరోజు కూడా బీఆర్ఎస్‌పార్టీలో పని చేయలేదని, సమావేశాలకు మంత్రి కార్యక్రమాలకు రాలేదని ఇప్పుడు మంత్రిని విమర్శిస్తూ రాజీనామా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో ఆయన సర్పంచ్‌గా ఉండి రైల్వేవంతెనను ఎందుకు పూర్తి చేయించలేదని 15 సంవత్సరాల ఆర్‌ఓబీ సమస్యను 4 సంవత్సరాలుగా జరుగడం లేదని మంత్రి నిర్లక్ష్యం అంటూ రాజీనామా చేశామని చెప్పడం సమజంసంగా లేదన్నారు. మంత్రి మల్లారెడ్డి చొరవతోనే నిలిపిపోయిన వంతెన పనులు తిరిగి చేపట్టారని బాధితులు కోర్టులో కేసు వేయడం, కాంట్రాక్టర్ ప్రభుత్వంపై కేసు వేయడం, కరోనా కారణాలతో వంతెన పూర్తి కాలేదన్నారు. దళిత కౌన్సిలర్లు ఉన్న వార్డులో అధిక నిధులు కేటాయించి పనులు చేస్తున్నారని, వైఎస్‌చైర్మన్ దళిత కౌన్సిలర్లపై ఏలాంటి వివక్ష చూపలేదన్నారు. చైర్‌పర్సన్ తనకు అనుకూలంగా ఉన్న కౌన్సిలర్లకు అధిక నిధులు ఇస్తూ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్‌లో ఇప్పటి వరకు రూ.25 కోట్లు కేటాయించగా రూ.13 కోట్లతో పనులు పూర్తి చేశామని, మంత్రితో పాటు తమను మహిళా కౌన్సిలర్ రమాదేవిని జంగయ్య అతని అనుచరులతో భూతుమాటలు తిట్టించారని సమావేశంలో వాయిస్ రికార్డ్‌ను వినిపించారు.



# పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన స్టార్ కపుల్

మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, ఉపాసన దంపతులు ఇపుడు పండండి ఆడబిడ్డకు తల్లిదండ్రుల య్యారు.. ఈనెల 20న వారిద్దరూ ఆడపిల్లకు జన్మనిచ్చారు.. ఈమేరకు అపోలో ఆసుపత్రి బులెటిన్ కన్ఫర్మ్ చేసింది.. దీంతో ఈశుభవార్త మెగా ఫ్యాన్స్‌లో పట్టరాని ఆనందాన్ని తీసుకొచ్చింది.

## వెల్‌కమ్ లిటిల్ మెగా ప్రిన్సెస్.. మెగాస్టార్ పోస్ట్

టాలీవుడ్ గ్లోబల్ మెగాపవర్‌స్టార్ రామ్ చరణ్, తన భార్య ఉపాసన కొణిదెల మంగళవారం ఉదయం ఓ ఆడబిడ్డకు జన్మనిచ్చి తల్లిదండ్రులు అయిన సంగతి తెలిసిందే.. మరి ఈ శుభవార్తతో మెగా అభిమానులు సంబరాలు చేసుకుంటూ ఉండగా, మెగా ఇంటికి అయితే చిట్టి మెగా ప్రిన్సెస్ వచ్చింది



అని ఇతర సినీ ప్రముఖులు కూడ చరణ్, ఉపాసనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభ తరుణంలో మెగాస్టార్ చిరంజీవి బ్యూటి ఫుల్ పోస్ట్‌పెట్టటం వైరల్‌గా మారింది.. వెల్కమ్ లిటిల్ మెగా ప్రిన్సెస్ .. నీ రాక లక్షలాది మెగా కుటుంబాన్ని ఆనందానికి లోను చేసింది.. నీ తల్లిదండ్రులుగా చరణ్, ఉపాసనలు తాతగా నన్ను చేసినందుకు ఎంతో ఆనందంగా ఉంది ..అంటూ మెగాస్టార్ అయితే బ్యూటి ఫుల్ పోస్ట్ చేశారు.. దీంతో ఈ పోస్ట్ ఇపుడు మెగా ఫ్యాన్స్‌లో మరింత ఉత్తేజాన్ని కల్గిస్తోంది.

## తారక్ కంగ్రాట్స్:

యంగ్ టైగర్ తారక్ తన మార్క్‌లో చరణ్, ఉపాసనలకు కంగ్రాట్స్ చెబుతూ ఇద్దరికీ పేరెంట్స్ క్లబ్‌లోకి వెల్కమ్ చెబుతున్నానని ..మీ చిట్టి పాపాయితో మీకు ప్రతిక్షణం ఓ మధుర జ్ఞాపకంగా ఉండాలని కోరుకుంటున్నానని ఆ భగవంతుని ఆశీస్సులతో , మీరు ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నానని తారక్ పేర్కొన్నారు. ఇక అల్లు అర్జున్ నా స్వీటెస్ట్ గోల్డెన్ హార్ట్ రామ్‌చరణ్ అలాగే మా దయా హృదయురాలు ఉపాసనలు తల్లిదండ్రులు అయినందుకు నా పూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

# పవన్.. ఓజి' పై ఇంట్రెస్టింగ్ అప్‌డేట్




పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ హీరోగా చేస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామా ఓజీ తెలిసిందే.. ఈసినిమాపై క్రేజీ హైప్ నెలకొనగా, ఈ సినిమా క్యాస్టింగ్ పరంగా కూడ ఆడియెన్స్‌లో మరింత ఆసకినత రేపింది. ఇక ఈ సాలిడ్ ప్రాజెక్టు విషయంలో అయితే కొన్ని ఆసక్తికరమైన టాక్స్ విన్పిస్తున్నాయి.. ఈచిత్రం పవన్‌రోల్ గాంధీ అనే పేరుతో కన్పిస్తుందని తెలిసింది.. అలాగే నటి శ్రియరెడ్డికి సుజీత్ ఒక పవర్‌ఫుల్ పాత్రను అయితే డిజైన్ చేశారని తెలిసింది.. కాగా ఈచిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా అర్జున్‌దాస్ ఒక కీలకపాత్రలో నటిస్తున్నారు.. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణం వహిస్తోంది.

# క్రేజీ డైరెక్టర్‌తో మరోసారి..



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్‌కుమార్ హీరోగా నటించిన రీసెంట్ చిత్రం తెగింపు తమిళనాట భారీ హిట్ అయిన సంగతి తెలిసిందే.. మరి ఈచిత్రం రిలీజ్ తర్వాత మళ్లీ అజిత్ తన తదుపరి చిత్రం ఇంకా స్టార్ట్ కాలేదు.. ఇక అజిత్ లైనప్‌పై అయితే లేటెస్ట్‌గా మరో ఇంట్రెస్టింగ్ బజ్ విన్పి స్తోంది.. అజిత్ కెరీర్‌లో వరుసగా పలు డిఫరెంట్ చిత్రాలతో భారీ హిట్స్ ఇచ్చిన దర్శకుడు శివతో మరోచిత్రం చేసేందుకు అజిత్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా ఇపుడు రూమర్స్ విన్పిస్తున్నాయి.. ఇప్పటికే వీరి కాంబినేషన్ నుంచి వీరమ్, విశ్వాసం, వివేకం సహా పలు భారీ హిట్స్ ఉన్నాయి. దీంతో మరోసారి ఈ సెన్సే షనల్ కాంబినేషన్ రిలీజ్ అవుతుంది అంటే దీనిపై మరోస్థాయి అంచనాలు ఉంటాయని భావిస్తునానని ఈ ఇంట్రెస్టింగ్ కాంబినేషన్‌పై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది.. అలాగే ప్రస్తుతం దర్శకుడు శివ హీరోసూర్యతో భారీ పాన్ఇండియా సినిమా కంగువ చేస్తున్న సంగతి తెలిసిందే.



# రాశిపోసిన సౌందర్యం

టాలీవుడ్ మోస్ట్ బ్యూటిఫుల్ హీరోయిన్లలో రాశీఖన్నా కొరు. ఊహలు గుసగుసలాడే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆమెచాలా కాలం టాలీవుడ్‌ను ఏలింది. యంగ్ హీరోల అందరి తో నటించి అలరించింది.. ఆమె నటించిన చాలా సినిమాలు బ్లాక్ బస్టర్ అయ్యాయి. దీంతో ఆమె యూత్‌లో మంచి క్రేజ్ కూడ ఉంది. ఈ భామ సోషల్ మీడియాలో చాలా చురుగ్గా ఉంటుంది.. ఎప్పటికపుడు తన గ్లామర్ ఫొటోలను షేర్ చేస్తూ ఉంటుంది.. ఆమె షేర్ చేసిన ఫొటోలకు విపరీతమైన క్రేజ్ ఉంది.. యువత ఆమె ఫొటోలను విపరీతంగా ఇష్టపడు తూ ఉంటారు.. తాజాగా ఆమె బ్లాక్‌డ్రెస్‌లో షేర్ చేసిన ఫొటోలు టూమచ్ హాట్‌గా ఉన్నాయి.. ఇదిలా ఉండగా, ఐడబ్ల్యూఎం బజ్ అనే అవార్డుల వేడుకలో రాశిఖన్నా మెరిసింది.. దీనికి సంబంధించిన ఫొటోను ఆమె షేర్ చేసింది.. ఆమె అందానికి అభిమానులు ఫిదా అవుతున్నారు.. హాట్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇంత హాట్‌గా ఎపుడూ చూడలేదంటూ కామెంట్లు కూడ పెడుతున్నారు.. కెరీర్ పరంగా చూస్తే ఈ భామ థాంక్యూ సినిమాలో నటించింది. షాహిదకపూరతో కలిసి ఆమె ఓవెబ 'సిరీస్‌లో నటించగా, ఇది ఆకట్టుకుంది.. ప్రస్తుతం చేతిలో తమిళ సినిమాలు ఉన్నట్టు తెలిసింది.

# కూతుళ్లతో బోనీకపూర్ పిక్ వైరల్

బాలీవుడ్ నిర్మాత బోనీకపూర్ షేర్ చేసిన ఫొటో ఒకటి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.. బోనీకపూర్ కు మొత్తం నలుగురు పిల్లలు అదే విషయం తెలిసిందే.. అందులో కొడుకు అర్జున్‌కపూర్ కాగా ముగ్గురు కుమార్తెలు, అన్షుల్లా కపూర్, జాన్వీకపూర్, ఖుషి కపూర్.. ఇప్పటికే జాన్వీకపూర్ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి స్టార్‌గా దూసుకుపోతోంది.. ఇదే సమయంలో ఖుషి కపూర్ కూడ బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధం అవుతోంది.. ఇక అన్షుల్లా కపూర్ మాత్రం మొదటి నుంచి



కూడ ఇండస్ట్రీకి దూరంగా ఉంటూ వచ్చింది.. ప్రస్తుతం బోనీకపూర్ నిర్మాతగా వరుస ప్రాజెక్టుల తో బిజీగా ఉన్నారు. ఒకవైపు సినిమాలు, సిరీస్‌లను నిర్మిస్తూ బిజీగా ఉన్న బోనీకపూర్ అపుడ పుడూ ఇలా పిల్లతో ఏదో ఒక కార్యక్రమంలో కలిసి పాల్గొంటున్న నేపథ్యంలో ఆ ఫొటోలు కాస్త ఇపుడు వైరల్ అయ్యాయి.. తాజాగా ఒక కార్యక్రమానికి హాజరైన బోనీకపూర్ తన ముగ్గురు కుమార్తెలతో ఇలా ఫొటోకు ఫోజిచ్చారు.



# ఐటమ్ సాంగ్‌లో అందాల భామ!

ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శ కత్వంలో యూని వర్సల్ స్టార్ కమల్ హాసన్ హీరోగా తెరకెక్కు తున్న తాజా చిత్రం 'భారతీయుడు2' కాగా ఈచిత్రంలో ఓ స్పెషల్ సాంగ్ ఉంది. డింపుల్ హాయతితో ఈ ఐటమ్‌సాంగ్‌ను చేయిస్తే బావుం టుందని మేకర్స్ ఫీల్ అవుతున్నారు.. డింపుల్ హాయతి రీసెంట్‌గా రామ బాణం సినిమా చేసింది. మరి భారతీయుడు 2లో డింపుల్ హాయతి ఎలాంటి ఐటమ్ సాంగ్ చేస్తుందో వేచిచూడాల్సి ఉంది.. పైగా కమల్‌హాసన్ కూడా ఈసాంగ్‌లో ఫుల్ మాస్ స్టెప్పులు వేయబోతు న్నారని తెలిసింది. అలాగే ఈసాంగ్‌లో లిరిక్స్ కూడ స్పెషల్ అట్రాక్షన్‌గా ఉంటాయట.. కాగా, ఇప్పటికే చాలా వరకు షూటింగ్ జరుపుకున్న భారతీయుడు 2లో కాజల్ అగర్వాల్ కీలకపాత్రలో నటిస్తోంది.. అలాగే రకుల్ ప్రీత్‌సింగ్ కూడ మరో కీలకపాత్ర లో నటిస్తోంది.. ఇక భారతీయుడు 2చిత్రాన్ని ఈ ఏడాది ఆగస్టు నాటికి షూటింగ్ అంతా కంప్లీట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు.. ఈసినిమాకు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.. లైకాప్రొడక్షన్స్ నిర్మాణం వహిస్తోంది.

# 'మనుచరిత్ర' గ్యారెంటీ హిట్

## ప్రీరిలీజ్ ఈవెంట్‌లో హీరో కార్తికేయ

యంగ్ హీరో శివ కందుకూరి హీరోగా నూతన దర్శకుడు భరత్ పెరగాని దర్శకత్వంలో తెరకెక్కిన ఇంటెన్స్ లవ్‌స్టోరీ మను చరిత్ర.. ప్రొద్దుటూరు టాకీస్ బ్యానర్‌పై ఎన్ శ్రీని వాసరెడ్డి నిర్మిస్తున్న ఈచిత్రంలో మేఘా ఆకాష్, ప్రియా వడ్లమాని, ప్రగతి శ్రీవాత్సవ్ కథానా యికలు.. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ ప్రమోషనల్ కంటెంట్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.



జూన్ 23న సినిమా విడుదల కానుంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. హీరో కార్తికేయ ఈవేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. చిత్ర యూనిట్‌తోపాటు హీరో రక్షిత్, దర్శకుడు అజయ్ భూపతి, కొండా విజయ్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్తికేయ మాట్లాడుతూ, ఈవెంట్‌లో అజయ్, శేఖర్‌రెడ్డి, రాజ్‌కందుకూరిని చూస్తుంటే ఆర్‌ఎక్స్ 100 రీయూనియన్‌లా అన్పించిందన్నారు రాజ్ కందుకూరిగారు ఆర్‌ఎక్స్100 ఈవెంట్‌కే వచ్చి సపోర్ట్ చేయటం ఎప్పటికీ మర్చిపోలేనని అనాననరు.. ఆర్‌ఎక్స్100 తర్వాత రాజ్‌గారికి ఇంకా దగ్గరయ్యానని అన్నారు. ఆర్‌ఎక్స్ 100 రిలీజ్‌కు ముందుఎలాంటి వైబ్స్ ఉండేవో ఇపుడు అలానే అన్పిస్తుంది.. టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ అన్నారు. హీరో శివ కందుకూరి మాట్లాడుతూ, ఈ సినిమా నటుడిగా ఎన్నో విషయాలు నేర్పించిందనాననరు. ముఖ్యంగా సహనాన్ని నేర్పించిందని అనాననరు. టీంకు కృతజ్ఞతలు అన్నారు. కార్యక్రమంలో అజయ్ భూపతి, శేఖర్‌రెడ్డి, రక్షిత్, దర్శకుడు భరత్ పెదగాని, ప్రగతి శ్రీవాస్తవ్, గరిమ, రాజ్‌కందుకూరి, బెక్కం వేణుగోపాల్, కొండా విజయ్ కుమార్ తదితరులు మాట్లాడారు.

# 'లవ్ యూ రామ్' అందరికీ నచ్చే మంచి ఎంటర్‌టైనర్

సక్సెస్ ఫుల్ డైరెక్టర్ కె.దశరథ్ నిర్మాతగా వ్యవహరిస్తూ కథ అందించిన చిత్రం లవ్ యు రామ్.. ఈచిత్రానికి డివై చౌదరి దర్శకత్వం వహించటంతోపాటు నిరానమతగా కూడ వ్యవహరిస్తున్నారు.. రోహిత్ బెహెల్, అపర్ణ జనార్ధనన్ ప్రధానపాత్రలు పోషించిన ఈసినిమా టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. మంగళవారం ఈసినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. అపర్ణకు రోహిత్ తన ప్రేమను ప్రపోజ్ చేయటంతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. అయితే రామ్ మాత్రం రాముడు మంచి బాలుడు టైపు




కాదు.. అతను చాలా స్వార్థపరుడు. చాలా మంది అమ్మాయిల ఎమోషన్‌తో ఆడుతూఉంటాడు. అపర్ణతో ప్రేమప్రయాణంలో రామ్ మంచి వ్యక్తిగా మారతాడా? అనేది కథాంశం. కె.దశరథ్ అందించిన కథ ఈ తరం యువతకు బాగా నచ్చుతుంది.. డివై చౌదరి కథను అద్భుతంగా హ్యాండిల్ చేశారు. డైలాగులు కూడ చాలా ఇంపాక్ట్‌గా ఉన్నాయి.. రోహిత్ బెహెల్ ప్రజంట్‌గా కన్పించారు. అపర్ణ జానార్ధనన్ ట్రెడిషినల్ లుక్‌లో ఆకుట్టకుంది..ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కె.దశరథ్ మాట్లాడారు.. జూన్ 30న లవ్‌యూ రామ్ సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. మైత్రీ మూవీస్ ద్వారా విడు దల చేస్తున్నామని తెలిపారు. ఇది చాలా ఎంటర్‌టైనర్ మ్యూజిక్ అనాననరు. కథ అన్నీ బావుంటా యని, అందరూ థియేటర్లల చూడాలని అన్నారు. కార్యక్రమంలో డివై చౌదరి, హీరో రోహిత్, అపర్ణ మాట్లాడారు. సుధాకర్ బొర్రా, డి.నాగేశ్వర్‌రావు సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

# సీనియర్ ఎడిటర్ వెంకటేశ్వరరావు మృతి



ఇండస్ట్రీలో మరో విషాదం చోటుచేసుకుంది.. ప్రముఖ సీనియర్ ఎడిటర్ పి.వెంకటేశ్వరరావు (72) మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు చెన్నైలో తుదిశ్వాస విడిచారు. తెలుగు, తమిళ, కన్నడ మాలయాళ భాషల్లో ఎన్నో గొప్ప చినరతాలకు ఎడిటర్‌గా పనిచేసిన వెంకటేశ్వరరావు ప్రముఖ దర్శకఉడు కెఎస్‌ఆర్ దాస్‌కు స్వయానా మేనల్లుడు.. ఎన్టీఆర్ నటించిన యుగంధర్‌తోపాటు మొండి మెగుడు, పెంకిపెళ్లాం. కెప్టెన్ కృష్ణ, ఇద్దరు అసాధ్యులు, ముద్దాయి వంటి ఎన్నో సూపర్‌హిట్ సినిమాలకు ఎడిటర్‌గా పనిచేశారు.. తెలుగు, తమిళ, కన్నడ మలయాళ భాషల్లో 200కుపైగా సినిమాలకు పనిచేసి సౌత్ ఇండియాలోనే గొప్ప ఎడిటర్‌గా గుర్తింపు పొందారు.. డిఎంకె అధినేత మాజీ సిఎం కరుణానిధి, ప్రముఖ దర్శకుడు కెఎస్‌ఆర్ దాస్, పి.వాసు, మంగిమందన్, వై.కె నాగేశ్వరరావు, బోయన సుబ్బారావు వంటి ప్రముఖ దర్శకులతో పనిచేసి ఎన్నో గొపనప చిత్రాల ఘనవిజయాల్లో కీలకపాత్ర పోషించారు. ఈనెల 22న చెన్నైలో అంతియక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.


# తదుపరి ప్రాజెక్టుపై అప్‌డేట్ ఇచ్చిన దర్శకుడు వేణు

ఈ ఏడాది బాలీవుడ్ సినిమా వద్ద ఓ భారీ విజయాన్ని సొంతం చేసుకున్న చిత్రాల్లో సెన్సేషనల్ హిట్ చిత్రం 'బలగం'.. కూడ ఉంది.. మర్చిపోతున్న కుటుంబ మూలాల ఎమోషన్స్‌పై ప్రముఖ కమెడియన్ టిల్లు వేణు యెల్దండి దర్శకత్వం వహించిన ఈచిత్రం ఆడియెన్స్ హృదయాలు గెల్చుకోవటమే కాకుండా బాక్సాఫీసు వద్ద కూడ కాసుల వర్షాన్ని కురిపించింది. ఇక ఈ సెన్సేషనల్ హిట్ తర్వాత వేణు నుంచి ఎలాంటి సినిమా వస్తుందా? అని ఎదురుచూస్తున్నవారు కూడ



లేకపోలేదు. ఇక లేటెస్ట్‌గా అయితే వేణు తన నెక్స్ట్ ప్రాజెక్టుపై ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ అందించారు. లేటెస్ట్‌గా పోస్ట్‌పెడుతూ, తాను ఇపుడు తన తదుపరి ప్రాజెక్టు స్క్రిప్ట్ వర్క్‌ని అయితే స్టార్ట్ చేసినట్టుగా తన పేపర్ పెన్‌తో పోస్ట్ చేశారు. మరి ఈప్రాజెక్టు ఎవరితో ఉంటుంది అనేది తెలియాలంటే కొద్దిరోజులు ఆగాల్సిందే మరి..

# యోగాలో సంగీతం మేళవింపు



నేడు అంతర్జాతీయ సంగీత దినోత్సవం

**శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గాన రసం ఫణిః** అన్నారు పెద్దలు. అంటే ప్రతి జీవి కూడా. సంగీతానికి పరవశించి మంత్ర ముగ్ధులై పోతారు. అందుకే సంగీతానికి రాళ్లు కూడా కరుగుతాయి అంటారు. యోగా శారీరక ఆరోగ్యాన్ని ప్రసాదిస్తే సంగీతం మానసిక ఆనందాన్ని ఇస్తుంది. యోగా, సంగీతం రెండూ కూడా మనిషి శరీరంపై, మనస్సుపై ఎంతో గొప్పగా ప్రభావాన్ని చూపుతూ అన్ని రకాల ఒత్తిడులను, బాధలను, కష్టాలను మైమరపించి మనిషిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంచుతాయి. మనకి నచ్చిన మ్యూజిక్ వింటూ యోగాసనాలు వేస్తే ఒత్తిళ్ల నుంచి 100% దూరంగా ఉండవచ్చు. మనిషిని కదిలించి కరిగించే మహత్తరశక్తి సంగీతా నిది. అలాగే వివిధ రకాల భంగిమలతో శరీరాన్ని కదిలిస్తూ క్రమం తప్పకుండా యోగాసనాలు వేస్తే శరీరంలో కొవ్వును కరిగించి ఆరోగ్యవంతంగా ఉంచే మహత్తరశక్తి యోగాది. పనులు చేసుకునే పల్లె జనాలు పాటలు పాడుతూ సంగీతం వింటూ సేదతీరుతుంటారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేసే పట్టణ జనాలు రోజు యోగా సాధన ద్వారా అధిక ఒత్తిడి నుంచి రిలాక్స్ అవ్వవచ్చు. ఇలా మానవ జాతి మనుగడకు వికాసానికి పరిపూర్ణ ఆరోగ్యానికి వందల ఏళ్ల నుంచి తోడ్పడుతున్న తారక మంత్రాలు సంగీతం, యోగ. సంవత్సరంలోనే 365 రోజుల్లో అత్యంత ఎక్కువ పగటి సమయం ఉండే జూన్ 21న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ సంగీత దినోత్సవం, యోగా దినోత్సవం రెండు మిలితమై ఈ రోజున జరుపుకోవడం మనమంతా ఎంతో సంతోషించదగ్గ విషయం. అంతర్జాతీయ సంగీత దినోత్సవం వెర్సస్ యోగాదినోత్సవ శుభాకాంక్షలు.

- పి. లక్ష్మి

## చెలి చిట్కా

మందారపూలను తైలంగా చేసి తలకు రాసుకుని అర గంట తర్వాత స్నానం చేస్తే తలలోని చుండ్రు పోతుంది.



# ఆరోగ్యయోగము

నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం



హిందూ ఆధ్యాత్మిక సంప్రదాయంలో భాగమైన యోగాన్ని శాస్త్రీయంగా క్రోడీకరించిన ఆధ్యుడు పతంజలి క్రీ.పూ 100-500వ శకము మధ్యకాలములో పతంజలి యోగ సూత్రాలను రచించినట్లు పరిశోధనల ద్వారా తెలుస్తోంది. వేదములు, పురాణములు, ఉపనిషత్తులు, రామాయణము, మహాభారతము, భాగవతము, భగవద్గీతలలో యోగా ప్రస్థావన కలదు. వాటి నుంచి పతంజలి క్రోడీకరించినవే యోగసూత్రాలు సూత్రము అంటే దారము దారములో మణులను చేర్చినట్లుగా యోగసూత్రాలను పతంజలి ఒకచోట కూర్చి మనకు అందించెను వాటిలో హఠయోగ ప్రదీపిక, శివ సంహిత ప్రధాన భాగాలు అంతర్భాగాలైనకర్మయోగము, జ్ఞానయోగము, రాజయోగము, భక్తియోగము మొదలగునవి హిందూతత్త్వములో భాగాలు భగవద్గీతలో యోగములు 18 అధ్యాయములుగా విభజించి చెప్పబడినవి.

యోగము అనే పదము 'యుజ్' అనే ధాతువు నుండి ఉత్పన్నమైనది యుజ్ అంటే కలయిక యుజ్యతేఏతదితియోగ' యుజ్యతే అనేన ఇతియోగ' వంటి నిర్వచనాల ద్వారా ఏర్పడినది. యోగమనగా ఇంద్రియములను వశపరచుకొని చిత్తమును ఈశ్వరుని యందు లయంచేయుట, ఇంద్రియములను వశపరచకొనుటకు శారీరక వ్యాయామ ప్రక్రియలనే లౌకికంగాయోగా అని వ్యవహరించటం జరుగుతోంది. ఇంద్రియ విగ్రహము కలిగినప్పుడు మనసు ఏకాగ్రతతో ధ్యానసాధన చేసి మోక్షసాధన చేయగలము. ఇటువంటి ఏకాగ్రతతో పరమార్థతత్త్వమునకు త్రోవ చేసుకొని పోవచ్చును. ఆత్మతనలోని గూఢంగా ఉన్న నిజశక్తిని సాధిస్తుంది. ఇలా అంతరంగికమైన శిక్షణకుభిన్న మార్గాలున్నాయి. వాటిని వివిధ యోగవిధానాలలో సూత్రకారులు విభజించారు. యోగము అనగాసాధన, అదృష్టము అనే రెండు అర్థాలున్నాయి.

భారతీయ తత్త్వ శాస్త్రములోని ఆరు దర్శనాలలో 'యోగ' లేదా యోగదర్శనము' వ్యాయామసాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపం, ఇది హిందుత్వ ఆధ్యాత్మిక సాధనలో ఒక భాగము మోక్ష సాధనలో భాగమైన ధ్యానం, అంత దృష్టి,పరమానంద ప్రాప్తిలాంటి ఆధ్యాత్మిక పరమైన సాధనలకు పునాది హఠయోగములో భాగమైన శారీరక ఆసనాలు శరీరారోగ్యానికి, మానసిక వికాశానికి, శరీరధారుఢ్యానికి, ముఖవర్చస్సు ఇనుమడింప చేయటానికి దోహదం చేస్తాయి. మనకిప్రధానంగా ఆరోగ్యమే మహాభాగ్యముకనుకయోగాసనాలగురించి తెలుసుకోవాలి.

యోగాసనాలు 15 విధాలుగా ఉన్నాయి. ఓంకారము, పద్మాసనము, సిద్ధాసనము, గోముఖాసనము, చక్రాసనము, ధనురాసనము, పవనముక్తాసనము, మకరాసనము, మత్స్యాసనము, భుజంగాసనము, శశాంకాసనము, వజ్రాసనము, ఉదరాకర్షనాసనము, హలాసనము మరియు సర్వాంగాసనము.

ఈ విధమైన ఆసనాలు శిక్షణపొంది నిత్యము సాధనట్లయితే శరీరధారుఢ్యము, ఆరోగ్యము పొందవచ్చును. అయితే ఇవి శరీరమునంతటిని ప్రభావితముచేసి ఆరోగ్యవతమైన ఫలితాలిస్తాయి. స్వరసాధన, శుద్ధిక్రియలు, యోగికంగాసూక్ష్మ, స్థూల ఆసనాలు లేక వ్యాయామము లేక ఆసనాలు ఒకదాని కొకటి సంబధము కలిగి ఉన్నాయి. ఇవి ఒక క్రమములో చేసినట్లయితే అధిక ప్రయోజనము పొదవచ్చును. మనస్సు ను కా క్రోదాధిషడ్వికారముల నుండి దూరంచేసి బ్రహ్మ లేక పరమేశ్వరునితో జోడించటం యోగాభ్యాసముతోనే సాధ్యపడుతుంది. నిత్యము ఓంకార సాధన చేయాలి.

యోగిక స్థూల వ్యాయామము 5 విధాలుగా చేయవచ్చును సూర్యనమస్కారములు, సార్వంగపుష్టి, ఉత్కర్షణము, రేఖాగతి, ఊర్ధ్వగతి, హృద్గతి, యోగసూత్రములనే అష్టాంగయోగము అని కూడా వ్యవహరిస్తారు. యోగిక సూక్ష్మ వ్యాయామము 10 విధాలుగాచేయవచ్చును అవి అవిప్రార్థన, బుద్ధిలేదాధృతి, శక్తివికాసాలు, స్మరణ, మేధాశక్తి, నేత్రశక్తి, కర్ణవక్తి, మెడశక్తి, బాహుశక్తి, భుజబంధశక్తి. పతంజలియోగ సూత్రులుము (అష్టాంగయోగము)...

**యమము:** అహింస, సత్యవచనము, బ్రహ్మచర్యము, పాపరహితము, పరులవస్తువులను ఆశించకుండుట, ఈ ఐదు వ్రతములు యమము.

**నియమము:** శౌచం, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వర ప్రణిధానము నియమములు అని వేదాంత సారం చెబుతుంది. తపము, సంతోషము, అస్తిక్యము, దానము, దేవతాపూజ, సిద్ధాంతము, శ్రవణము, మనోనిగ్రహము జపము, అగ్ని కర్మ ఇవి నియమములని తంత్రసారము చెబుతున్నది.



**ఆసనం :** 'ఆసనం' అంటే మనస్సు ను ఆత్మతో సంధానం చేసి స్థిరంగా ఉండటం. దీనినే స్థిరసుఖాసనం అన్నారు.

**ప్రాణాయామం :** శరీర స్పందనలన్నింటినీ క్రమబద్ధీకరించడమే ప్రాణాయామం. ప్రాణాయామము వలన దేహ దోషాలు తొలగుతాయి. ప్రణవం (ఓంకారం)తో ముమ్మారు ప్రాణాయామం (పూరకకుంభ కరేచకాలతో) చేయాలి.

**ప్రత్యాహారం :** ఇంద్రియ జనితములైన బాహ్య ప్రపంచ శబ్దములు దృశ్యముల నుండి దృష్టిని గ్రహించి అంతరంగముపై చింతించుట ప్రత్యాహారము.

**ధారణ :** ధారణ అంటే బ్రహ్మమును హృదయములో ధరించుట. ఇది మనోస్థితి

**ధ్యానము :** ధ్యేయ వస్తువుపై మనసును లగ్నము చేసి, అన్య పదార్థములను గమనించక, నిశ్చలమైన మనసుతో ధ్యేయ వస్తువైన ఈశ్వరుని గురించిన చింతలో ఉండుటయే ధ్యానము.

**సమాధి :** నిత్య మూశుద్ధమైన బుద్ధితో కూడి, సత్యమైన ఆనందముతో కూడిన తురీయ స్థితిలో అహంబ్రహ్మాస్మి అనే ఎరుక కలిగియుండు అవస్థయే సమాధి.

నిత్యము ఆసనములను క్రమబద్ధముగా చేయుచూ నూరు వసంతాల జీవితము ఆరోగ్యకంగా సంతోషంగా జీవించ వచ్చును. భారతదేశములో 21 జూన్ 2016 నుంచా యోగా దినోత్సవవము జరుపుకుంటు న్నాము. ఆరోగ్యమే మనకు ప్రధాన భాగ్యము కనుక ఆరోగ్యంతో ఉంటే అభివృద్ధికి బాటలు వేయాలనే ఆలోచన కలుగుతుంది. ప్రయత్నిస్తే తప్పక కార్యరూపందాల్చి అభివృద్ధికి బాటలువేస్తుంది.

అందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు.

- డా. దేవులపల్లి పద్మజ

# మొటిమల మచ్చలు పోవాలంటే...



**ముఖంపై ఏర్పడిన** మచ్చలు లేత రంగులో ఉంటే దాని పైన తేనె రాయాలి. ఒకవేళ మచ్చలు ముదురు రంగులో ఉంటే ఈ ప్యాక్‌ని ప్రయత్నించండి. ముందుగా ఒక కీరా దోసను తీసుకోండి. దానిపై తొక్కను తొలగించి లోపలి భాగాన్ని పేస్ట్‌లాగా చేయాలి. ఈ పేస్ట్‌ని ఒక టేబుల్ స్పూన్ తీసుకొని అంతే మొత్తంలో బార్లీ పిండిని కలపండి. ఈ రెండిటినీ ముద్దలాగా చేసి ఎక్కడైతే మచ్చలు ఉన్నాయో అక్కడ అప్లై చేయండి. అలా 15 నుంచి 20 నిమిషాల పాటు ఉంచి. ఆ తర్వాత ముఖాన్ని శుభ్రంగా కడుక్కోండి ఇలా మూడు నెలలపాటు వారానికి నాలుగుసార్లు చేస్తే మంచి ఫలితం ఉంటుంది. అలాగే మొటిమలు రాకుండా ఉండడం కోసం అయిల్ ఫుడ్ తక్కువగా తీసుకోవడం, పిల్లో కవర్స్ ఎప్పటికప్పుడు మార్చుకోవడం, నీళ్ల ఎక్కువగా తాగడం.. వంటివి చేయాలి. కీరా, బార్లీ..రెండూ సహజసిద్ధమైనవే అయినా.. ముఖానికి రాసే ముందు ఓసారి ప్యాచ్ టెస్ట్ చేయడం మంచిది. ❑

# ఆరోగ్య మెంతి..

ఆకు కూరలు తింటే మంచిదని వినే ఉంటాం. అందులో మెంతి కూరది ప్రత్యేక స్థానం. చలువ చేసే ఈ కూరలో పోషకాలూ ఎక్కువే అంటారు నిపుణులు.

- మెంతికూరలో ఫోలిక్ యాసిడ్, థయామిన్, విటమిన్ ఎ,బి6, రైబోఫ్లెవిన్, నియాసిన్ వంటి కీలక పోషకాలు, ఐరన్, క్యాల్షియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. దీన్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల గుండె సంబంధిత సమస్యలు దరిచేరకుండా ఉంటాయి. కాళ్లనొప్పులు వంటివీ తగ్గుతాయి.
- లావుగా ఉన్నామని బాధపడే వారు మెంతికూరను తరచూ తినడం మేలు. ఇందులో ఉండే ఫైబర్ మంచి కొలెస్ట్రాల్ పెంచి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి బరువును అదుపులో ఉంచుతుంది. జీర్ణవ్యవస్థ పనితీరు బాగుంటుంది.
- నెలసరి సమయంలో మహిళలు పొత్తికడుపు, నడునొప్పితో ఇబ్బంది పడతారు. ఇలాంఇవారు పీరియడ్స్ సమయంలో ఈ ఆకుకూరను తినడం వల్ల ఈసమస్యనిఅధిగమించొచ్చు. అలానే బాలింతల్లో పాలూసమృద్ధిగా పడతాయి. ❑



# ఉద్యోగినికి సమయమేది ?



**గృహిణికి ఇల్లు చక్కబెట్టడం, పిల్లల బాధ్యతలతో సరి పోతుంది. ఒక ఉద్యోగినైతే? ఆఫీసు పని అదనం. వీటన్నింటిలో పడి మీ గురించి పట్టించుకోవడం మర్చిపోవద్దు అంటున్నారు నిపుణులు.**

- ఎంతసేపూ పిల్లలకు, ఆయనకు అన్నీ సమకూర్చాలి.. సమయానికి వాళ్లను స్కూలు, ఆఫీసుకు పంపాలన్న తొందరేనా? మనసు, శరీరం రెండూ అలసిపోతాయి. ఉద్యోగం చేస్తున్నా ఇంట్లోవాళ్లకి సరిగా అమర్చడం లేదని భావించే ఆడవాళ్లే ఎక్కువ. ముందా భావన పక్కపెట్టండి. రెండు రకాలుగూ శరీరాన్ని కష్టపెడుతున్నారని గ్రహించి.. రోజూ కొంత 'నా సమయం' అని కేటాయించుకోండి. ధ్యాన, నింపాదిగా తాగే కాఫీ, చిన్నపాటి వ్యాయామం. ఆ వేళల్లో ఏదైనా చేయొచ్చు.
- 'బుజ్జదానికి ఇది నచ్చదు' పెద్దాడికి ఫలానాది ఇష్టం అని ఎంచి చేస్తుంటాం. మరి మీ సంగతేంటి? ఏదో ఒకటి నోట్లో వేసుకొని బస్సుకోసం పరుగు తీయడమేనా? ఇంట్లో వాళ్లందరి గురించీ ఆలోచించేప్పుడే 'మరి నాకు?' అన్నప్రశ్న వేసుకోండి. ఎంత హడావుడిలో ఉన్నా పోషకభరిత ఆహారం తీసుకోవాల్సిందే ఒక్కసారిగా కుదరకపోతే ఇంట్లో కొంచెం. బస్సులో పండ్లు ఆఫీసులో స్నాక్స్‌గా నట్స్. ఇలా ప్లాన్ చేసుకున్నా మంచిదే.
- ఇంట్లో ఎలా ఉన్నా ఆఫీసులో నీరసంగా ఉంటే ఉద్యోగినులకు కుదరదు. ఆస్తమానూ పనంటూ తిరిగుతోంటే శరీరానికి మాత్రం ఉత్సహం ఎక్కడ్నుంచి వస్తుంది? యోగా, నడక, డ్యాన్స్ నచ్చినదానికి 30 నిమిషాలు వీలు చేసుకోండి. ఒత్తిడి తగ్గడమే కాదున శరీరానికి ఉత్సాహం.
- ఉదయాన్నే పనులన్నీ చకచకా పూర్తవ్వాలని ముందుగానే ప్లాన్ చేసుకోవడం మంచిదే కానీ.. అలాగని నిద్రని మాత్రం త్యాగం చేయొద్దు. కనీసం 7 గంటల నిద్ర ఉండేలా చూసుకోవడమూ తప్పనిసరే. వీటన్నింటినీ చక్కగగా ప్లాన్ చేసేకుంటేనే శరీరం మనసు తేలికపడి మీ బాధ్యతలు ఇంకా మెరుగ్గా చేస్తారు. ❑

# వంటింట్లోనే తాజాగా !



**కూరల్లో తాజా కొత్తిమీర, పుదీనా పడితే రుచే మారిపోతుంది కదా! వాటిని వంటింట్లోనే పెంచేసుకోండి. మొక్కలు పెంచిన అనుభూతితోపాటు కిచెన్ కూడా పరిమళాలతో నిండిపోతుంది. పెద్ద శ్రమా అవసరం లేదు.**

- కొత్తగా పెంచుతున్నారా ? విత్తనాలు విత్తి మొక్కలు మొలిపిద్దామనే ప్రయత్నం వద్దు. తీరా అవి రాకపోతే నిరాశ. మార్కెట్‌లో కొనేప్పుడే మంచి సువాసన ఇచ్చేవి వేర్లతో సహా ఉన్నవి ఎంచుకోండి. వాటిని కాడల వరకూ కత్తిరించి, వేర్లు నీళ్లలో మునిగేలా ఏదైనా పాత్రలో ఏర్పాటు చేస్తే సరి.

ఉంటుంది. కాబట్టి, నీళ్లలో ఉంచిన మొక్కలకు కొత్తవేర్లు రావడం మొదలయ్యాక మట్టకుండీలోకి మార్చండి. వీటికికనీసం 4-5 గంటల సూర్యరశ్మి అవసరం. అలాగే ఎక్కువ గాలినీ తట్టుకోలేవు కాబట్టి, గాలి పెద్దగా వీచని ప్రదేశాన్ని

- ఎక్కడ పెంచుతున్నామన్న దానిపైనా మొక్క పెరుగుదల ఆధారపడి

ఎంచుకొని అక్కడ ఉంచండి. ఆరోగ్యంగా పెరుగుతాయి. అతి నీటినీ తట్టుకోలేవు. ఉదయం కొద్ది మొత్తంలో నీరందిస్తే చాలు.

- చిన్న మొక్కలేకదాని చిన్నకుండీల్లో పెంచాలనుకోవద్దు. గుబురుగా పెరుగుతాయి కాబట్టి, స్థలం సరిపోదు. దీంతో సరిగా ఎదగలేవు. ఎప్పటికప్పుడు ఆకులనుకత్తిరించి వాడుకోండి. త్వరగా పెరగడమే కాదు.. సువాసనలూ వెదజల్లుగాయి. కత్తిరించడం కూడా ఉదయాన్నే చేస్తే మేలట. తాజాగాఉండటమే కాదు. ఎక్కువ ఎసెన్షియల్ ఆయిల్స్‌ని కలిగి ఉంటాయి. ఆహారానికి అదనపు పోషకాలతోపాటు శక్తినీ అందిస్తాయి.
- మొక్కల ఆరోగ్యం కోసమని ఎరువులు అందించడం మామూలే. అయితే నైట్రోజన్ తక్కువగా ఉండేలా చూసుకోవాలి. చాలావరకూ సేంద్రియ ఎరువులకు ప్రాముఖ్యం ఇస్తేనే మంచిది. వాటినీ ఉదయం లేదా సాయంత్రం చల్లగా ఉన్న సమయంలోనే అందించాలి. ❑

# ఆత్మ జ్ఞానమే.. ధ్యానం !



**మనిషి మానసిక స్థితి మెరుగు** పడాలంటే ఆత్మ జ్ఞానం దర్శనంతో కూడిన ధ్యానం మనకు ఎంతో అవసరం. అని ప్రతీ ఒక్కరూ గ్రహించాలి. ప్రస్తుత కాలంలో మనిషి ఆలోచనల పరిపరి విధాలుగా పరిభ్ర విస్తుంటాయి. కనుక మన మానసికోల్లాసం కోసం మనమే ఈ ధ్యానం చేయాలి. ధ్యానం వలన ఆత్మ జ్ఞానం మనోవికాసం చెందుతుంది. అంటే మన చేసే తదేక జ్ఞానం ద్వారా ఆత్మ జ్ఞానం అలవడు తుంది. ఆత్మ జ్ఞానం గురించి తెలుసుకున్న వారికి, పరమ పద సోపానం అర్థం కాగలదు. ఈ పరమ పద సోపానం ద్వారా ధ్యాన పరులు అందరికి ఒక ఆత్మ స్థయిర్యం కలుగ జేయాలి. అందుకు ధ్యాన సాధన వారికి దోహదపడుతుంది. అట్టి వారు ధ్యాన ఫలం అనుభవించడం ఒక ఆనందం కాగలదు. ధ్యాన జ్ఞానం వలన ఇహలోక పరమార్థం ధ్యానం చేసే వారికి అర్థం అయిపోతుంది. ఆత్మ జ్ఞానం ద్వారా వీటిని వారు చవి చూస్తారు. అందుకే ఆత్మ జ్ఞానం అలవడాలంటే చాలా కష్టం అది అందరికి సాధ్యం కాదు. కొందరికే సిద్దిస్తుంది. అన్ని జన్మల కంటే మానవ జన్మ ఉన్నత మైనది. అట్టి మానవ జన్మ పరమార్థం ఈ ఆత్మ జ్ఞానం ద్వారా సిద్దిస్తుంది. ఆత్మ జ్ఞానం ధాన్యం ద్వారా మనకు లభించ గలదు. పరిపూర్ణ మైనటువంటి తదేక ధ్యానం ద్వారా ఎన్నో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చును. ఈ విషయం పూర్వ కాలంలో మహామునులకు సైతం తెలుసు. మనసు అదుపులో పెట్టుకోవడానికి మనిషికి ఈ ధ్యానం, ఆత్మ జ్ఞానంతో నిండింది కనుక మన నిత్య జీవితంలో ఇవి ఎంతో ఉపయోగపడుతాయి. ధ్యానంతోనే మనో వికాసం, ధ్యానం తోనే ఆశయ సిద్ధి, ధ్యానంతోనే బుద్ధి కుశలత అన్నీ ఉత్తమ సుగు ణాలు, ఈ ధ్యానం వలన మనకు ఏర్పడతాయి. కనుక ధ్యానం గురించి ఆత్మజ్ఞానం గురించి, తెలుసు కోదలచినవారు కొంత సమయాన్ని కేటాయిస్తే బాగుంటుంది. అప్పుడు అన్నింటా విజయం మనదే కాగలదు. అందుకోసం అందరూ ప్రయత్నించాలి. ❑

ఆధ్యాత్మికం


# మెనోపాజ్‌తో చర్మ జాగ్రత్తలు

**నెలసరినిలుస్తున్న సమయంలో చర్మం పలురకాలుగా ప్రభావితమవుతుంది. ఈస్ట్రోజన్ హార్మోన్ తగ్గడంతో ఈ మార్పులు చోటు చేసుకుంటాయంటున్నారు నిపుణులు. దీనివల్ల కలిగే పరిణామాల గురించి, అలాగే తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి ఇలావివరిస్తున్నారు.**

కొల్లాజెన్ ఉత్పత్తికి కారణమయ్యే ఈస్ట్రోజన్ తగ్గడంతో చర్మంలో పలు శాశ్వత మార్పులు మొదలవుతాయి. ముఖ చర్మం సాగే గుణాన్ని కోల్పోతుంది. చర్మం కింద కొవ్వు తగ్గుతుంది. దీంతో ముఖమంతా పొడిబారి, ముడతలు, గీతలు ఏర్పడతాయి. ఈ సమస్యను పూర్తిగా నివారించలేపోయినా ముందస్తుగా తీసుకునే కొన్ని జాగ్రతలు ఈ ప్రభావానికి త్వరగా చేరుకోకుండా చూస్తాయి. కొందరిలో 40లోకి అడుగుపెడుతున్నప్పుడే మెనోపాజ్ లక్షణాలు మొదలవుతాయి. వీరి చర్మం త్వరగా ప్రభావితమయ్యే ప్రమాదం ఉంది. అందుకే 40 దాటిన వెంటనే ఈస్ట్రోజన్ స్థాయులను వైద్య పరీక్షల ద్వారా తెలుసుకోగల గాలి. దీనికి తగినట్లుగా ఎసెన్షియల్ ఆయిల్ మర్దన, సబ్బు వంటి వాటిని కాకుండా డీహైడ్రేషన్‌కు దూరంగా ఉంచే క్లెన్సర్ విని యోగించాలి. సెరామైడ్స్, షియా బటర్,ఫ్యాటీ యాసిడ్స్, గ్లిసరిన్ వంటి వాటితో తయారుచేసే మాయిశ్చరైజర్లు వాడటం మంచిది.

**రెటినాల్‌తో...** 30 ఏళ్లు నిండినప్పటి నుంచి కొంచెం కొంచెంగా చర్మంలో కొల్లాజెన్ తగ్గడం మొదలవుతుంది. మెనోపాజ్ స్థాయికి వచ్చే సరికి దీని ఉత్పత్తి పూర్తిగా తగ్గిపోతుంది. దీంతో ముఖచర్మంలో మార్పులు కొట్టొచ్చి నట్లు కనిపిస్తాయి. దీన్నుంచి దూరంగా ఉండాలంటే ముఖానికి సీరం అప్లై చేయడం మంచి ఫలితాన్నిస్తుంది. చర్మాన్ని మృదువుగానూ మారు స్తుంది. సి విటమిన్ ఉండే సీరం లేదా దీనికి బదులుగా సప్లిమెంట్ తీసుకున్నా ప్రయోజనమే. చర్మాన్ని మరికొన్ని రోజులపాటు మృదువుగా ఉంచడానికి ఇది ప్రయత్నిస్తుంది. అలాగే ఈస్ట్రోజన్ తగ్గుతున్నప్పుడు హార్మోన్లలో చోటు చేసుకున్న మార్పులు చర్మంపై మచ్చలకు కారణమవుతాయి. ఈ సమయంలో చర్మ కణాలను ఆరోగ్యంగా ఉంచే రెటినాల్‌ను ఉపయోగిస్తే ఇది చర్మ రంధ్రాలను శుభ్రపరిచి మురికిని చేరనివ్వదు. దీంతో మొటిమల సమస్య నుంచి బయటపడొచ్చు. అదే సమయంలో చర్మంపై ఏర్పడే గీతలకూ దూరంగా ఉండొచ్చు. దీంతోపాటు సన్‌స్క్రీన్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్స్ ఉన్న ఉత్పత్తులు చర్మాన్ని పొడిబారనివ్వవు. మెనోపాజ్ ప్రభావం చర్మంపై త్వరగా పడకుండానూ పరిరక్షిస్తాయి. ❑

# వంకాయతో పిజా



**కావల్సినవి :** వంకాయ - ఒకటి పెద్దది, పిజా సాస్- అరకప్పు, చీజ్ తురుము - పావు కప్పు, ఆలివ్‌లు- మూడు (చక్రాల్లా కోయాలి), నూనె - అరచెంచా, ఉప్పు-తగినంత

**తయారీ :** వంకాయలను కాస్త లావుగా చక్రాల్లా కోసి పెట్టుకోవాలి. ఆ ముక్కలకు నూనె రాసి పైన ఉప్పు చల్లాలి. రెండు నిమిషాల తరువాత వాటిపై పిజా సాస్, చీజ్ తురుము, స్లైసులుగా కోసిన ఆలివ్‌లు వేయాలి. ఈ ముక్కల్ని పెనంపై సన్నని మటపై కాలిచ్చాలి. కాసేపటికి ఈజ్ కరుగుతుంది. అప్పుడు పొయ్యి కట్టేయాలి. అంతే వేడివేడి వకంఆయ పిజా సిద్ధం దీన్ని అప్పటికప్పుడు కట్టేయాల. అంతే వేడివేడి ంకాయ పిజా సిద్ధం. దీన్ని అప్పటికప్పుడు తినేయొచ్చు. ❑

# ధోనీ లెజెండ్‌గా ఎలా మారాడంటే!




## ఆసక్తికర ఘటనను పంచుకున్న మాజీ క్రికెటర్

**న్యూఢిల్లీ:** ఎంఎస్ ధోనీ క్రికెట్‌లో ఈ పేరే ఓ సంచలనం. టీమిండియాకు రెండోసారి వన్డే ప్రపంచకప్ అందించినా ఐపిఎల్‌లో తన జట్టును ఐయిదో సారి విజేతగా నిలబెట్టినా ఆ క్రెడిటంతా మహేంద్రుడికే దక్కుతుంది. ఇలా తనదైన వ్యూహాలతో ముందుకు సాగుతూ ఎంతో మంది యువ ఆటగాళ్లకు స్ఫూర్తిగా నిలుస్తాడు ఈ దిగ్గజం. అతడి గొప్పతనం గురించి తెలిపే ఎన్నో ఘటనలు ఉన్నాయి. వాటిలో ఓ ఆసక్తికరమైన విషయాన్ని మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా పంచుకున్నాడు. తన ఆలోచనా విధానంతో ధోని ఓ లెజెండ్‌గా ఎలా మారాడో వివరించాడు. 2004లో టీమిండియా జింబాబ్వే, కెన్యా పర్యటనలో ఉంది. ఆ సమయంలో ధోనీ కంటే దినేశ్ కార్తీక్‌కు జట్టులో ఎక్కువ ప్రాధాన్యం ఉండేది. మహీ రిజర్వ్ కీపర్‌గా ఉండగా దినేశ్ తుది జట్టులో ఉన్నాడు. ఓ సమయంలో నెట్స్‌లో దినేశ్‌కు ధోనీ బౌలింగ్ వేయడం చూశా. వెంటనే ధోనీ వద్దకు వెళ్లి ఎందుకు అతడికి బౌలింగ్ వేస్తున్నావ్? అతడు నీకు పోటీ కదా. అతడు బాగా ఆడితే నీకు అవకాశాలు రావు కదా. నువ్వు బ్యాటింగ్ లేదా కీపింగ్ ప్రాక్టీస్ చేయాలి. ఎందుకు బౌలింగ్ వేస్తున్నావ్? అని ప్రశ్నించాను. వెంటనే దానికి ధోనీ నన్ను ఆపాడు, నేను బౌలింగ్ చేయాలి. నువ్వు బ్యాటింగ్ చేస్తానంటే నీకూ బౌలింగ్ చేస్తా అని బదులిచ్చాడు అని చోప్రా ట్విట్టర్ వీడియోలో ఆనాటి ఘటనను గుర్తు చేసుకున్నాడు. ఆ తర్వాత ధోనీ ఆలోచనా విధానం ఇన్ని సంవత్సరాలుగా అతడిని ఓ విజయవంతమైన క్రికెటర్‌గా ఎలా మార్చిందో నాకర్థమైంది. అతడు ప్రపంచంలోనే గొప్ప క్రికెటర్‌గా ఎలా మారాడో తెలిసింది అని చోప్రా అన్నాడు. అప్పుడు ధోనీ చెప్పిన సమాధానంలోని అర్థం నాకు తెలిసింది. కావాలనుకున్నవాన్ని అతడు ఎలా సాధించగలిగాడో నాకర్థమైంది. ధోనీ, దినేశ్ కార్తీక్‌ను కానీ మరే ఇతర ఆటగాడిని కానీ పోటీగా అనుకోలేదు. ఆతడితోనే అతడు పోటీ పడ్డాడు. అందుకే అంటుంటారు నీకు నువ్వే పోటీ. ఎప్పుడూ బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తుండాలి అని అంటూ ఆనాటి ఘటనను వివరించాడు. ధోనీ తన గేమ్‌లో మాస్టర్. తన గొప్పతనాన్ని తిరిగి ఆవిష్కరించుకుంటూనే ఉంటాడు. ఆతడికి ఎవరైనా పోటీ ఉన్నారంటే అది అతడు మాత్రమే అంటూ మహీ ప్రతిభ గురించి ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. ఇక ఇటీవల ముగిసిన ఐపిఎల్‌లో తిరిగి చెన్నై జట్టును ఛాంపియన్‌గా నిలిపాడు ధోనీ. అయిదోసారి ధోనీ సేన విజేతగా గెలిచి అత్యధిక సార్లు టైటిళ్లు గెలిచిన ముంబయి రికార్డును సమం చేసిన విషయం తెలిసిందే. విజేతగా గెలిచి అత్యధిక సార్లు టైటిళ్లు గెలిచిన ముంబయి రికార్డును సమం చేసిన విషయం తెలిసిందే.

# ఐపిఎల్ 2023 : సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోకి శుభ్‌మన్ గిల్!


**హైదరాబాద్:** టీమిండియా యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఐపిఎల్‌లో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గుజరాత్ టైటాన్స్‌కు గుడ్‌బై చెప్పే యోచనలో గిల్ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఐపిఎల్ 2024లో శుభ్‌మన్ గిల్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంది. ఆరెంజ్ ఆర్మీలో ఆటగాడిగానే కాకుండా కెప్టెన్‌గా జట్టును నడిపించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆరెంజ్ ఆర్మీలో ఆటగాడిగానే కాకుండా కెప్టెన్‌గా జట్టును నడిపించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ శుభ్‌మన్‌గిల్‌కు కెప్టెన్సీ ఆఫర్ ఇచ్చినట్లు ఆ జట్టు వర్గాలు పేర్కొన్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో పాటు పంజాబ్ కింగ్స్ ఫ్రాంఛైజీ కూడా గిల్‌కు కెప్టెన్సీ ఆఫర్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఆఫర్‌కు శుభ్‌మన్‌గిల్ అంగీకరిస్తే ట్రేడింగ్ ద్వారా గుజరాత్ టైటాన్స్ నుంచి అతన్ని తెచ్చుకునేందుకు ఈ రెండు ఫ్రాంఛైజీలు సిద్ధంగా ఉన్నాయని, అతని కోసం డబ్బులతో పాటు ఇతర ఆటగాళ్లను కూడా వదులుకునేందుకు ఈ రెండు జట్లు రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు శుభ్‌మన్‌గిల్ కూడా దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే ఆలోచనలో ఉన్నాడని ప్రచారం జరుగుతోంది.



సూపర్‌ఫామ్‌లో ఉన్నప్పుడే అవకాశాలను అందిపుచ్చుకుని, ఐపిఎల్ ఫ్రాంఛైజీ సారథ్యం వహించడం ద్వారా టీమిండియా కెప్టెన్‌గా ఎదగవచ్చని గిల్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ కెరీర్ చివరి దశలో ఉండటం, 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత అతన్ని సారథ్య బాధ్యతల నుంచి తప్పించే అవకాశాలు ఉండటంతో గిల్ తన ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. హార్దిక పాండ్యా పరిమిత ఓవర్ల కెప్టెన్‌గా కొనసాగినా సుదీర్ఘ ఫార్మాట్‌లో తాను సారథ్య బాధ్యతలు అందుకోవచ్చనే యోచనలో గిల్ ఉన్నట్లు సమాచారం. ఒకవేళ హార్దిక్ కెప్టెన్‌గా కొనసాగినా అతని ఫిట్‌నెస్ వైఫల్యమైనా తనకు అవకాశం లభిస్తుందని ఈ క్రమంలో ఐపిఎల్‌లో వీలైనంత త్వరగా కెప్టెన్ కావాలనే ఉద్దేశంతో గిల్ ఉన్నట్లు తెలుస్తోంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో శుభ్‌మన్ గిల్ అసాధారణ ప్రదర్శన కనబరిచిన విషయం తెలిసిందే. 17 మ్యాచ్‌లలో మూడు సెంచరీలు, 4 హాఫ్ సెంచరీలతో 890 పరుగులు చేసిన గిల్ ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు.

# పంత్‌లేకపోవడం తీరని లోటే

## కానీ భరత్‌ను బలిపశువును చేయొద్దు: మాజీ కెప్టెన్

**న్యూఢిల్లీ:** ఆంధ్ర క్రికెటర్, టీమిండియా వికెట్ కీపర్ కెఎస్ భరత్‌కు భారత మాజీ కెప్టెన్ అంజుమ్ చోప్రా అండగా నిలిచారు. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ 2023లో టీమిండియా ఓటమికి అతడిని కారణంగా చూపడం సరికాదంటూ మద్దతు ప్రకటించారు. దయచేసి అతడిని బలిపశువును చేయవద్దంటూ మేనేజ్‌మెంట్‌కు విజ్ఞప్తి చేశారు. కాగా స్వదేశంలో ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా టీమిండియా తరఫున అరంగేట్రం చేశాడు కెఎస్ భరత్. స్టార్ బ్యాటర్ రిషబ్ పంత్ స్థానంలో వికెట్ కీపర్‌గా అవకా శం దక్కించుకున్న అతడు తన విధులను చక్కగా నిర్వర్తించాడు. కానీ కొంతమంది మాత్రం అతడు బ్యాటర్‌గా పంత్ స్థానాన్ని భర్తీ చేయలేకపోయాడంటూ విషం చిమ్మారు. ఈ క్రమంలో ఇంగ్లండ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ 2023లో భరత్ బ్యాటింగ్ తీరుపై కూడా పెదవి విరిచారు. కాగా డబ్ల్యుటిసి ఫైనల్లో ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన భరత్ తొలి ఇన్నింగ్స్‌లో 5 పరుగులకే అవుట్ కాగా రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం 23 పరుగులు చేయగలిగాడు. ఇక ఈ ప్రతిష్టాత్మక ఫైనల్లో టీమిండియా 209 పరుగుల తేడాతో ఓటమి పాలైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కెఎస్ భరత్ బ్యాటింగ్ ప్రదర్శనపై అనవసరపు విమర్శల నేపథ్యంలో అంజుమ్ చోప్రా అతడికి మద్దతు ప్రకటించారు. జులై 12న మొదలుకానున్న వెస్టిండీస్ పర్యటనకు భరత్ స్థానంలో ఇషాన్ కిషన్‌కు చోటు ఇవ్వనున్నారన్న వార్తల నేపథ్యంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రిషబ్‌పంత్ అందుబాటులో లేకపోవడం టీమిండియాకు తీరని లోటే. కానీ అతడిని దృష్టిలో పెట్టుకుని కెఎస్ భరత్ పట్ల అనుచితంగా ప్రవర్తించడం సరికాదు. నిజానికి వికెట్ కీపర్‌గా అతడు తన బాధ్యతలను చక్కగా నెరవేరుస్తున్నాడు. తన ప్రైమరి జాబ్ కూడా వికెట్ కీపింగే కదా! రిషబ్ పంత్ మాదిరే అతడు కూడా బ్యాటింగ్ అదరగొట్టాలని భావించడం పొరపాటే అవుతుంది. భరత్ లోయర్ ఆర్డర్‌లో ఆడుతున్నాడు. వాస్తవానికి టాపార్డర్ బ్యాటింగ్ బాధ్యతను నెత్తినవేసుకోవాలి. మిడిలార్డర్ వాళ్లకు సపోర్టుగా ఉంటుంది. ఇక లోయర్ ఆర్డర్ వీరందరికీ తమ వంతు సహకారం అందిస్తుందంతే! ఈ విషయాలను మనం ఖచ్చితంగా దృష్టిలో పెట్టుకోవాలని. అంతేగానీ బ్యాటింగ్ సరిగా లేదంటూ అతడిని విమర్శించడం సరికాదు అని అంజుమ్ చోప్రా చెప్పుకొచ్చారు. వికెట్ కీపర్‌గా కెఎస్ భరత్ రాణిస్తున్నాడని అతడిని అదే కోణంలో చూడాలని విజ్ఞప్తి చేశారు. కాగా జులై 12, ఆగస్టు 13 వరకు టీమిండియా వెస్టిండీస్‌లో పర్యటించనుంది.

# ఆటపై ఉన్న అవగాహనతోనే యువరాజ్‌ను కాదని ధోనీని కెప్టెన్ చేశాం

## -మాజీ సెలెక్టర్



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీకి ఉన్న నాయకత్వ లక్షణాలతో పాటు ఆటపై ఉన్న అవగాహనతోనే అతన్ని సారథిగా ఎంపిక చేశామని అప్పటి భారత సెలెక్టర్ భూపిందర్ సింగ్ తెలిపారు. జట్టులో గౌతమ్ గంభీర్, యువరాజ్‌సింగ్, వీరేంద్ర సెహ్వాగ్ వంటి సీనియర్లను కాదనిధోనిని ఎంపిక చేయడానికి గల కారణాలు ఇవేనని ఆయన తాజాగా వెల్లడించారు. డబ్ల్యుటిసి ఫైనల్ ఓటమి నేపథ్యంలో మరోసారి టీమిండియా ఆటతీరుపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో భూపిందర్‌సింగ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. జట్టులో ఉన్న ఆటగాళ్లలో ఒకరిని సారథిని చేయాలని మేం అనుకోలేదు. మేం కెప్టెన్‌గా నియమించానుకునే ఆటగాడికి క్రికెట్‌పై అవగాహన ఉండటంతో పాటు సరైన బాడీ లాంగ్వేజ్, జట్టును ముందుండి నడిపించే నాయకత్వ సామర్థ్యం, టీమ్ వనరులను ఉపయోగించుకునే నైపుణ్యాలు ఉండాలనుకున్నాం. ఇవన్నీ మాకు ధోనీలో కనిపించాయి. సారథిగా ప్రకటించే ముందు ధోనీ ఆటతీరు, బాడీ లాంగ్వేజ్, ఇతరులతో ఎలా మాట్లాడుతున్నాడనే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించాం. దాంతో మాకు అతనిపై సానుకూల అభిప్రాయం ఏర్పడింది. అప్పుడే ధోనీని సారథిగా ఎంపిక చేశాం అని భూపిందర్‌సింగ్ చెప్పుకొచ్చాడు. ధోనీ సారథ్యంలో టీమిండియా మూడు ఐసిసి టైటిళ్లు గెలిచింది. 2007 టీ 20 వరల్డ్‌కప్, 2011 వన్డే ప్రపంచకప్‌తో పాటు 2013 ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచింది. అప్పటినుంచి 10ఏళ్లు అయినా టీమిండియా ఐసిసి టైటిల్‌గెలవలేకపోయింది. ద్వైపాక్షిక సిరీస్‌లు గెలిచినా ఐసిసి టోర్నీల్లో నాకౌట్ చేరినా టైటిల్ మాత్రం అందుకోలేకపోతోంది. ఈ క్రమంలోనే ఐసిసి టోర్నీల్లో భారత్ విఫలమైనప్పుడల్లా ధోనీ అభిమానులు రచ్చ చేస్తున్నారు.

# ప్రేమపై కింగ్ కోహ్లీ క్రిప్టిక్ పోస్ట్

## అర్థంకోసం డిక్షనరీ కనిపెట్టమంటున్న నెటిజన్లు



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి నుంచి ఏ చిన్న పోస్ట్ వచ్చినా అది సోషల్ మీడియాను ఓ ఊపు ఊపేస్తుంది. అదే క్రిప్టిక్ పోస్ట్. అయితే దాని అర్థం ఏమిటో తెలియక నెటిజన్ల తలతిరిగిపోతోంది. అలాంటి పోస్ట్‌నే కోహ్లి మళ్లీ పెట్టాడు. చివరిసారిగా ఆస్ట్రేలియాతో ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ ఆడిన కింగ్ కోహ్లి మంగళవారం ప్రేమ గురించి ఇన్‌స్టా స్టోరీ పెట్టాడు. అందులో ప్రేమ అనేది మనల్ని పంచుకున్న వారికి గుర్తింపు. మీఆనందాన్ని కోరుకునేది మీరే అనిఅర్థం వచ్చేలా ఓ కొటేషన్ షేర్ చేశాడు. అయితే ఆ పోస్టని కోహ్లి ఎందుకు పెట్టాడు? ఎవరి కోసం పెట్టాడనే వివరాలు తెలియరాక అటు విరాట్ అభిమానులు, ఇటు నెటిజన్లు పిచ్చెక్కిపోతున్నారు. దానికి సంబంధించిన స్క్రీన్‌షాట్‌లను షేర్ చేస్తున్నారు. ఇంకా దానిపై పలువురు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఈ పోస్ట్‌కి ఎవరైనా అర్థం చెప్పండయ్యా కోహ్లి పోస్టలకు అర్థం చెప్పే డిక్షనరీ ఎవరైనా కనిపెడితే బాగుంటుంది అంటూ రాసుకొచ్చారు.

# అలీబాబాకు కొత్త చైర్మన్, సిఇఒ

**బీజింగ్, జూన్ 20:** చైనాకు చెందిన దిగ్గజ వ్యాపార సంస్థ అలీబాబాలో నాయకత్వ మార్పు చోటు చేసుకుంది. ఎనిమిదేళ్లుగా చైర్మన్‌గా వ్యవహరిస్తున్న డేనియల్ ఝాంగ్‌ను పదవి నుంచి తప్పించారు. ఆయన స్థానంలో ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న జోసెఫ్ సాయ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. అలీబాబాలో కీలకంగా ఉన్న టావోబావో, మాల్ ఆన్‌లైన్ వాణిజ్య విభాగాలకు చైర్మన్‌గా ఉన్న ఎడ్డీ వూ, అలీబాబా గ్రూప్‌నకు సిఇఒగా వ్యవహరించనున్నారు. కంపెనీ షేర్ల పతనం, కొవిడ్ తర్వాత పుంజుకోవడంలో సంస్థ తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న తరుణంలో నాయకత్వ మార్పు జరగడం విశేషం. కొత్త బాధ్యతలు స్వీకరించనున్న జోసెఫ్ సాయ్, ఎడ్డీ వూ ఇరువురూ అలీబాబా సహ-వ్యవస్థాపకుడు జాక్ మాకు నమ్మకస్తులు కావడం విశేషం. పైగా వీరివురూ కంపెనీ సహ-వ్యవస్థాపకులు కూడా. క్లౌడ్ కంప్యూటింగ్ నుంచి లాజిస్టిక్స్, అంతర్జాతీయ వాణిజ్యంలో కంపెనీని పటిష్టపరుస్తామని ఇటీవలే అలీబాబా ప్రకటించింది. ఇందుకోసం ఆరు మార్గాల పునర్వ్యవస్థీకరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు తెలిపింది. ఈ తరుణంలో ఝాంగ్ కీలక పదవి నుంచి వైదొలగనుండడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. క్లౌడ్ బిజినెస్‌కు ఝాంగ్ నేతృత్వం కొనసాగుతుందని అలీబాబా గ్రూప్ తెలిపింది. 2015లో ఝాంగ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. కంపెనీ ఆన్‌లైన్, భౌతిక స్టోర్లను మిళితం చేస్తూ ఆయన తీసుకొచ్చిన కొత్త రిటైల్ వ్యాపార నమూనా మంచి విజయాన్ని అందుకుంది. దీంతో మాల్స్, సూపర్‌మార్కెట్ల విభాగంలో అలీబాబా అగ్రస్థానానికి చేరుకుంది. ఈ క్రమంలో చైనాలోనే అత్యంత విలువైన కంపెనీగా అలీబాబా అవతరించింది.




# పసిడిపై యేటా 13శాతానికిపైగా రాబడి!




**న్యూఢిల్లీ, జూన్ 20:** సార్వభౌమ బంగారం బాండ్ల పెట్టుబడి దారులకు మంచి రాబడులను అందిస్తున్నాయి. గత ఎనిమిదేళ్ల గణాంకాలను చూస్తే ఇదే విషయం తెలుస్తోంది. 2015లో ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. భౌతిక బంగారంలో పెట్టుబడులను తగ్గించేందుకు, ఈ డిజిటల్ బంగారం బాండ్‌ను తీసుకొచ్చింది. భౌతిక బంగారంపై పెట్టుబడులను తగ్గిస్తే అది దిగుమతుల భారాన్ని తగ్గిస్తుంది. తద్వారా కరెంట్ ఖాతా లోటు కూడా తగ్గుతోంది. 2015 నుంచి ఇప్పటివరకు ఆర్‌బిఐ 66 విడతల్లో బంగారం బాండ్లలో పెట్టుబడులను స్వీకరించింది. అప్పటి నుంచి చూసుకుంటే సగటు వార్షిక రాబడి రేటు 13.77 శాతంగా ఉన్నట్లు గణాంకాలు తెలియచేస్తున్నాయి. నాటి నుంచి ప్రతి విడత సార్వభౌమ బంగారం బాండ్ల పథకంలో ఇన్వెస్ట్ చేస్తూ వచ్చి ఉంటే, యేడాదికి కనిష్టంగా 4.48 శాతం నుంచి గరిష్టంగా 51.89 శాతం చొప్పున రాబడులు వచ్చాయి. పైగా దీనికి యేటా ఆర్‌బిఐ చెల్లించే 2.5శాతం వడ్డీరేటు అదనం అని చెప్పుకోవాలి. సార్వభౌమ బంగారం బాండ్లలో పెట్టుబడులు పెట్టిన వారికి, పెట్టుబడి విలువపై యేటా 2.5 శాతం చొప్పున పథకం కాల వ్యవధి ఎనిమిదేళ్ల పాటు వడ్డీ చెల్లిస్తారు. కాల వ్యవధి ముగిసిన తర్వాత అప్పటి మార్కెట్ విలువ ఆధారంగా బంగారం పరిమాణంపై చెల్లింపులు చేస్తారు. అంతేకాకుండా ఎనిమిదేళ్లపాటు ఇందులో పెట్టుబడి కొనసాగించి వారికి లాభం ఎంత వచ్చినా దానిపై పన్ను ఉండదు.

# ఇండియాలో స్మార్ట్‌ఫోన్ల తయారీ: గూగుల్

**వాషింగ్టన్, జూన్ 20:** అమెరికాకు చెందిన టెక్ దిగ్గజాలు ఒక్కొక్కటిగా భారత దేశానికి తమ ఉత్పత్తిని మారుస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా తన పిక్సెల్ స్మార్ట్‌ఫోన్ల తయారీకి కొంతమేర భారత్‌కు తరలించే పనిలో గూగుల్ ఉంది. భారత్ అందిస్తున్న ప్రోత్సాహకాలతో ఇప్పటికే ఐఫోన్ మేకర్ ఆపిల్ రికార్డుస్థాయిలో ఉత్పత్తిని కొనసాగిస్తోంది. తాజాగా ఇదే అవకాశాన్ని వినియోగించుకోవాలని గూగుల్ యత్నిస్తోంది. ఇందులో భాగంగా లావా ఇంటర్నేషనల్ లిమిటెడ్, డిక్సన్ టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్, ఫాక్స్‌కాన్ టెక్నాలజీ గ్రూప్ సంస్థలతో ముందస్తు చర్చలు ప్రారంభించింది. వీటి ద్వారా తయారీని ఇండియాకు మార్చే టెక్ దిగ్గజం ఉంది. చైనాలో కఠినమైన కొవిడ్ లాక్‌డౌన్ నిబంధనలు, అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం వంటి కారణాలతో అప్రమత్తమవుతున్న అనేక కంపెనీలు, మోడీ ప్రభుత్వం అందిస్తున్న అందిపుచ్చుకునేందుకు తమ తయారీని ఇండియాకు షిఫ్ట్ చేస్తున్నాయి. గత నెలలో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయంలో సిఇఒ సుందర్ పిచాయ్‌ని కలిసిన తర్వాత తాజా అభివృద్ధి వెలుగులోకి వచ్చిం ది. ఈ క్రమంలో భాగస్వామ్య చర్చల కోసం గూగుల్ ఎగ్జిక్యూటివ్‌లలో దాని వినియోగదారు హార్డ్‌వేర్ విభాగం ఆపరేటింగ్ చీఫ్ అనా కొరల్స్, గ్లోబల్ సప్లైనింగ్ ప్రొడక్ట్ ఆపరేషన్స్ సీనియర్ డైరెక్టర్ మ్యాగీ వీ ఈనెలలో ఇండియాను సందర్శించారు. గత యేడాది 9 మిలియన్ల పిక్సెల్ స్మార్ట్‌ఫోన్‌లను తయారు చేసిన గూగుల్ తన ఉత్పత్తిని చైనా, వియత్నాం నుంచి తరలించే ప్రణాళికతో ఉందని తెలుస్తోంది.



# ఎలక్ట్రిక్ కార్లపై మహిళల ఆసక్తి

**ముంబై, జూన్ 20:** మహిళలు ఎలక్ట్రిక్ కార్ల పట్ల మక్కువ చూపిస్తున్నారు. టాటా మోటార్స్ సంస్థ టియాగో ఎలక్ట్రిక్ కార్ల విక్రయ గణాంకాలు ఇదే విషయాన్ని తెలియచేస్తున్నాయి. చిన్న పట్టణాల్లో టియాగో ఈవీ అమ్మకాలు ఎక్కువగా నమోదవుతున్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో విడుదలైన టియాగో ఈవీ కారు ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్ రికార్డులు సృష్టిస్తోంది. తక్కువ ధరకు మెరుగైన ఫీచర్లతో ఈ కారు వస్తుండడం పట్ల కస్టమర్లు మక్కువ చూపిస్తున్నారు. ఇప్పటికే 15వేల యూనిట్లను ఈ సంస్థ విక్రయించింది. మరింత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఇప్పటి వరకు విక్రయించిన యూనిట్లలో మహిళలు సొంతం చేసుకున్నవి అధిక సంఖ్యలోనే ఉన్నాయి. సుమారు 24 శాతం కొనుగోలుదారులు మహిళలుగా ఉన్నారు. కానీ కార్ల పరిశ్రమలో సగటు మహిళా కస్టమర్లు 12శాతంగానే ఉండడం విశేషం. అంటే సంప్రదాయ కార్లతో పోలిస్తే ఎలక్ట్రిక్ కార్ల వైపు మొగ్గు చూపించే మహిళలు రెట్టింపు సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా టియాగో ఈవీ కస్టమర్లలో 56శాతం మంది వయసు 49యేళ్లలోపు ఉండడం గమనించొచ్చు.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 20:** దేశీయ స్టాక్‌మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు దాదాపు చివరి గంటన్నర వరకు అదే బాటలో కొనసాగాయి. కనిష్టాలవద్ద కొనుగోళ్ల మద్దతుతో పుంజుకున్న మార్కెట్లు చివరి అరగంటలో స్పష్టమైన లాభాల్లోకి మళ్లాయి. చివరికిసెన్సెక్స్ 159.40 పాయింట్లు లాభపడి 63,327.70 పాయింట్లు వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 61.25పాయింట్లు పెరిగి 18,816.70 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంకు, కోటాక్‌మహీంద్రాబ్యాంకు, ఎల్‌అండ్‌టి, విప్రో, నెస్లే ఇండియా, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్,సన్‌ఫార్మా, ఎంఅండ్ఎం, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్, ఎస్‌బిఐ, ఐటిసి వంటి షేర్లు క్షీణించాయి. ఇన్నోవేటర్స్ ఫకేడ్ సిస్టమ్స్‌కు రెండు భారీ ఆర్డర్లు లభించాయి. కంపెనీ షేరు 10శాతం పెరిగి రూ.145.20 వద్ద నిలిచింది. 500 నేరో బాడీ విమానాల ఆర్డరును ఎయిర్‌బస్‌కు ఇచ్చినట్లు ఇండిగో ప్రకటించిన నేపథ్యంలో కంపెనీ షేరు రూ.2,490 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరికి 0.28 శాతం పెరిగి రూ.2,439 వద్ద నిలిచింది.

# వాణిజ్యం

# టాటాలకు గట్టి పోటీ ఇస్తున్న ఇండిగో..

**ముంబై, జూన్ 20:** దేశీయ విమానయాన రంగంలో మెజారిటీ వాటాను కలిగి ఉన్న ఇండిగో టాటాల ఎయిర్ ఇండియాకు పోటీ ఇవ్వడంలో తగ్గేదే లేదంటోంది. ఇందుకోసం ప్యారిస్ ఎయిర్ షో వేదికగా చారిత్రాత్మక డీల్ ప్రకటించింది. యూరోపియన్ ఏవియేషన్ కంపెనీ ఎయిర్‌బస్‌లోని ఎ320 కుటుంబానికి చెందిన 500 విమానాలకు ఆర్డర్ పెట్టింది. చరిత్రలో ఎయిర్‌బస్ కంపెనీకి ఇంత పెద్ద సంఖ్యలో విమానాల ఆర్డర్ చేయలేదని ఇండిగో ప్రకటించింది. ఈ మెగా కొనుగోలు డీల్ విలువ 55 బిలియన్ డాలర్లని తెలుస్తోంది. పెద్ద ఆర్డర్ కారణంగా కంపెనీకి తక్కువ ధర ప్రయోజనం లభించనుంది. దీనికి ముందు టాటాల యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా 2022 ఫిబ్రవరిలో 470 విమానాల కోసం మెగా ఆర్డర్ పెట్టింది. బోయింగ్ సంస్థతో చేసుకున్న ఈ డీల్ విలువ దాదాపు 70 బిలియన్ డాలర్ల విలువైనదిగా వెల్లడైంది. ప్రస్తుతం ఏవియేషన్ రంగంలో మెజారిటీ కస్టమర్లకు కలిగి ఉన్న ఇండిగో రెండు దశాబ్దాల్లోనే స్టార్టప్ కంపెనీ స్థాయి నుంచి 60శాతం మార్కెట్ వాటా పొందింది. ఇదే క్రమంలో గత యేడాది మార్కెట్లోకి వచ్చిన ఆకాశ కూడా తన సేవలను విస్తరించేందుకు నిధులను సమీకరిస్తోంది. ప్రస్తుతం ఇండిగో 300ల కుపైగా విమానాలతో సేవలను కొనసాగిస్తోంది. ఈ కంపెనీకి ఇప్పటికే ఆర్డర్ పెట్టిన 480 విమానాల డెలివరీ పూర్తికావాల్సి ఉంది. అయితే తాజాగా కొత్త విమానాల కోసం ఆర్డర్ చేయడం ద్వారా 2030-35 నాటికి స్థిరమైన డెలివరీలను పొందుతుందని తెలుస్తోంది. 2006లో గురుగావ్ కేంద్రంగా సేవలను ప్రారంభించిన కంపెనీ ఇప్పటి వరకు మొత్తంగా 1,330 విమానాలకు ఎయిర్‌బస్ వద్ద ఆర్డర్ పెట్టింది.




# ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్‌పై సెబి కొరడా..

**ముంబై, జూన్ 20:** పెట్టుబడి దారుల ప్రయోజనాలను కాపాడేందుకు సెబి మరోసారి రంగంలోకి దిగింది. క్లయింట్ల నిధులను దుర్వినియోగం చేసినందుకు కార్వీ సంస్థపై ఇటీవల చర్యలు చేపట్టింది. తాజాగా ఇదే ఆరోపణల నేపథ్యంలో బ్రోకరేజ్ సంస్థ ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్‌పై కొరడా ఝుళిపించింది. కొత్త ఖాతాదారులను ఆన్‌బోర్డ్ చేయకుండా రెండేళ్లపాటు నిషేధించింది. ఏప్రిల్ 2011 నుంచి జనవరి 2017 మధ్య ఐఐఎఫ్ఎల్ ఖాతా పుస్తకాలను కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటరీ అనేకసార్లు తనిఖీ చేసిన తర్వాత ఆ ఆదేశాలు జారీచేసింది. తన యాజమాన్య ట్రేడ్‌ల సెటిల్‌మెంట్ కోసం క్లయింట్ల నిధులను దుర్వినియోగం చేసిందని సెబి తన విచారణలో తేలింది. అలాగే డెబిట్ బ్యాలెన్స్, క్లయింట్ల ట్రేడ్‌ల విషయంలోనూ ఉల్లంఘనలు జరిగినట్లు గుర్తించింది. ఐఐఎఫ్ఎల్‌కు సంబంధించిన పూర్తి డేటాను పరిగణనలోకి తీసుకుంటే, క్రెడిట్ క్లయింట్ల సొమ్మును దుర్వినియోగం చేసింది. తన స్వంత యాజమాన్య ట్రేడ్‌లకు నిధులు సమకూర్చింది. తద్వారా సెబి 1993 సర్క్యులర్‌లోని నిబంధ నలను ఉల్లంఘించింది అని సెబి సభ్యులు ఎస్‌కె మొహంతి తన 64 పేజీల తుది ఉత్తర్వులో పేర్కొన్నారు. ఏప్రిల్ 2011 నుంచి జూన్ 2014 మధ్య 42 ట్రేడింగ్ రోజులలో తన స్వంత లావాదేవీలకు నిధుల కోసం క్రెడిట్ బ్యాలెన్స్‌లను కలిగిన ఖాతాదారుల నిధులను కంపెనీ ఉయోగించింది. సెబి ప్రవర్తనా నియమావళికి నమోదిత బ్రోకర్‌లు అందరూ కట్టుబడి ఉండాలి. అయితే ఈ నిబంధనలను కూడా బ్రోకింగ్ సంస్థ ఉల్లంఘించినట్లు తేలింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.